ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ శనివారం 09-03-2024 సంపుటి: 16 సంచిక: 353 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

మహిళా దినోత్సవ కానుక

సిలిండర్‌పై వంద తగ్గించిన మోడీ

ఎన్నికల జిమ్మిక్కు అంటూ విపక్షాల విసుర్లు

న్యూఢిల్లీ,మార్చి8: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని మహిళలకు భారీ కానుక ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ..మహిళా దినోత్సవ కానుకగా ఎల్పిజి సిలిండర్ల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మిగతా 2లో..

రెండ్రోజుల పాటు మద్రాస్ ఐఐటీ సమ్మిట్

కేటీఆర్‌కు ప్రత్యేక ఆహ్వానం

హైదరాబాద్,మార్చి8: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మద్రాస్ ఐఐటి ఆహ్వానం అందింది. ఐఐటీ మద్రాస్ తమ విద్య సంస్థలో జరిగే అంట్రపెన్యురల్ సమ్మిట్ అనే కార్యక్రమంలో ప్రసంగించాల్సిందిగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. ప్రతి ఏటా ఐఐటీ మిగతా 2లో..

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Government of India

cbc 22201/13/0336/2324

మోడీ సర్కార్‌కి గ్యారెంటీ

ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరించనుంది

భారతదేశం 10 ఏళ్లలో 11 నుంచి 5వ స్థానానికి మెరుగుపడింది

మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి

హమారా సంకల్ప్ వికసిత భారత్

36మందితో కాంగ్రెస్ తొలి జాబితా విడుదల

వయనాడ్ నుంచే రాహుల్ మరోమారు పోటీ

ఛత్తీస్‌ఘడ్ నుంచి భూపేశ్ భగేల్ పేరు

తిరువనంతపురం బరిలో మరోమారు శశిథరూర్

తెలంగాణ నుంచి నాలుగు పేర్లు ప్రకటన

తొలిజాబితాలో చోటుదక్కని వంశీచంద్ పేరు

చేవెళ్లనుంచి సునీతా మహేందర్ రెడ్డికి చోటు

జహీరాబాద్‌నుంచి సురేష్ షెట్కార్

నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్

మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్

న్యూఢిల్లీ,మార్చి8: లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితాను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. దేశ వ్యాప్తంగా 36 మందితో కూడిన జాబితా విడుదలైంది. రాహుల్ గాంధీ ప్రస్తుతం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కేరళలోని వయనాడ్ నుంచి మరోమారు పోటీ చేస్తారు. తొలిజాబితాలో ఆయన పేరును ప్రకటించారు. అలాగే తిరువనంతపురం నుంచి శశిథరూర్ మరోమారు పోటీ చేయనున్నారు. ఇకపోతే ఛత్తీస్‌ఘడ్ మాజీ సిఎం భూపేశభగేల్ ఎంపిగా మిగతా 2లో..

ఎన్నికలొచ్చినప్పుడే రాజకీయాలు..

తర్వాత అభివృద్ధిపై దృష్టి

పాతబస్తీ మెట్రోకు శంకుస్థాపనలో సిఎం రేవంత్

హైదరాబాద్,మార్చి8: హైదరాబాద్ పాత బస్తీ మెట్రోలైన్‌కు శుక్రవారం ఫరూక్ నగర్ డిపో దగ్గర సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. ఎంజీ బీఎస్ నుంచి ఫలక్ నుమా వరకు మొత్తం 5.5 కిలోమీటర్ల పొడవునా 4 స్టేషన్లతో ఈ రైలు మార్గాన్ని నిర్మించనున్నారు.రూ. 2వేల కోట్ల అంచనా వ్యయంతో ఈ నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇది ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ హైదరాబాద్.. అన్నారు. దీనిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు ఎంతో మంది కష్టపడ్డారు.. ఆ గుర్తింపును కాపాడే బాధ్యత మా ప్రభుత్వంపై ఉందన్నారు. ఎన్నికలొచ్చినప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపైనే దృష్టి పెడతామన్నారు. మూడేండ్లలో ప్రాజెక్టు పూర్తయ్యేలా సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. హైదరాబాద్ కు తాగునీరు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ది అన్నారు . మిగతా 12లో..

మహిళా దినోత్సవ ఘనత..

రాజ్యసభకు సుధామూర్తి

నామినేట్ చేసిన రాష్ట్రపతి ముర్ము

శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,మార్చి8: ప్రముఖ విద్యావేత్త, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుధామూర్తిని ఎగువ సభకు నామినేట్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ మేరకు సుధామూర్తికి

మిగతా 12లో..

ఏటా జాబ్ క్యాలెండర్!

నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

ఇక ఏటా జాబ్‌క్యాలెండర్ విడుదల

యూపిపిస్సీ తరహాలో నియామకాలు

12 లో

నగరం శిఖలో డబుల్ డెక్కర్ కారిడార్

రూ.1,580 కోట్ల వ్యయంతో కారిడార్

నేడు నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన

హైదరాబాద్,మార్చి8: జంట నగరాలతో పాటు ఉత్తర తెలంగాణలోని ఐదు జిల్లాల ప్రజలు, వాహనదారుల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. జాతీయ రహదారి 44పై దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న వాహనదారుల కష్టాలకు చరమగీతం పాడేందుకు రూ.1,580 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 5.320 కిలోమీటర్ల మిగతా 12లో..

ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు అన్యాయం

జీవో 3 రద్దు చేయాల్సిందే

ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ కవిత

రేవంత్ రెడ్డి రేసు గుర్రం కాదు.. గుడ్డి గుర్రం

ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు

హైదరాబాద్,మార్చి8: ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు అన్యాయం జరుగుతోందని జీవో 3 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఇందిరా పార్క్ వద్ద భారత్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో భారత్ జాగృతి శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు పోలీస్ శాఖలో కల్పిస్తున్నామన్నారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, జీవో 3 తీసుకొచ్చి ఉద్యోగాల్లో

మిగతా 12లో..

సమ్మక్క-సారక్క తాత్కాలిక ట్రైబల్ యూనివర్సిటీ ప్రారంభం

ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

పాల్గొన్న రాష్ట్ర మంత్రి సీతక్క, ఎంపీ మాలోత్ కవిత

ములుగు,మార్చి8: ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం ముందుకు కదిలింది. ఇటీవల బడ్జెట్‌లో రూ.900ల కోట్లు కేటాయించిన కేంద్రం వచ్చే విద్యా సంవత్సరం నుంచే క్లాస్‌లు ప్రారంభించేందుకు కసరత్తు చేస్తోంది. అలాగే తాత్కాలికంగా తరగతుల నిర్వహణ కోసం ములుగు మండలం జాకారంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌ను కేటాయించింది. దీంతో వైటీసీలో తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు మిగతా 12లో..

దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినం

జ్యోతిర్లింగ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

ఉజ్జయినిలో సిఎం మోహన్ యాదవ్ పూజలు

శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

వేకువజామునుంచే ఆలయాలకు పోటెత్తిన భక్తులు

అభిషేకాలు, లింగార్చనలు నిర్వహణ

వేయిస్తంభాల గుడిలో కిషన్‌రెడ్డి పూజలు

ఉమ్మడి మెదక్ జిల్లాలో శివరాత్రి మహోత్సవాలు

ఏడుపాయల వనదర్గ ఆలయానికి పోటెత్తిన భక్తులు

న్యూఢిల్లీ/విజయవాడ/హైదరాబాద్, మార్చి8: దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినాన్ని ప్రజలు మహా వేడుకగా జరుపుకున్నారు. దేశంలోని అన్ని శైవాలయాలు, జ్యోతిర్లింగాలు.. శివ భక్తులతో నిండిపోయాయి. తెల్లవారుజాము నుంచే ప్రధాన ఆలయాల్లో మిగతా 2లో..

హైదరాబాద్ 13 వ ఎడిషన్ క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభం

హైదరాబాద్, మార్చి 8 (ప్రజా జ్యోతి)

13వ ఎడిషన్ క్రెడాయ్ హైదరా బాద్ ప్రాపర్టీ షో ప్రతిష్టాత్మకమై న హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రారంభమైంది. ఇది 2024 మా ర్చి 8 నుండి 10వ తేదీ వరకు నగరంలోని రియల్ ఎస్టేట్ ల్యాండ్ స్కేప్‌లో ఒక ముఖ్య మైన మైలురాయిని సూచిస్తుం ది. క్రెడాయ్ ప్రాపర్టీ షో గృహ కొనుగోలుదారులకు అందిం చడమే లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్ లోని అత్యుత్తమ నివాస, వాణిజ్య ఆస్తులను అన్వేషించడానికి సమగ్ర వేదిక.

ప్రాపర్టీ షోను తెలంగాణ ప్రభు త్వం రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార %ఉ% పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా స్ రెడ్డి, వి రాజశేఖర్ రెడ్డితో సహా క్రెడాయ్ సీనియర్ నాయ కత్వ బృందం అధ్యక్షుడు మిగతా 12లో..

సంపాదకీయం

అవినీతి నేతల పీచమణచాల్సిందే !

ఢిల్లీ లిక్కర్ కేసు చాలా సచిన్నది అంటూ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. కాళేశ్వరంలో అసలు అవినీతే జరగేలదని బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. ఎపిలో జగన్ అన్నిరంగాల్లో అవినీతికి తెరతీసారు. అయినా అవినీతికి తావులేకుండా అని మాట్లాడుతున్నారు. మిగతా రాష్ట్రాల సంగతి ఎలా ఉన్నా తెలుగు రాష్ట్రాల్లో అవినీతి తారాస్థాయికి చేరింది. అవినీతి జరిగిందని చెబుతున్న కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిజెపి నేతలు ఇంచుమాత్రం కూడా చర్యలకు సిద్దంగా లేరు. అవినీతి నేతలను కాపాడుతూ వస్తున్నారు. ఇదో రకమైన అవినీతిగానే గుర్తించాలి. మోడీ అవినీతి చర్యలన్నీ కక్షసాధింపు చర్యలుగానే ఉన్నాయి. తనకు అనుకూలంగా లేని పార్టీల నేతల అవినీతినే భూతద్దంలో చూస్తున్నారు. తెలంగాణలో కెసిఆర్ , ఆయన కుటుంబ అవినీతి, జగన్ అవినీతిని పట్టించుకోవడం లేదు. మొత్తంగా దేశంలో ఇప్పుడు అక్రమాలకు, అన్యాయాలకు పాల్పడుతున్నది కేవలం రాజకీయనేతలు మాత్రమే. వారే అవినీతిలో కూరుకుపోతున్నారు. అధికారం చేపట్టిన ఏడాదిలోనే రాజమందిరాలు నిర్మించుకోవడం, కోట్లు కూడబెట్టడం, అక్రమాలకు పాల్పడడం చూస్తున్నాం. ఇలా అక్రమ సంపాదనలో మునిగి తేలుతూ ఎన్నికల్లో డబ్బులు పెట్టి ఓట్లను కొల్లగొడుతూ అధికారం చేజారకుండా చూసుకుంటున్నారు. ఒకరని చెప్పడానికి లేదు. అన్నీ ఒకే తాను ముక్కలు. అక్రమాలపై నిలదీస్తే ..ఎదరుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. మోడీ అక్రమాల గురించి ఆధారాలు ఉంటే నిలదీయాల్సిందే. బిజెపి నేతల అక్రమాలు ఉన్నా నిలదీయాల్సిందే. సోషల్ మీడియా ప్రస్తుతం చురుకుగా ఉంది. చీమ చిటుక్కుమన్నా..కోడై కూస్తోంది. ఈ క్రమంలో ఎవరి అక్రమాలను వేలెత్తి చూపినా..వాటి నుంచి బయటపడేందుకు విచారణలను ఎదర్కోవాలి. కడిగిన ముత్యంలా బయట పడాలి. అంతేగానీ ఇడి,సిబిఐ,ఐటిలను తిడుతూ..అధికార పార్టీ బిజెపిపై దండెత్తడం ద్వారా లేదా, ఎదురుదాడి విమర్వలు చేయడం ద్వారా ఎవరు కూడా తమ అక్రమాలను కప్పి పుచ్చుకోవడం కుదరదు. గతేడాది కర్నాటకలో ఓ బిజెపి ఎమ్మెల్యే తనయుడు లక్షలు లంచంగా తీసుకుంటూ అడ్డంగా దొరికి పోయాడు. అక్కడ పర్సంటేజీ ప్రభుత్వం అన్న ప్రచారం రావడంతో ప్రజలు బిజెపిని ఓడించి వాతలు పెట్టారు. మీడియా ఏకి పారేసింది. బిజెపిని తూర్పారా బట్టింది. అలాగే ఎపి సిఎంగా ఉన్న జగన్ తన తండ్రి అధికారాన్ని అడ్డంగా పెట్టుకుని చేసిన అక్రమాలకు జైలులో ఉండివచ్చాడు. ఆ కేసులేమీ తొలగిపోలేదు. ఎప్పటికైనా విచారణ ఎదుర్కోవాల్సిందే. బెయిల్‌పై ఉంటూ పాలన చేస్తున్నారు. తెలంగాణలో కూడా కెసిఆర్ అవినీతి మర్రి ఊడలా పాకింది. రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేశారు. వస్తున్న విమర్శలను పట్టించుకోలేదు. కేంద్రం కూడా చర్యలు తీసుకోలేదు. అందుకే ప్రజలు కెసిఆర్‌ను పక్కన పెట్టారు. అయినా ఇప్పటికీ మేకపోతు గాంభీర్యంతో కొత్తగా వచ్చిన ప్రభుత్వంపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇకపోతే లాలూ ప్రసాద్ యాదవ్, తృణమూల్ మంత్రులు, ఆప్ నేతలు అంతా కూడా అక్రమ సంపాదలో దొరికిన వారే. లిక్కర్ స్కామ్‌లో ఇంకా నేరం రుజువు కాలేదు. అయితే ఆరోపణలు మాత్రమే వస్తున్నాయి. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవితను విచారణకు పిలిస్తే తాను మహిళను అంటూ వాదిస్తున్నారు. సుప్రీంలో కేసు వేసి విచారణ నుంచి తప్పించుకోవాలని చూస్తున్నారు. అయినా సిబిఐ మరోమారు విచారించేందుకు రంగం సిద్దం చేశారు. అయినంత మాత్రాన ఇడినో, సిబిఐనో విమర్శించడం తగదు. ఇలాంటి చర్యలతో కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని లొంగ తీసుకోవడం కుదరదని బీజేపీ తెలుసుకోవాలంటూ కవిత చేసిన వ్యాఖ్యలు ఆమె అహంకారాన్ని బయటపెడుతున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగాడుతూనే ఉంటామని ప్రకటించిన నేపథ్యంలో..దానిని వదులుకోమని ఎవరూ చెప్పడం లేదు. దేశ అభ్యున్నతి కోసం గొంతెత్తాల్సిందే. బిజెపి అవినీతిని కూడా ఎండగట్టాల్సిందే. అయితే తమ అవినీతి గురించి మాత్రం మాట్లాడవద్దంటే కుదరదని కవితమ్మ తెలుసుకోవాలి. తనపై వచ్చిన కేసులను తెలంగాణతో ముడిపెట్టి.. తెలంగాణ తలవంచబోదని చెప్పడంలో అహంకారం తప్ప అర్థం లేదు. తెలంగాణ యావత్తుకు కవిత ప్రతినధి ఏమీ కాదు. తెలంగాణ తలవంచదు కనకనే పోరాటం చేసింది. అందుకే కెసిఆర్ అహంకారాన్ని దించేసింది. కేసులు ఎదుర్కోవడం వేరు..అధికార బిజెపిని నిలదీయడం వేరు. ఈ రెండు విషయాలు వేర్వేరని కవిత గుర్తించాలి. అవినీతి కేసులో విచారణ వేరు..రాజకీయ పోరాటం వేరు. లిక్కర్ స్కామ్ బయటకు వచ్చిన్నుదే కవిత అరెస్ట్ తప్పదన్న సంకేతాలు వచ్చాయి. నిజానికి లిక్కర్ స్కామ్ విచారణకు ..విమర్శలకు పొంతన లేదు. ఈ విషయం బిఆర్ఎస్ నేతలు మరోలా మాట్లాడుతున్నారు. నిజానికి కవిత తనకు ఎలాంటి సంబంధంలేదని..కడిగిన ముత్యంలా వస్తే తప్పులేదు.ఆమెకు జనం బ్రహ్మరథం పడతారు. నిజానికి ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు తెలుగు రాష్ట్రాలనే కాదు.. యావత్ దేశాన్నే కదిలిస్తోంది. ఇదే కేసులో ఏపీకి చెందిన వైఎస్ఆర్ సీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు రాఘవరెడ్డి ఇప్పటికే అప్రూవర్‌గా మారారు. దీంతో ఏపీలో కూడా దీనిపై చర్చ సాగుతోంది. వైసీఆర్ సీపీ సైతం ఆచితూచి స్పందిస్తోంది. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. ఇప్పటి వరకు ఈ అంశంపై స్పందించనేలేదు. నిప్పులేనిదే పొగరాదు. ఈ విషయం కవితకు తెలియంది కాదు. ఇప్పటికే ఈ కేసుల్లో అరెస్ట్ అయిన వారితో, విచారణను ఎదుర్కొంటున్న వారితో వివరాలను రాబట్టిన తరవాతన ఇడి కవితకు నోటీసులు ఇచ్చింది. ఇది గమనించి మాట్లాడాలి. ఇలా ఒక్క కవిత కేసే కాదు...కాళేశ్వరం, మిషన్ భగీరథ, చేపలు, గొర్రెల పథకాల్లో అవినీతి కంపు కొడుతోంది. అవినీతికి ఎవరు పాల్పడినా శిక్షార్హులే. అవినీతిని చీల్చి చెండాడాల్సిందే. అప్పుడే సమాజం బాగుపడుతుంది.

36మందితో కాంగ్రెస్ తొలి జాబితా విడుదల

మొదటిపేజీ తరువాయి..

పోటీచేయబోతున్నారు. తాజా జాబితాలో కర్నాటక, కేరళలోనే అత్యధిక స్థానాలను ప్రకటించారు. ఇకపోతే తెలంగాణలో మొత్తం 17 పార్లమెంట్ స్థానాలకు గానూ తొలి జాబితాలో కేవలం నాలుగు స్థానాలకు మాత్రమే అభ్యర్థులను కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. మహబూబ్‌నగర్ ఎంపీ స్థానం నుంచి చల్లా వంశీచంద్ రెడ్డి పోటీ

చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. కానీ ఈ స్థానాన్ని ప్రకటించకుండా కాంగ్రెస్ అధిష్ఠానం నలుగురి జాబితా ప్రకటించింది. .జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్, నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్, చేవెళ్ల నుంచి సునీత మహేందర్ రెడ్డి పేర్లు జాబితాలో చోటుచేసుకున్నాయి.లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ స్పీడ్ పెంచింది. 36 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. కర్ణాటక, కేరళ, హరియాణ, త్రిపుర, సిక్కిం, మేఘాలయ, మణిపుర్ రాష్ట్రాల్లో అభ్యర్థులను ప్రకటించింది. మహబూబ్‌నగర్ నుంచి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్‌రెడ్డిని పార్టీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించినప్పటికీ, అనివార్య కారణాల వల్ల ఆ నిర్ణయాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. లోక్‌సభ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న తరుణంలో ఏఐసీసీ అభ్యర్థుల జాబితాపై కసరత్తు ముమ్మరం చేసింది. ఢిల్లీలో టీపీసీసీ నేతలతో కాంగ్రెస్ సీఈసీ సమావేశం అయ్యింది. రాహుల్ గాంధీ కేరళ వాయనాడ్ నుంచి పోటీ చేస్తారని ఏఐసీసీ స్పష్టం చేసింది. ఇక మార్పు చేర్పులు పూర్తి అయ్యాక, తుది జాబితాను ప్రకటిస్తామని పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ నుంచి 7 స్థానాలకు అభ్యర్థులు ఖరారు అయ్యినట్లు సమాచారం వచ్చినా ఎందుకనో నాలుగుసీట్లను మాత్రమే ప్రకటించారు. చేవెళ్ల నుంచి మాజీమంత్రి పి.మహేందర్ రెడ్డి భార్య సునీతా మహేందర్ రెడ్డి పేరును ప్రకటించారు. వీరిద్దరూ ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. ఆమె జడ్పీ చైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. గురువారం ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జై రాం రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలతో కాంగ్రెస్ సీఈసీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ భేటీకి తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు. సమావేశంలో తెలంగాణ నుంచి పోటీ చేసే లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై చర్చించారు. నియోజకవర్గాల వారీ బలాబలాలు, సామాజిక సమీకరణల ప్రకారం అభ్యర్థుల ఎంపికపై చర్చలు జరిపారు. పదిమంది పేర్లతో తొలి జాబితా విడుదల అవుతుందని ప్రచారం జరిగింది. తెలంగాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాలున్నాయి. మహబూబ్‌నగర్ నుంచి వంశీచందర్ రెడ్డి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తారని ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభలో ప్రకటించారు. దీంతో మిగతా 16 స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా వెలువడాల్సి ఉంది. కాగా, సికింద్రాబాద్, పెద్దపల్లి, నల్గొండ, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, చేవెళ్ల, మల్కాజిగిరి స్థానాలపై ఏకాభిప్రాయం కుదిరినట్లు సమాచారం.

కేరళ– తెలంగాణ లోక్‌సభ అభ్యర్థుల జాబితా ఖరారు చేసేందుకు నిర్వహించిన కాంగ్రెస్ సీఈసీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. కేరళ వయనాడ్ నుంచి రాహుల్ పోటీ చేస్తారని ఏఐసీసీ ప్రకటించింది. 2019 ఎన్నికల్లో రాహుల్ వయనాడ్‌తో పాటు అమేథీలో కూడా పోటీ చేశారు. అమేథీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి స్మృతీ ఇరానీ రాహుల్ గాంధీని ఓడించారు. అమేథీలో ఓడినా వాయనాడ్‌లో మాత్రం ఘన విజయం సాధించారు. అయితే ఈసారి వాయనాడ్‌లో ఇండియా కూటమి మిత్రపక్షం సీపీఐ ఇప్పటికే అభ్యర్థిని ప్రకటించిందని, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా సతీమణి అనీ రాజాను అభ్యర్థిగా ప్రకటించారని ప్రచారం జరిగింది. దీంతో రాహుల్‌ను తెలంగాణ నుంచి కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న ఖమ్మం నియోజకవర్గం నుంచి పోటీ చేయించేందుకు తెలంగాణ పీసీసీ ప్రయత్నించింది. అయితే ఈ ఊహాగానాలకు చెక్ పెడుతూ రాహుల్ వయనాడ్ నుంచే పోటీ చేస్తారని ఏఐసీసీ స్పష్టం చేసింది. కాంగ్రెస్ తొలి జాబితాలో తిరువనంతపురం నుంచి శశి థరూర్, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ పేర్లు కూడా చేరాయి. ఈ ఇద్దరు అనుభవజ్ఞుల పేర్లను కూడా మొదటి జాబితాలో చేర్చడం విశేషం. బీజేపీ ఇప్పటికే 9 మంది అభ్యర్థులను ప్రకటించి ప్రచారం కూడా ముమ్మరంగా చేస్తోంది. ఈ తరుణంలో ఏఐసీసీ కేవలం నలుగురి పేర్లతో తొలి జాబితా విడుదల చేయడం గమనార్హం.

నైజీరియాలో స్కూల్స్‌పై ముష్కరుల దాడి

280 మంది విద్యార్థుల కిడ్నాప్

న్యూఢిల్లీ,మార్చి8: వాయువ్య నైజీరియాలోని పాఠశాలలపై దాడి చేసి ముష్కరులు 280 మందికి పైగా విద్యార్థులను కిడ్నాప్ చేశారు. విమోచన క్రయధనం కోసం సామూహిక కిడ్నాప్‌లు ఆఫ్రికాలోని అత్యధిక జనాభా కలిగిన నైజీరియా దేశంలో సర్వసాధారణం. నేరస్థుల ముఠాలు పాఠశాలలు, కళాశాలలను లక్ష్యంగా చేసుకున్నాయి, ముఖ్యంగా వాయువ్య ప్రాంతంలో ఇటువంటి దాడులు ఇటీవలే తగ్గాయి. కడునా రాష్ట్రంలోని స్థానిక ప్రభుత్వ అధికారులు గురువారం కురిగా పాఠశాలపై కిడ్నాప్ దాడిని ధృవీకరించారు. అయితే వారు ఇంకా ఎంత మంది పిల్లలను అపహరించారు అనేదానిపై కసరత్తు చేస్తున్నందున సంఖ్యలు ఇవ్వలేదు. చికున్ జిల్లాలోని జీఎస్ఎస్ కురిగా పాఠశాల ఉపాధ్యాయుల్లో ఒకరైన సాని అబ్దుల్లాహి గురువారం రాత్రి ముష్కరులు గాల్లోకి కాల్పులు జరుపుతుండగా పలువురు విద్యార్థులతో పాటు సిబ్బంది తప్పించుకోగలిగారని తెలిపారు. "కిడ్నాప్‌కు గురైన వారి వాస్తవ సంఖ్యను గుర్తించడానికి మేము పని చేయడం ప్రారంభించాము" అని అతను పాఠశాలను సందర్శించిన స్థానిక అధికారులతో చెప్పాడు."%+ూూ% కురిగలో, 187 మంది పిల్లలు తప్పిపోయారు, ప్రాథమిక పాఠశాలలో, 125 మంది పిల్లలు తప్పిపోయారు, కానీ 25 మంది తిరిగి వచ్చారు." స్థానిక నివాసి ముహమ్మద్ ఆడమ్ "280 కంటే ఎక్కువ మంది కిడ్నాప్ అయ్యారు. మేము మొదట ఈ సంఖ్య 200 అని అనుకున్నాము, కానీ జాగ్రత్తగా లెక్కించిన తర్వాత కిడ్నాప్ గురైన పిల్లల సంఖ్య 280కు పైగా ఉండొచ్చని తెలుస్తోంది" అని పేర్కొన్నారు. కిడ్నాప్‌కు గురైన వారి సంఖ్యకు సంబంధించి స్థానిక అధికారులు, పోలీసులు ఎలాంటి లెక్కలు చెప్పలేదు. "ఈ క్షణం వరకు కిడ్నాప్‌కు గురైన పిల్లలు లేదా విద్యార్థుల సంఖ్యను మేము తెలుసుకోలేకపోయాము" అని కడునా రాష్ట్ర గవర్నర్ ఉబా సాని గురువారం సైట్‌లో విలేకరులతో అన్నారు. ఇటీవలి సంవత్సరాలలో, స్థానికంగా బందిపోట్లు అని పిలువబడే క్రిమినల్ ముఠాలు నైజీరియాలోని వాయువ్య రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలపై పదేపదే దాడి చేశారు. అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు అభద్రతను తగ్గించడాన్ని తన ప్రాధాన్యతలలో ఒకటిగా చేసుకున్నారు. అయితే నైజీరియా సాయుధ దళాలు దేశంలోని ఈశాన్య ప్రాంతంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న జిహాదిస్ట్ తిరుగుబాటుతో సహా అనేక రంగాల్లో పోరాడుతున్నాయి.ఈశాన్య ప్రాంతంలోని సంఘర్షణ కారణంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో ఉన్న మహిళలు, పిల్లలను లక్ష్యంగా ముష్కరులు దాడి చేసి దాదాపు 100 మందిని కిడ్నాప్ చేశారు.

మహిళా దినోత్సవ కానుక

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ఈ ప్రకటన చేశారు.ఎల్పీజీ సిలిండర్ల ధరల్లో రూ.100 తగ్గింపు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రకటించారు. సోషల్ మీడియా ప్లాట్ఫామ్

ఎక్స్ లో ప్రధాని మోదీ ఈ సమాచారాన్ని ఇచ్చారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్‌పీజీ సిలిండర్ల ధరను రూ. 100 తగ్గించినట్టు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనపై విపక్షాలు స్పందించాయి. మహిళా దినోత్సవం సందర్భంగా నారీ శక్తిని బలపరిచే క్రమంలో వంట గ్యాస్ ధరను సిలిండర్‌కు రూ. 100 చొప్పున తగ్గించాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే కేంద్రం నిర్ణయంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తూ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ ఎత్తుగడేనని, ఇది మోదీ సర్కార్ మోసపూరిత చర్యని ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే ఆక్షేపించారు. గత తొమ్మిదేండ్లు గా అధికారంలో ఉన్న కాషాయ పాలకులకు గతంలో ఇలా ఎందుకు ఆలోచించలేదని ఆమె ప్రశ్నించారు. ఎన్నికలు ముంచుకొచ్చినప్పుడే వారికి గ్యాస్ ధరల భారం గుర్తుకువచ్చిందా అని నిలదీశారు. తమ ప్రభుత్వ హయాంలో గ్యాస్ సిలిండర్ కేవలం రూ. 430కే లభించేదని గుర్తుచేశారు. గత ఏడు నెలలుగా గ్యాస్ ధరలను ఎందుకు తగ్గించలేదని, ఎన్నికలకు ముందు ఇప్పుడే ఇలా ఎందుకు చేశారని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే కేంద్రాన్ని నిలదీశారు. బీజేపీ తెలివైన పార్టీ అని వారు రూ. 395 విలువైన సిలిండర్లను రూ. 1000కి విక్రయిస్తూ ఇప్పుడు ప్రధాని మోదీ దాన్ని రూ. 100 తగ్గించినట్టు ఆర్భాటంగా ప్రకటించారని కాంగ్రెస్ ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుట్ వ్యాఖ్యానించారు. తృణమూల్ నేత సాఘరికా ఘోష్ సైతం గ్యాస్ ధరల తగ్గింపు ప్రకటించిన సమయాన్ని తప్పుపట్టారు. గత కొన్ని నెలలుగా మహిళలు వంట గ్యాస్ భారాన్ని మోయలేకున్నారని, గ్లోబల్ మార్కెట్‌లో ధర తగ్గినా దేశీ మార్కెట్‌లో తగ్గించలేదని, ఇప్పుడు ఎన్నికల ముందు రూ. 100 తగ్గించారని ఆమె పేర్కొన్నారు. భారత్‌కు ప్రధాన మంత్రి అవసరమని, ఎన్నికల మంత్రి అవసరం లేదని ఆమె దుయ్యబట్టారు.

రెండ్రోజుల పాటు మద్రాస్ ఐఐటీ సమ్మిట్

మొదటిపేజీ తరువాయి..

మద్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించే అంట్రపెన్యురల్ ఫెస్టివల్ ఈ– సమ్మిట్ లో కీలకోపన్యాసం చేయాలని కోరింది. ఐఐటీ మద్రాస్‌లో ప్రతి ఏటా నిర్వహించే ఈ– సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి అంట్రపెన్యురల్ రంగంలో కీలకమైన వ్యక్తులను, సంస్థల అధిపతులను, పాలసీ మేకర్లను,

ప్రముఖ వ్యక్తులను ఆహ్వానిస్తుంది. కేటీఆర్‌కున్న అపారమైన అనుభవాన్ని పురస్కరించుకొని, భవిష్యత్తు అంట్రపెన్యురల్ ఔత్సాహికులకు దిశా నిర్దేశం చేయాల్సిందిగా కేటీఆర్‌కు పంపిన ఆహ్వానంలో ఐఐటీ మద్రాస్ పేర్కొంది. ఐఐటీ మద్రాస్ విద్యార్థులు ప్రతిఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దేశంలోనే అంతర్జాతీయ గుర్తింపు ఐఎస్ఓ సర్టిఫికేషన్ కలిగిన ఏకైక కార్యక్రమంలో నిలిచింది. శని,ఆదివారాల్లో జరగనున్న ఈ కార్యక్రమానికి హాజరై ప్రసంగించాల్సిందిగా కేటీఆర్‌కు పంపిన ఆహ్వానంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి పీయూష్ గోయల్, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఒకరైన క్రిస్ గోపాలకృష్ణన్, హెచ్సీఎల్ సహ వ్యవస్థాపకులు అజయ్ చౌదరి వంటి ప్రముఖులు ఈ కార్యక్రమంలో ప్రసంగించనున్నట్లు ఐఐటి మద్రాస్ తెలిపింది.

దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినం

మొదటిపేజీ తరువాయి..

అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఉజ్జయినిలోని మహాకాలేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆ ఆలయంలో ఇవాళ తెల్లవారుజామున భస్మహారతి నిర్వహించారు. ఆ తర్వాత మహాకాలుడిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వారణాసిలోని కాశీ విశ్వనాథుడికి ఇవాళ ఉదయం ప్రత్యేక హారతి ఇచ్చారు. అలువ మహాదేవ్ ఆలయానికి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గుజారాత్ లోని సోమ్‌నాథ్ ఆలయంలో వేకువజాము నుంచే అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు.

రామేశ్వరంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు సముద్రస్నానాలు ఆచరించి శివుడి దర్శనం చేసుకు న్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న శివాలయాల్లో వేకువ జామునుంచే భక్తుల రద్దీ పెరిగింది. శ్రీకాళహస్తిలోని శివాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో ఆలయ దర్శనం కోసం వస్తున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెల్లవారుజామున హనుమకొండ లోని వెయ్యి స్తంభాల గుడిలో పూజలు నిర్వహించారు. గ్వాలియర్‌లో ఉన్న అచలేశ్వర్ ఆలయంలో కూడా భక్తులు పెద్దగా ఎత్తున దర్శనాలు చేసుకున్నారు.

కాశీలో వేల సంఖ్యలో భక్తులు విశ్వనాథుడి దర్శనం కోసం ఎదురుచూస్తున్నారు. సుమారు అయిదు కిలోమీటర్ల మేర అక్కడ భక్తులు క్యూ కట్టనట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద భక్తులు పవిత్ర స్నానాలు చేశారు. ఢిల్లీలోని గౌరీశంకర్ ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. హరిద్వార్‌లోని ధాకేశ్వర్ మహాదేవ్ ఆలయం వద్ద భక్తులు భారీ క్యూలైన్ కట్టారు. మహారాష్ట్రలోని త్రయంబకేశ్వర్ ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో త్రినేత్రుడి దర్శనం చేసుకుంటున్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు లక్షల సంఖ్యలో హాజరయ్యారు. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్‌లో ఉన్న జ్యోతిర్లింగ క్షేత్రమైన బాబా బైద్యనాథ్ ఆలయంలో కూడా భక్తులు కిటకిటలాడిపోయారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేరళలోని కొచ్చిలో ఉన్న ఏపీలోని శ్రీశైలంలో కూడా భారీగా పూజలు నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల్లో శివరాత్రి శోభతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. భక్తులు తెల్లవారుజాము నుంచే శివయ్య దర్శనానికి పోటెత్తారు. శివరాత్రి పండుగ సందర్భంగా ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, వేములవాడ, కీసర రామలింగేశ్వర ఆలయం, వేయిస్తంభాల గుడి, కోటిపల్లి, ద్రాక్షారామం, కాళేశ్వరం, కొమురవెల్లి, కొడ్వటూరు, చెర్వుగట్టు లింగమంతుల ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. గోదావరి నదీ తీరాల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. శ్రీకాళహస్తి ఆలయంలో గురువారం అర్ధరాత్రి దాటాక భక్తులను దర్శనానికి అనుమతించారు. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. శ్రీశైలంలో నేడు పాగాలంకరణ, కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. శివనామస్మరణతో శ్రీగిరి క్షేత్రం మార్మోగుతోంది. మరోవైపు, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సైతం వైభవంగా

సాగుతున్నాయి. ఈ నెల 11 వరకూ ఈ ఉత్సవాలు సాగనున్నాయి. శ్రీశైలంలో స్వామి, అమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం పడుతోంది. శుక్రవారం రాత్రి 12 గంటలకు స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నారు. ఏపీలోని బాపట్ల జిల్లా చినగంజాం మండలం సోపిరాల, కొత్తపాలెం శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి దర్శనానికి ఉదయం నుంచే పోటెత్తారు. అటు, కోనసీమ జిల్లాలోని పంచారామ క్షేత్రం ద్రాక్షారామంలో భక్తుల రద్దీ నెలకొంది. కాకినాడ జిల్లా సామర్లకోటలోని శ్రీ చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ లోని వెయ్యి స్తంభాల ఆలయంలో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి రుద్రేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేయి స్తంభాల కళ్యాణ మండపంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో కిషన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. సుమారు 17 ఏళ్ల తర్వాత వేయిస్తంభాల గుడి కళ్యాణ మండపాన్ని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అటు, వేములవాడ రాజన్న సన్నిధి భక్త జన సంద్రంగా మారింది. మూడు రోజుల జాతర సందర్భంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గురువారం సాయంత్రం తితిదే స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించింది. వరంగల్ నగరంలోని సిద్ధేశ్వరాలయం, కురవి వీరభద్రేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. అయినవోలు మల్లికార్జున స్వామి ఆలయం, పాలకుర్తి సోమేశ్వరాలయాల్లోనూ భక్తుల రద్దీ నెలకొంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో ఉదయం నుంచే స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించి గోదారి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్గొండ జిల్లాలోని పానగల్లు ఛాయా, పచ్చల సోమేశ్వర ఆలయాల్లోనూ భక్తులు స్వామిని దర్శించి మారేడు దళాలతో పూజించారు. సూర్యాపేట పిల్లలమర్రి, మేళ్లచెర్వు స్

ముజిగి గ్రామంలో సీసీరోడ్డు పనులను ప్రారంభించిన
జెడ్పీటీసీల జిల్లా ఫోరం అధ్యక్షుడు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి

నిర్మల్ మార్చ్ 8 (ప్రజా జ్యోతి) శుక్రవారం రోజు నిర్మల్ రూరల్ మండలం ముజిగి గ్రామములో ఏం జి ఎన్ ఆర్ ఈజీఎస్ పథకంలో మంజూరు వచ్చిన సీసీ రోడ్ పనులను జెడ్ పి టి సి సభ్యుల జిల్లా ఫోరం అధ్యక్షులు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ బోతుకూరి సంతోష్ , ఎంబరి గంగాధర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దశరథ రాజేశ్వర్ ,గుమ్ముల రవి, బద్దం లింగారెడ్డి,గొట్టి శ్రీనివాస్, ఎంబరి తిరుపతి ,గంగాధర్,గాదేపెలీ ఎర్రన్న,ఆర్మూర్ రాజేశ్వర్,కనక బోర్రన్న,లింగన్న, శ్రవణ్ మరియు గ్రామస్థులతో కలసి పనులను ప్రారంభించడం జరిగింది.

అలేఖ్య కుటుంబానికి న్యాయం చేయండి

– కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే బెడమ బొజ్జును కోరిన నందిరామయ్య

నిర్మల్ మార్చ్ 8 (ప్రజా జ్యోతి) గత నెల 8వ తేదీన ఖానాపూర్ పట్టణ నడిరోడ్డుపై అత్యంత దారుణంగా హత్యకు గురైన చెట్పల్లి అలేఖ్య కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా)ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అలేఖ్య కుటుంబ సభ్యులతో పాటు నందిరామయ్య ఎమ్మెల్యే వెడమ బొజ్జును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అలేఖ్యను అత్యంత దారుణంగా హత్య చేసిన ప్రేమోన్మాది జూకింది శ్రీకాంత్, అతనికి సహకరించిన తల్లి సత్తవ్వ, తమ్ముడు శివకృష్ణలకు కఠిన శిక్షపడేలా విచారణ వేగవంతం చేయాలన్నారు. వెంటనే ఫాస్ట్ ట్రాక్కోర్టు ఏర్పాటు అయ్యేలా చూడాలని ఎమ్మెల్యేని కోరారు. శ్రీకాంత్ చేతిలో తీవ్రంగా గాయపడి ప్రాణాలతో బయటపడిన మరో యువతి జయశీలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. శ్రీకాంత్ విచక్షణ రహితంగా నరకడంతో జయశీల చెయ్యి పూర్తిగా పనిచేయకుండా పోయిందన్నారు. భవిష్యత్తులో ఆమె ఏ పని చేసుకునే పరిస్థితి లేనందున ఆమెకు నష్టపరిహారంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బాధిత కుటుంబం నుండి వివరాలు తెలుసుకుని అలేఖ్య ను చంపబడిన రోజే అదే ఘటనలో తీవ్రంగా గాయపడిన జయశీల అనే బాధితురాలి గాయాలను పరిశీలించిన ఎమ్మెల్యే వెంటనే జిల్లా ఎస్పీ, కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుకు ప్రభుత్వం తరఫున చేపట్టాల్సిన అన్ని చర్యలను చేపడతామని హామీ ఇచ్చారు. ఈనెల 10వ తేదీన తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవనున్న నేపథ్యంలో అలేఖ్య హత్య కేసు గురించి సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు అలేఖ్య కుటుంబానికి న్యాయం జరిగేలా తీవ్రంగా గాయపడిన జయశీలను ఆదుకునేలా తన వంతుగా సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి
షర్మిలను శాలువతో సన్మానించిన పాకాల రామచందర్

నిర్మల్ మార్చ్ 8 (ప్రజా జ్యోతి) మహిళా దినోత్సవం సందర్భంగా పాకాల ఫౌండేషన్ చైర్మన్ పాకాల రామచందర్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ను జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి పూల మొక్కను అందించి అభినందించారు. ఈ సందర్భంగా పాకాల ఫౌండేషన్ చైర్మన్, జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు పాకాల రామచందర్ మాట్లాడుతూ కనులు తెరిచిన క్షణం నుండి బంధం కోసం, బాధ్యత కోసం, కుటుంబం కోసం, సమాజం కోసం, అందర్నీ కనుపాపలా తలచి ఆత్మీయతను పంచి, అహర్నిశలు కష్టించి, ఇంటిని, సమాజాన్ని నందనవనం చేసే శక్తి రూపమే మహిళ అని అన్నారు, ప్రతి మహిళకి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో అనుముల భాస్కర్, కూన రాజేశ్వర్, ప్రభాకర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

జిల్లా ప్రధాన ఆసుపత్రిలో
అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

నిర్మల్ మార్చ్ 8 (ప్రజా జ్యోతి) మెడికల్ అండ్ ఎంప్లాయిస్ టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు డిస్టిక్ హెడ్ క్వార్టర్ హాస్పిటల్లో జరుపుకోవడం జరిగింది మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్తూ ముఖ్యంగా సామాజిక సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు చిరు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు వి ప్రభాకర్ , మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి అహ్మద్ అబ్బు అమిత్ , కోశాధికారి సంతోష్ ,ఆర్ ఎం ఓ డాక్టర్ గణేష్, డాక్టర్ ధ్రువ కుమార్ నర్సింగ్ సూపర్డెంట్ నర్సింగ్ ఆఫీసర్స్ మొదలవారు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 8, (ప్రజా జ్యోతి) టిఎస్ ఆర్టీసీలో ఉత్తమ సేవ లందించిన ఉద్యోగులకు పుర స్కారాలు అందజేసి అందజేసి అభినందించారు. ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో లో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులకు ఉత్తమ పురస్కారాలు లభించాయి. ఆ ముగ్గురు కూడా ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన వారే కావడం గమనార్హం.తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదు లో టిఎస్ఆర్టిసి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ , ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలు అందించారు. అ దిలాబాద్ జిల్లా ఇచ్చోడమండ ల కేంద్రానికి చెందిన సీనియర్ ఆర్టీసీ డ్రైవర్ లు కృష్ణ పల్లి బాబన్న, తుమ్మల భూమారెడ్డి, కండక్టర్ గా విధులు నిర్వహి స్తున్న హైదర్ లు రాష్ట్ర మంత్రి, ఆర్టీసీ ఎండీ ల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

– కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ కె ఇమామ్

– సిరికొండలో ఘణంగా మహిళా దినోత్సవం

సిరికొండ మార్చి 8, (ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని మ హిళలు అన్ని రంగాల్లో అభి వృద్ధి చెందాలని సిరికొండ మం డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ కె ఇమామ్ అన్నా రు. శుక్ర వారం బోథ్ నియోజకవర్గం సిరి కొండ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంతర్జా తీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఇమా మ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెం దాలని, ఆర్థికంగా బల పడా లని, అందుకుగాను మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వము అన్ని విధాలుగా అభివృద్ధి చెందడం లో ముందుంటుంది అని ఆయన పేర్కొన్నారు. మ హిళల కోసం మా ప్రభుత్వం ప్రత్యేకంగా ఉచిత బస్సు ప్ర యాణం, 200 యూనిట్ల ఉచి త విద్యుత్తు, రూ 500 లకే గ్యాస్, మహిళల పేరు మీదనే ఇల్లును కూడా కట్టి ఇవ్వడం జరుగుతుందని, అన్నారు. భవి ష్యత్తులో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ సీనియర్ నాయకులు బగునూరే మాధవ్ పటేల్, చౌహాన్ కిసాన్ పటేల్, షేక్ ఇమామ్, జింక మల్లేష్, కానిం దే విజయ్, బొల్లపల్లి సత్య శ్రీహరి గౌడ్, దత్తు, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్య క్షురా లు పవర్, ఆర్తి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో ఉత్తమ సేవలను కన బరిచిన వారికి శాలువాతో స త్కరించారు. కానిందేచంద్రకళ మాజీ సర్పంచ్ పొన్న,వెటర్నరీ డాక్టర్ గొల్లపల్లి స్రవంతి, నాయి ని ఆశమ్మ అంగన్వాడి, మంగ కమల అంగన్వాడి హెల్పర్, ముత్యపు మనోజ అంగన్వాడి హెల్పర్, డ్రీమ్ సొసైటీ మండల కో–ఆర్డినేటర్ కె. పుష్ప లత, పూసం. లతా ఎంపీడీవో కార్యా లయం అటెండర్, జింక గౌరూ బాయి గ్రామపంచాయతీ కా మాటి, ఆశిర్ల స్వప్న, కేజీబీవీ ఏఎన్ఎం, జింక జ్యోతి ఆశ వర్కర్, కత్తెర్ల బావని తదిత రులందరికీ శాలువాలతో సత్క రించి మిఠాయిలు తినిపించారు.

భక్తిశ్రద్ధలతో "మహా శివరాత్రి" పర్వదినం

మల్కాజిగిరి, మార్చి 8,(ప్రజాజ్యోతి): మహా శివరాత్రి ని శుక్రవారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. శివాలయాలన్నీ భక్తులతో కిటకిట లాడాయి.తెల్ల వారు జాము నుంచే ఆలయాల ఎదుట జనం బారులు తీరి నిల్చున్నా రు. ఆలయాల్లో ప్రత్యేక పూజలతో శివనామ స్మరణతో మార్మోగాయి. ఈ వేడుకల్లో వివిధ కాలనీల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, డివిజన్ కార్పొరేటర్లు, నాయకు లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, శివుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలలో నిర్వహించిన అభిషేకం తదితర ప్రత్యేక పూజల లో పాల్గొని స్వామి ఆశీ ర్వాదం తీసుకున్నారు.

ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి పూజలు..

గౌతం నగర్ డివిజన్ పరిధిలో మల్లికార్జున నగర్ లోని మల్లన్న స్వామి దేవాలయాన్ని శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన సతీమణి మమ తా రెడ్డి తో కలిసి దర్శిం చుకున్నారు. ఈ సంద ర్భంగా ఆలయంలో నిర్వ హించిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆయన వాణి నగర్ లోని వినాయక స్వామి దేవాల యంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా వారికి, ఆలయ కమిటీ ఈఓ వెంకన్న, చైర్మన్ సర్సింగ్ రావు తీర్థం ప్రసాదాలు అందచేశారు. కార్యక్ర మంలో డివిజన్ కార్పొ రేటర్ సునీత రాము యా దవ్, నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జగధీశ్ గౌడ్, మరుగేష్, జేఏసీ వెంకన్న, బైరి అనిల్, మల్లేష్ యాద వ్, కావలి శ్రీనివాస్, వెంక టయ్య, చిట్టిబాబు, నగేష్ గౌడ్, ప్రకాష్, అభిబ్, కృష్ణ గౌడ్, ప్రసాద్ యాదవ్, గణేష్ నాయక్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల్లో సంకల్పశక్తి ఎక్కువ

– కాంగ్రెస్ బీ బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్

మల్కాజిగిరి, మార్చి 8, (ప్రజాజ్యోతి) మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువ ఉంటుందని, వారు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బి బ్లాక్ ప్రెసిడెంట్ టి. వెంకటేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని పురస్క రించుకొని గౌతమ్ నగర్ 141 డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్ కమ్యూనిటీ హాల్ లో మహిళా మున్సిపల్ కార్మికులను శాలువా కప్పి ఘనంగా సన్మానించి మహిళా దినో త్సవ శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో మహిళలు తమ సత్తా చాటేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. పురుషుల కంటే మహిళలే మెరుగ్గా రాణిస్తున్నారన్నారు. తమ వృత్తిపరమైన బాధ్యతను గౌరవంగా నిర్వహించాలని, ధైర్యం గా పని చేయాలని ఆకాంక్షించారు. దేశంలో అన్ని రంగాల్లో మహిళలు ముందంజ వేస్తున్నారని, మహిళలు ప్రగతి సాధిం చని రంగం లేదని, జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు సమాన హక్కులు ఉండాలన్నారు. సాహసం, సామాజిక నైపుణ్యాలు, ఒప్పించే శక్తి, సానుభూతి వంటి అనేక ప్రత్యేక లక్షణాలు కేవలం మహిళల్లో మాత్రమే కనిపిస్తాయ న్నారు.ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు లక్ష్మి, పుష్పలత,ఇందిరా ప్రియదర్శిని, ఉమా మహే శ్వరి, శారద,అనిత, జాహ్నవి, ఎస్సీ సెల్ చైర్మన్ సానాది శంకర్, బి కే శ్రీనివాస్, గౌతమ్ నగర్ 141 డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, 140 డివిజన్ జీడి సంపత్ గౌడ్, మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, మౌలాలి డివి జన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పోతుల ఉమామహేశ్వరి యాదవ్,సీనియర్ నాయ కులు భాగ్యరాణి, షేక్ జాన్ బీ, నాగరాజు, ప్రభా కర్, ఫరీద్, మేకల రాము, కేఎస్ ప్రభ,మల్లిక, నాగ రాజు తదితరులు పాల్గొ న్నారు

ముజిగి మల్లికార్జున స్వామిని
దర్శించుకున్న పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి

నిర్మల్ మార్చి 8 (ప్రజా జ్యోతి) శుక్రవారం రోజు శివరాత్రి సందర్భంగా నిర్మల్ రూరల్ మండలం ముజిగి గ్రామములోని ప్రఖ్యాత మల్లిఖార్జున స్వామి ని దర్శించుకున్న జెడ్ పి టి సి సభ్యుల జిల్లా ఫోరం అధ్యక్షులు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మరియు నిర్మల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎంబరి గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దశరథ రాజేశ్వర్ లు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

నేరడిగొండ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని కుంటల వెళ్లే దారిలో ఇటీవల నూతనంగా నిర్మించిన రాజరాజేశ్వరాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పూజా, కార్యక్రమాలు జరుగుతున్న సందర్భంలో మండలంలోని ఆయా గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున రావడంతో ఎండ తాకిడికి సమియనాలు (టెంట్లు)ఏర్పాటు చేయడం జరిగింది, పెద్ద ఎత్తున వడగల్పులు రావడంతో టెంట్లు పైకి లేసి పైనున్న విద్యుత్ తీగల కు ఇనుప స్తంభాలు తాకడం చే హఠాత్తుగా ఒకేసారి విద్యుత్ షాక్కు గురై నలుగురు భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి భక్తులు తెలిపారు,గుడిసె వినోద్, డోకూరు దేవేందర్, తండ్రి కొడుకులు సురుసే బాబరావు, సురసే సంభాజీ, లకు తీవ్ర గాయాలు కాగా వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నామని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు,మిగతా భక్తులకు పెను ప్రమాదం తప్పిందని వచ్చిన భక్తులు తెలిపారు.

శివాలయాల్లో
మార్మోగుతున్న ఓం నమశ్శివాయ

బాసర మార్చి 8 (ప్రజాజ్యోతి) నిర్మల్ జిల్లా బాసర మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పవిత్ర గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి ఒడ్డున ఉన్న సూర్యేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు...పురాతన పాపహరేశ్వర ఆలయం లో బిల్వార్చన రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

బోళా శంకరుడు
ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

– ఆకుల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే

మల్కాజిగిరి, మార్చి 8, (ప్రజాజ్యోతి): మహా శివ రాత్రి పర్వదినం పురస్క రించుకొని శు క్రవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేం దర్ వాణి నగర్ విజయ వినాయక దేవా లయాన్ని సంద ర్శించారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని శివ లింగానికి పాలాభిషే కం చేశారు. ఈ సందర్భం గా ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో ఆయనను శాలు వతో ఘనంగా సన్మానిం చారు. అనంతరం ఆకుల రాజేందర్ మాట్లాడుతూ.. పరమ శివుడు "బోళా శంకరుడు" అని, ఆయన ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు: ఆరోగ్యాలతో ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని కోరుకుంటు న్నానని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన పెంచుకుని సన్మా ర్గంలో నడవాలని సూచిం చారు. ఈ సందర్భంగా ఆయన మల్కాజిగిరి నియోజక వర్గం ప్రజలకు మహా శివరాత్రి శుభాకాం క్షలు తెలియజేశారు.

లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

కల్వకుర్తి మార్చి 8(ప్రజా జ్యోతి):
జాతీయ మహిళా దినోత్సవం ను శుక్రవారం లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మిడ్జిల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా క్లబ్

అధ్యక్షుడు లయన్ కల్మిచర్ల రమేష్ విద్యార్థులతో మాట్లాడారు జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు చెప్పారు బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని చదివితే ఉన్నత స్థాయి సాధ్యమన్నారు నేటి విద్యార్థులే రేపటి మహిళలని రమేష్ అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు అందించారు ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి శ్రీధర్ కోశాధికారి గోవిందు శ్రీనివాస్ ఆ మెంబర్షిప్ కమిటీ చైర్మన్ ఉబ్బా కిషన్ తర్మికల్ శ్రీనివాస్ కొండూరు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బిసి కమిషన్ మాజీ సభ్యులు ఆచారి

కల్వకుర్తి మార్చి 8(ప్రజా జ్యోతి)
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి శక్తి కేంద్ర ఇన్చార్జులు ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొనడం జరిగింది.

ఈ సమావేశంలో ఆచారి మాట్లాడుతూ మహిళా దినోత్సవ సందర్భంగా సిలిండర్ ధరను నరేంద్ర మోడీ వంద రూపాయలు తగ్గించడం శుభపరిణామని అన్నారు. ఉజ్వల పథకం 300 రూపాయలు సబ్సిడీ పథకాన్ని పొడిగించడాన్ని స్వాగతించారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఉమ్మడి జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని త్రీవంగ ఖండిస్తూ ముఖ్య మంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడే భాషా ను పద్ధతిని మార్చుకోవాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం తప్పదు అన్నారు.ఈ సమావేశంలో బిజెపి నాయకులు దుర్గా ప్రసాద్, అభిలాష్ రెడ్డి,రాఘవేందర్ గౌడ్ నర్సింహ, రవి గౌడ్, సురేందర్ గౌడ్, చందు విజయ్, వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి మార్చి 8(ప్రజా జ్యోతి) :
చిన్ననాటి నుంచి ఆడిపాడి, చదువుకున్న స్నేహితుడి అకాల మరణాన్ని ఆ మిత్ర బృందం జీర్ణించుకోలేకపోయింది. ఆ స్నేహితుడి కుటుంబానికి

అండగా నిలవాలని భావించారు. మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి తన స్నేహాన్ని చాటుకున్నారు. కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన సయ్యిద్ ఆరిఫ్ అనే మిత్రుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.మృతునికి భార్య,తల్లి ఉన్నారు. మిత్రుడి మరణాన్ని తెలుసుకున్న అతని మిత్రులందరూ కలిసి 22,000/- వేలను అతని కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఎస్.కె వంశీకృష్ణ శర్మ, యెన్నం జగన్ రెడ్డి,జాల తిరుమలేష్ యాదవ్, నర్సిరెడ్డి,డి రామ్ రెడ్డి, ఏ వెంకటేష్, జి చంద్రశేఖర్, డి రామోజీ, ఇ .నారాయణ, శివకుమార్, జి మెగా రెడ్డి, బి శ్రీకాంత్ రెడ్డి, స్నేహితులందరూ ఆర్థిక సాయం అందించడం జరిగింది.

గద్వాల సీఐ గా బాధ్యతలు స్వీకరించిన భీంకుమార్

గద్వాల(ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 08 :
గద్వాల సర్కిల్ సీఐగా భీంకుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ టాటా బాబును ను జిల్లా స్పెషల్ బ్రాంచ్ కు పంపడంతో ఆ స్థానంలో మహబూబ్నగర్ నుండి బదిలీపై గద్వాల సీఐగా భీంకుమార్ ను నియమించారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయానికి చేరుకున్న ఆయన బాధ్యతలుచేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. మట్కా, గుట్కా, పేకాట, ఇసుక అ క్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రసక్తేలేదన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు పలువురు అభినందనలు తెలిపారు.

ఉమ్మడి జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

ఆతిథ్యమిచ్చిన సిల్వర్ జూబ్లీ క్లబ్.. పాల్గొన్న 90 జట్లు

వనపర్తి ప్రతినిధి, మార్చి08(ప్రజా జ్యోతి):
వనపర్తి జిల్లా కేంద్రంలోని సిల్వర్ జూబ్లీ క్లబ్ లో శుక్రవారం నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభమయ్యాయి.క్లబ్ అధ్యక్షులు సత్య శీలారెడ్డి,క్లబ్ సెక్రటరీ కృష్ణారెడ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా నారమ్మగారి నర్సిరెడ్డి శంకరమ్మల జ్ఞాపకార్థంగా ఈ షటిల్ బ్యాట్మెంటన్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు.సిల్వర్ జూబ్లీ క్లబ్ అనేక సామజిక కార్యక్రమాలు చేపట్టింది అని క్రీడాలకు పెద్ద పీట వేసిందని అన్నారు.పోటీలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు సిల్వర్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు.క్రీడా పోటీల నిర్వహణను సుబ్బిరెడ్డి మోహన్ రెడ్డి నిర్వహిస్తున్నారని క్రీడాకారులకు ఎలాంటి అవసరం ఉన్న సంప్రదించగలరని సూచించారు.ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు నారమ్మ గారి కృష్ణారెడ్డి రఘువర్ధన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి అందించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఆవుల రమేష్,కోశాధికారి బాదం పాండు,ఎంసీ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి శ్రీనివాసులు లక్ష్మీకాంతరెడ్డి తిమ్మారెడ్డి గుట్ట రవి వరప్రసాద్ మన్మోహన్రావు తదితరులు ఉన్నారు.

మహిళాసాధికారత కోసం పోరాటం కొనసాగించాలి: పి. కళావతమ్మ

వనపర్తి, మార్చి08(ప్రజా జ్యోతి):
మహిళా సాధికారత కోసం పోరాటం కొన సాగించాలనిభారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా మాజీ అధ్యక్షురాలు, కేతేపల్లి మాజీ సర్పంచ్ కళావతమ్మ, 2వ ఏఎన్ఎంల జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మహిళలకు పిలుపునిచ్చారు. వనపర్తి కార్యాలయంలో భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్.ఎఫ్.ఐ. డబ్ల్యు) ఆధ్వర్యంలో

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇటీవల విడుదల చేసిన పరీక్షా ఫలితాల్లో స్టాఫ్ నర్స్ గా ఎంపికైన చిట్టెమ్మను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..సమాజంలో పురుషునితో సమాన గౌరవం మహిళలకు దక్కటం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వటం లేదన్నారు. పురుషులతో సమానంగా రాణిస్తున్న వివక్ష, దాడులు, అణచివేత జరుగుతోందన్నారు. మహిళలు బాలికలపై అత్యాచారాలు తగ్గటం లేదని, ప్రేమోన్మాదుల కత్తిపోట్లకు యువతుల బలి ఆగటం లేదన్నారు.కుటుంబంలో పిల్లల పెంపకంలో లోపమే ప్రధాన కారణమన్నారు. బిడ్డలను చక్కగా పెంచితే కొంతవరకైనా అకృత్యాలు తగ్గుతాయన్నారు. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగితే కఠిన చట్టాలు వస్తాయన్నారు. ఏఐటియుసి జిల్లా కమిటీ సభ్యుడు రమేష్ పలువురు మాట్లాడారు. కృష్ణవేణి,అనసూయ, జయశ్రీ, సువర్ణ, అరుణ, అమృత, సుమిత్ర, చిట్టెమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

మద్యం బెల్ట్ షాపులను తొలగించాలని తీర్మానం

పేద మహిళల కుటుంబాలను చిద్రం చేస్తున్న బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తీర్మానం చేశారు. విచ్చలవిడిగా బెల్టు షాపుల ఏర్పాటు వల్ల కుటుంబ పెద్దలు తాగుడుకు బానిసై అనారోగ్యంతో మరణిస్తున్నారని, ఫలితంగా భార్యల తాళిబొట్లు తెగుతున్నాయని పేర్కొన్నారు. పెద్ద దిక్కును కోల్పోయి కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బెల్టు షాపులను తొలగిస్తామని ప్రకటించారని ఇంకా అమలు చేయలేదని, వెంటనే చర్యలు చేపట్టాలని తీర్మానంలో డిమాండ్ చేశారు.జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ తీర్మానం ప్రవేశపెట్టగా అందరూ చప్పట్లతో ఆమోదం తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన చేస్తామని ప్రకటించారు.

పీఎంజే జ్యువెల్స్ 'బ్లిస్ కలెక్షన్' ఆవిష్కరణ

పీఎంజే ఆధ్వర్యంలో 'హీరోయిన్స్ ఆఫ్ రియల్ లైఫ్'

హైదరాబాద్, మార్చి 08 (ప్రజా జ్యోతి) :
లింగ వివక్ష లేని సమాజం నిజమైన ఆనందాన్ని సూచిస్తుందని పీఎంజే డైరెక్టర్ సీమా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ట్రెండ్‌సెట్టింగ్ డిజైన్లతో, అసమానమైన కస్టమర్ సేవలతో, నాణ్యత- మన్నికకు వేదుకగా నిలిచిన హైదరాబాద్‌లోని పీఎంజే జ్యువెల్స్ ఫ్లాగ్‌షిప్ స్టోర్‌లో అద్భుత కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం వివిధ రంగాల్లోని విశిష్ట మహిళలు, ఆయా రంగాల్లో అడ్డంకులను అధిగమించి విజేతలుగా నిలిచిన నిజ జీవిత తారల విశేషమైన సహకారాన్ని గౌరవించడం కోసం అంకితం చేశారు. ఈ సత్కార కార్యక్రమం మీడియా ప్రముఖులు, వైద్యులు, ఐటీ నిపుణులు, వ్యాపార మహిళలు, న్యాయవాదులు తదితర విభాగాల్లో సామజిక అడ్డంకులను చేదిస్తూ తమ ప్రశస్తిని కొనసాగిస్తున్న మహిళల విజయాలను గుర్తించింది. ఉమెన్ ఆఫ్ బ్లిస్ అని పిలవబడే ఈ విశిష్టమైన మహిళల సమావేశం పీఎంజే జ్యువెల్స్ యొక్క 'బ్లిస్ కలెక్షన్'ను ప్రారంభించింది. ఈ కలెక్షన్ వర్కింగ్ ఉమెన్స్ కోసం సూక్ష్మంగా రూపొందించబడిన వినూత్న ఆభరణాల శ్రేణి. ఈ కార్యక్రమంలో యాంకర్ స్వప్న, సేల్స్ ఫోర్స్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ లక్ష్మి, ఫైనాన్షియల్ కన్సల్టెంట్

స్వాతి, లూసిడ్ డయాగ్నోస్టిక్స్‌కు చెందిన డాక్టర్ సునీత పాల్గొన్నారు.

చలో కండ్లకోయ

నేడు బహిరంగ సభను విజయవంతం చేయాలని ముఖ్యనేతల పిలుపు

కూకట్ పల్లి, మార్చి 08 (ప్రజా జ్యోతి) :
నేడు కండ్లకోయ, మేడ్చల్ లో జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలనికొంపల్లి లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కండ్లకోయ ఐటి పార్క్ శంకుస్థాపన కార్యక్రమం, అనంతరం మల్కాజ్ గిరి పార్లమెంటు స్థాయి బహిరంగ సభలో పాల్గొనడానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్నందున ఆ కార్యక్రమాలను విజయవంతం చేయడం కోసం బహిరంగ సభాస్థలి లో ప్రెస్ మీట్ నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్, మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు హాజరయ్యారు. మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, బండి రమేష్ మాట్లాడుతూ నేడు 4

గంటలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కండ్లకోయ ఐటి పార్క్ శంకుస్థాపన, మల్కాజ్ గిరి పార్లమెంటు స్థాయి బహిరంగ సభలో పాల్గొంటున్నందున ఆ కార్యక్రమాలను విజయవంతం చేయాలని, మల్కాజ్ గిరి పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు హాజరై ముఖ్యమంత్రి కి మంత్రులకు ఘనస్వాగతం పలికాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ది బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, తూము సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ధృడ సంకల్పంతో ఉంటే అన్ని రంగాలలో రాణించవచ్చు

కళాశాల ప్రిన్సిపల్ కాంచన లత

ప్రభుత్వ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు.

చేవెళ్ల మార్చి 8 (ప్రజా జ్యోతి):
మహిళలు సమాజంలో అన్ని రంగాలలో ముందు ఉన్నారని ధృడ సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ప్రభుత్వ

కళాశాల ప్రిన్సిపాల్ కాంచనలత అన్నారు.శుక్రవారం చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ప్రిన్సిపల్ కాంచనాలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కళాశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఆంగ్ల విభాగం శాఖధిపతి సమక్షంలో కళాశాల మహిళా దినోత్సవం అంశం మీద ఆటతో ఆంగ్లం నేర్చుకోవడం అనే కార్యక్రమానికి విద్యార్థులు ఉపాధ్యాయుల నుంచి మంచి స్పందన లభించింది. మహిళా దినోత్సవంలో భాగంగా ధనరాజ్ డిగ్రీ మూడవ సంవత్సర బిఏ విద్యార్థి ఎన్ జిఓ (స్టూడెంట్ అభివృద్ధి కార్యక్రమం) పై అవగాహన సదస్సు నిర్వహించి దానికి అధ్యాపకులుగా ఆ విద్యార్థి పాఠశాల అధ్యాపకురాలైన జోష్ణ ఎన్జీవో యొక్క కార్యచరణ గురించి విద్యార్థులను ఉ

త్సాహపరిచారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ... సమాజంలో మహిళలు సగభాగమని వారి కర్తవ్యాన్ని బాధ్యతను గుర్తు చేశారు.మహిళల చదువు ప్రతి ఇంటికి వెలుగని గత ప్రభుత్వాలు "సాక్షర భారత్ "పేరుతో మహిళలకు చదువు చెప్పడాని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థినికి దృఢమైన సంకల్పం ఉంటే అన్ని రంగాల్లో రాణించవచ్చని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగం మహిళా అధ్యాపకులు కళాశాల అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టిన రత్నం

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చి 08:
జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం శాంతినగర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన రత్నం, మాట్లాడుతూ.. శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తామన్నారు అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సాదిస్తామన్నారు. ప్రతి ఒక్కరికి సాధ్యమైనంత వరకు న్యాయం చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటానని అంతేకాకుండా గుట్కా, పేకాట, ఇసుక, అక్రమ రవాణాలకు సంబంధించినటువంటి ఎట్టి పరిస్థితులలోను వదిలే ప్రసక్తే లేదు అన్నారు.

పదాలు తెలియని పెదవులకు అమృత వ్యాఖ్యం అమ్మ

ఆమె చల్లని ఒడిలో మొదలైంది ఈ జన్మ మహిళగా నీ త్యాగం ఎప్పటికీ మరవలేమమ్మా ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి08(ప్రజా జ్యోతి):
పదాలు తెలియని పెదవులకు అమృత వ్యాఖ్యం అమ్మ ...ఆమె చల్లని ఒడిలో మొదలైంది మన జన్మ అని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు.మహిళగా నీ త్యాగం ఎప్పటికీ మరవలేమమ్మా అని ఎమ్మెల్యే మేఘారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడు ప్రతి జీవికి అని సమయంలో అందుబాటులో ఉండలేనని అని ప్రాణులలో అద్భుతమైన అమ్మను సృష్టించి ఇచ్చాడన్నారు.ఆ అమ్మ ఒక అమృతనం వరమై పొందిన గొప్ప జన్మ ఆడజన్మ అని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.లోకంతో పాటు మనం అనుకుని ఈ రోజు ఆరోజు అని ఉత్సవాలు చేసుకోవడమేగాని, అసలు ప్రతిరోజూ,ప్రతి గడియ అమ్మ ప్రసాదించిన జీవితమే మనదని,సృష్టే అమే అయినప్పుడు ఇంక అంతా ఆమెదే అవుతుందని అని అన్నారు.అమ్మ ఎన్నో రూపాలలో మన ముందు నిత్యం కనిపిస్తున్నది అన్నారు.అమ్మ బిడ్డకు జన్మనిచ్చి,అక్కగా, చెల్లిగా ఒకరికి భార్యగా చేరి, ఆ ఇంటి కోడలిగా ఒదిగి, వదినగా బంధువుగా కీర్తి పొంది,స్నేహంతో ప్రేమలు పంచి,మరో అమ్మను కనే అమ్మ జన్మ ఎంత అద్భుతమని అది ఆడజన్మకే సాధ్యం అన్నారు.అన్నింటిలో తానేమీ తక్కువ కాదని నిరూపిస్తూ,వ్యవసాయం నుండి వ్యోమగామి వరకు, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయం,కళారంగాలకు వేదికగా మారి సమాజాన్ని చంటి పాపగా మార్చి లాలిస్తూ, పాలిస్తున్న..అమ్మలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.మహిళ మణులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ జడ్పిటిసి సభ్యులు

వనపర్తి ప్రతినిధి, మార్చి 08(ప్రజా జ్యోతి)
కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని శివారులో గల బ్రహ్మంగారి గుడి దగ్గర శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి

కళ్యాణంతో పాటు అన్నదాన కార్యక్రమం జరిగాయి.మాజీ జడ్పిటిసి సభ్యులు పొగాకు విశ్వేశ్వర్ ,10 వార్డు కౌన్సిలర్ ఎరుకలి తిరుపతయ్య,శ్రీ శ్రీ కురుమూర్తి దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యులు పెండెం శంకర్ యాదవ్ లు ఆలయ నిర్వాహకులు కుమ్మరి నాగరాజు,గ్రామ పెద్దలు వేముల జనార్దన్ రెడ్డి ట్రాక్టర్ జనార్దన్ రెడ్డి,వడ్ల ఆంజనేయ చారి గ్రామ ప్రజలు పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా బరిలో ఉంటా చెన్నారం బాలస్వామి

మిడ్జిల్ మార్చి 8 (ప్రజా జ్యోతి)
మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు బరిలో ఉంటానని బీ ఆర్ ఎస్ పార్టీ జడ్పిటిసి శశిరేఖ భర్త చెన్నారం బాలస్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశం లో మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బహుజనలకు కాకుండా అగ్రవర్ణాలకు సీటు కేటాయించడంపై వ్యతిరేకించి ఎమ్మెల్సీగా

బరిలో పోటీ చేసేందుకు ఈనెల 12వ తేదీన నామినేషన్ దాఖలు చేస్తానని అన్నారు అత్యధికంగా బీఆర్ఎస్ పార్టీకి జెడ్పిటిసి, ఎంపీటీసీల ఓటు బ్యాంకు వున్న కారణంగా మద్దతు కూడా కట్టుకొని తాను బరిలో నిలబడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జడ్పీటీసీలు ఎంపీటీసీలు తనకు మద్దతుగా ఉన్నారని బరిలో నిలిచి బహుజనుల సత్తా ఏమిటో చాటి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగన్ గౌడ్, వాడ్యాల అంజయ్య, సురేందర్, నర్సింహ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద శివాలయంలో పూజలు నిర్వహించిన ఎంపి మన్నెశ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ మార్చ్ 8 (ప్రజా జ్యోతి బ్యూరో)
మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి శివరాత్రి సందర్భంగా ప్రసిద్ధి చెందిన పెద్ద శివాలయం లో పూజ అర్చన చేసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు ప్రసాద వితరాణ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్ మరియు నాయకులు పాల్గొన్నారు.

జగతికి మూలం ఆడదే

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి08 (ప్రజాజ్యోతి): మహబూబాద్ జిల్లా మాదిగ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక మాదిగ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను శుక్రవారం హనుమంతరావు నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాదిగ మహిళ జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అమ్మవై, ఆలివై, లాలివై, పోరాట జ్వాలవై, ఆశయాల బాటవై, ఈసృష్టికి మూలమై, మానవుడి మనుగడకు ప్రాణమై, అన్నిట్ల సగభాగమై, ఆదేరువై, ఆధరణై, అనునిత్యం అండగా ఉంటున్న ఆడబిడ్డలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని, ఆధిపత్యం, అణిచివేతలు, ఆకలి, అవమానాలు, హత్యలు, అత్యాచారాలు, అసమానతలు, సామాజిక, లింగ వివక్షత లేని నూతన సమాజ నిర్మాణం కావాలని, సమానత్వం, సమాన అవకాశాలు, సాధికారతను సాధించేలా మహిళలు ముందుకు నడవాలని ఆకాంక్షిస్తూ మహిళా చైతన్యం, హక్కుల కోసం పోరాడిన ధీరవనిత క్లారాకి, చదువు మూలమైన తల్లి సావిత్రి భాయి పూలేకి, త్యాగానికి రూపమైన మాతా రమాభాయికి, సేవకు నిలువెత్తు చిహ్నమైన విశ్వమాత మదర్ థెరిస్సాకి, పోరాటానికి సింబల్ ఐనా చాకలి ఐల్లవ్వకి, రుద్రమ్మకి, ఝుల్కరి బాయి క్లోరికి, సామ్రాజ్యవాదంపై పోరాడిన మట్టిబిడ్డలు సమ్మక్క సారలమ్మకి, జాతి కోసం ప్రాణమిచ్చిన చైతన్యపు స్రవంతి భారతి మాదిగకు, ఇంకా ఎందరో, మరెందరో స్ఫూర్తికెరటాలైన వారందరికి సెల్యూట్ చేస్తున్నామన్నారు. ఈరంగం ఆ రంగమని కాదు, ఏ రంగమైన ఆఖరికి అంతరిక్షంలో కూడా వేగంగా దూసుకుపోతున్న వీరవనితలందరిని యాదిచేస్తూ.. మహిళల కష్టాలను, కన్నీళ్లను తుడిచిన ఉద్యమం, మహిళలపై జరుగుతున్న హత్యలు అత్యాచారాలపై పోరాటం చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టులను సాధించిన ఉద్యమం, మహిళల గొంతుకగా నిత్యం ధిక్కార స్వరం వినిపించిన ఉద్యమం మందకృష్ణన్న సారధ్యంలో నడిచే దండోరా ఉద్యమమని సగర్వంగా చాటుతూ ఆకాశంలో సగ భాగమైన మహిళలు అవకాశాల్లో, అన్నిట్లో ఉన్నతంగా ఎదగాలని కోరుతూ శ్రమలో పుట్టి, పెరుగుతున్న శ్రామిక నారీమనులందరికి ఎమ్మార్పీఎస్ పక్షాన మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయజేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో మాదిగ మహిళా జిల్లా అధికార ప్రతినిధి మంద సావిత్రి, మాదిగ నాయకురాలు ఇంటికాడ సునీత, మాదిగ మాదాసు రమణ, మాదిగ గుర్రాల ఘట్టమ్మ, మాదిగ లక్ష్మీ మాదిగ, తప్పెట్ల ఉపేంద్ర మాదిగ, ముత్యాల దుర్గమ్మ మాదిగ, బోడ సరోజన మాదిగ, కోట ఐలమ్మ మాదిగ, కృష్ణవేణి మాదిగ, కందుల యాకమ్మ మాదిగ తుడుం రూతు మాదిగ, కత్తుల వెంకటమ్మ మాదిగ, మాదాసు అనుష మాదిగ, దాసరి లక్ష్మి మాదిగ, దాసరి మనీ మాదిగ, కందుల ప్రవళిక మాదిగ, మాదాసి అనుశ్రీ, మాదిగ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతిలో మహిళలకు ఉన్నత స్థానం

* గొర్రె చిట్టిబాబు డీ.హెచ్.పీ కార్యనిర్వాహక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 08(ప్రజాజ్యోతి): భారతీయ సంస్కృతిలో మహిళలకు ఉన్న స్థానం గొప్పదని దళిత హిందూ పరిషత్ కార్య నిర్వాక్ గొర్రె చిట్టిబాబు అన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం దళిత హిందూ పరిషత్, సనాతన మహిళా శక్తి ఆధ్వర్యంలో స్థానిక హనుమంతుని గడ్డ అంబేద్కర్ భవన్ లో గర్భిణీలకు సామూహిక సీమంతం సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించి మహిళలకు నూతన వస్త్రాలు, పూలు, పండ్లు, పసుపు కుంకుమ లు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ ఎక్కడ స్త్రీ పూజింప బడుతుందో ఆ కుటుంభం, ఆ దేశం అన్ని రంగాలలో పురోగతి సాధిస్తుందని అన్నారు. సనాతన ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు మహిళలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుటుంబాల్లో మహిళలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని సమాజం అన్ని విధాల అభివృద్ధి అభివృద్ధి పథంలో సాగాలంటే మహిళల పాత్రే కీలకం అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు మహిళలంతా కృషి చేయాలని అన్నారు. స్త్రీల భాగస్వామ్యంతో అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తున్నామని మహిళలు ఆరోగ్యం పట్ల సరైన శ్రద్ధ వహించాలని అన్నారు. డీ.హెచ్.పీ జిల్లా కార్యదర్శి లింగంపల్లి సుగుణ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆధ్యాత్మిక చింతన, భక్తి భావం అలవర్చుకోవాలని, రామాయణం, మహాభారతం, పురాణాలు, పుణ్య పురుషుల చరిత్ర చదవడం, వినడం వల్ల వాటి ప్రభావం గర్భంలోని శిశువులపై ఉంటుందన్నారు. తల్లిదండ్రులను పూజించి, గురువులను గౌరవించే ఉత్తములకు జన్మనిచ్చి, ఉన్నతులను సమాజానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీ.హెచ్.పీ జిల్లా అధ్యక్షురాలు ఇరుకుల్ల లక్ష్మి, సనాతన మహిళా శక్తి అధ్యక్షురాలు కుక్కెముడి సాయిలమ్మ, ఉపాధ్యక్షురాలు, పుచ్చకాయల ఉదయమ్మ, వార్డు కౌన్సిలర్ అర్షిక, అంగన్వాడీ టీచర్లు నెమ్మది భారతి, ఉమావతి, నిమ్మల శిరీష, సరిత తదితరులు పాల్గొన్నారు.

మార్చి13 వతేదీ నుండి మరికొన్ని హాల్టింగ్‌లు

* మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత కృషితో తీరుతున్న ప్రయాణీకుల ఆశలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 08(ప్రజాజ్యోతి): పద్మావతి ఎక్స్ ప్రెస్ కు నెక్కొండ రైల్వే స్టేషన్ లో హల్టింగ్,నర్సాపూర్ - నాగర్ సోల్ ట్రైన్ కు మహబూబాబాద్, తడికలపూడి, బేతంపూడి రైల్వే స్టేష న్ లలో హల్టింగ్, ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ సికింద్రాబాద్ నగ్యా కుప లుమార్లు మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత వినతులు సమర్పిం చారు. ఆమె కృషితో హాల్టింగ్ లు మంజూరు అయ్యాయి. ప్రజల చిర కాలవాంచ నెరవేరిందిని. ఎంపీ కవితకు ప్రయాణికులు, ఆయా ప్రాం తాల ప్రజలు దన్యవాదాలు తెలిపారు.

గట్టు మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

టేకుమట్ల మార్చి 08 ప్రజాజ్యోతి న్యూస్ మండలంలోని బోర్నపల్లి గుట్టపై ఉన్న గట్టు మల్లన్న ను మహాశివరాత్రి సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులకు ఒగ్గు కళాకారులు స్వాగతం పలికారు మల్లన్న పట్నాలను కనులారా విందుగా చూసినందుకు మేము ఎంతో పుణ్యం చేసుకున్నామన్నారు ఈ గట్టు మల్లన్న జాతరను అభివృద్ధి చేస్తానని వారన్నారు. అలాగే వెలిశాల,రాఘవరెడ్డి పేట శివాలయాలను దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, మాదం కొమురయ్య,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండ శ్రీకాంత్,జిల్లా నాయకులు కత్తి సంపత్, వీరేశం, శాస్త్రాల కిరణ్ తోడేటి కుమార్, లింగంపల్లి కిరణ్ రావు, వంగ ప్రభాకర్, కుమారస్వామి గౌడ్ మొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలలో మారు మోగిన శివనామ స్మరణ

టేకుమట్ల మార్చి 08 ప్రజాజ్యోతి న్యూస్ మండలంలోని రాఘవరెడ్డి పేట, వెలిశాల, బోర్నపల్లి గట్టు మల్లన్న శివనామ స్మరణతో మారు మోగిన దేవాలయాలు శుక్రవారం శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణం కనులారా విందుగా చూసిన భక్తులు శివ అనుగ్రహం పొందాలని ఒక్క పొద్దులు ఉండి శివనామ స్మరణతో జాగరణ చేసి శివ కళ్యాణం గట్టు మల్లన్న ఒగ్గు కళాకారులతో పట్నాలు వేసి మల్లన్న కళ్యాణం చూసిన భక్తులు ఓం నమశ్శివాయ అంటూ నామస్మరణతో పులకించిపోయారు ఆలయ కమిటీ వాళ్లు భక్తులకు మంచినీటి సౌకర్యం విద్యుత్ దీపాలు అలంకరించి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించినారు.

గ్రేస్ హోమ్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

వెంకటాపురం మార్చి 8 (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో శుక్రవారం మహిళా దినోత్సవం సందర్భంగా పాత్ర పురం గ్రేస్ హోమ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కారం.రాధ, జడ్పిటిసి పాయం.రమణ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ప్రతి మహిళా ఆరోగ్యంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. నిరంతరం దృఢ సంకల్పంతో ధైర్యంగా అనుకున్నది సాధించాలని అన్నారు.మహిళలు అన్ని రంగాలలో పనిచేసేందుకు ముందుకు వచ్చి తమ వంతు పాత్ర పోషించినప్పుడు అభివృద్ధి చెందిన సమాజం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి తల్లి దండ్రులు తమ పిల్లల విషయంలో ఆడ,మగ అనే భేదం లేకుండా విద్యా,ఆహారం,ఆర్థిక రంగాలలో వారి సంతానాన్ని సమానంగా చూడాలని అన్నారు.అతివలు వారి అవసరాలకు ఇతరులపై ఆధారపడకుండా వినూత్న ఆలోచనలతో ఆర్థిక శక్తిగా ఎదగాలని సూచించారు.పిల్లలకు చిన్నతనం నుండే ఇతరులను గౌరవించడం నేర్పించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మహిళలు, గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వలస కూలీల వివరాలు అడిగి తెలుసుకున్న ఎస్సై

మైనర్లను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

వెంకటాపురం మార్చి 8 (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని గోదావరి పరివాహక ప్రాంతంలో చత్తీస్గడ్ రాష్ట్రం నుండి మిర్చి కోత పనుల నిమిత్తం వచ్చిన కూలీల వివరాలను శుక్రవారం స్థానిక ఎస్సై.అశోక్ వలస కూలీల ఆధార్ కార్డులను పరిశీలించి వారి గ్రామానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వెంకటాపురం మండల పరిధిలో ఉన్నటువంటి రైతులు వివిధ రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకు వచ్చినవారి వివరాలను తప్పనిసరిగా పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని అన్నారు. కూలీలతో నిషేధిత మావోయిస్టు పార్టీకి సంబంధించిన వ్యక్తులు తలదాచుకునే అవకాశం ఉందని,వచ్చిన కూలీల మీద ఎలాంటి అనుమానం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియపరచాలని అన్నారు.త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించడానికి మండల ప్రజల సహకారం తప్పనిసరిగా అవసరమని అన్నారు.నిషేధిత మావోయిస్టు పార్టీకి సంబంధించిన వారికి ఎవరైనా ఏరకమైన సహకారం అందించినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని,వెంకటాపురం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు సంచరించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని,వారిపై భౌతిక దాడులకు పాల్పడకూడదని అన్నారు.అలాంటి వారిపై మాకు మాకు తెలియపరచినట్లయితే పూర్తిగా విచారణ అనంతరం చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.అదేవిధంగా 18 సంవత్సరాలు నిండని వారిని ఎవరైనా మిర్చి కోత కూలీలుగా ఉపయోగించుకున్నట్లయితే అలాంటి రైతుల పైన కేసులు నమోదు చేస్తామని అన్నారు. 18 సంవత్సరాల నిండని వారికి ద్విచక్ర వాహనాలను ఇవ్వకూడదని ఒకవేళ వాహనాలు ఇచ్చినట్లయితే డ్రైవింగ్ చేసిన వారిపైన పిల్లల తల్లిదండ్రుల పైన చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని, మండల పరిధిలోని ఎక్కడైనా గుడుంబా అమ్మకం గానీ, కోడిపందాలు, పేకాటలు ఎక్కడ నిర్వహించినా మండల ప్రజలు తప్పనిసరిగా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వెంకటాపురం పోలీసుల ఫోన్ నెంబర్స్ ఇవ్వడం జరిగింది 8712670098,8712670099 ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులను ఎత్తివేయాలి

సంగెం, మార్చి 8,(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో ఇచ్చిన వాగ్దానంలో భాగంగా గ్రామీణ ప్రాంత గ్రామాలలో బెల్ట్ షాపులు ఎత్తివేయాలని మండలంలోని కుంటపల్లి గ్రామంలో అఖిలాభారత మహిళా సమైక్య ఎంసిపిఐ పార్టీ అనుబంధమైన మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళ మనలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం కామ్రేడ్ సునీత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత మహిళా సమాఖ్య ఏఐఎఫ్ డి డబ్ల్యూ మండల అధ్యక్షురాలు కామ్రేడ్ రేణుక హాజరై మాట్లాడుతూ ఒక్కొక్క గ్రామాల్లో సుమారు 5 నుంచి 6 బెల్ట్ షాపులు అలాగే కొద్ది జనాభా ఎక్కువ ఉన్న గ్రామాల్లో 10 బెల్ట్ షాపులు దాకా నడుస్తున్న సందర్భంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాల వల్ల గ్రామీణ ప్రాంత యువకులు మద్యానికి బానిస అవుతున్నారు. అలాగే గ్రామాలలో ప్రశాంతమైన వాతావరణ లేకుండా ఈ మద్యం మహమ్మారి విచ్చలవిడిగా నడపడం వల్ల ప్రశాంతంగా ఉండవలసిన పల్లెలు అశాంతికి గురవుతున్నాయని అన్నారు. మత్తుల పరి యువకులు చిన్నచిన్న కారణాలతో గొడవలు సృష్టించుకుని చిలికి చిలికి గాలి వానల మారి, శాంతి భద్రతలకు విగాథం కలిగే విధంగా ప్రశాంతంగా జీవిస్తున్న గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈ మద్యం మహమ్మారి బెల్ట్ షాపుల రూపంలో కొరివిరాని కొయ్యగా తయారైందని కాబట్టి మద్యం మహమ్మారి వల్ల గ్రామీణ ప్రాంతాల్లో మానవ సంబంధాలు దెబ్బతింటున్నాయని అన్నారు. ప్రభుత్వం స్పందించి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారికి గట్టిగా ఆదేశాలు ఇచ్చి సాధ్యమైనంత త్వరలో మేనిఫెస్టో ఇచ్చిన మాటకు కట్టుబడి మద్యం షాపులు పూర్తిగా ఎత్తివేస్తే గ్రామాల్లో ప్రశాంతికి చోటు లేకుండా శాంతి భద్రతలకు విగతం కలగకుండా దోహదపడతాయని అన్నారు. ఈ ప్రభుత్వం తక్షణమే మద్యం షాపులు ఎత్తివేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో బెల్ట్ షాపులు లేకుండా ఏర్పాటు చేయాలి. లేనిపక్షంలో గ్రామ గ్రామాల మహిళా సంఘాలను కలుపుకొని ఉద్యమానికి పూనుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎండి ఇస్మాయిల్, రైతు సంఘం నాయకులు మండల నాయకులు గోనే రామచందర్, రౌతు శ్రీను, యువజన సంఘం నాయకులు అశోకు, రాగి రవి, సాంబయ్య, వెంకన్న, వీరమల్లు తదితరులు పాల్గొన్నారు

అన్నదాన కార్యక్రమము,మహిళ దినోత్సవం

రఘునాథపల్లి, మార్చి 8 (ప్రజాజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథ్ పల్లి చార్టర్ అధ్యక్షుడు లయన్ మర్కాల యాదిరెడ్డి గారి జన్మదినం సందర్భంగా జనగామ లోని మాతా శిశు సంక్షేమ ఆరోగ్య కేంద్రం లో కార్యక్రమం ద్వార అన్నదానం చేసి సుమారు 200మందికి అన్నదానం చేయడం జరిగింది. అలాగే ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రఘునాథపల్లి గ్రామ పంచాయతీ మహిళా పారిశుద్ధ్య కార్మికులను,సిబ్బంది ని సత్కరించి శుభా కాంక్షలు తెలియజేశారు. అలాగే ప్రతి సంవత్సరం విజన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శివరాత్రి క్రికెట్ పోటీలకు గాను విజేత లకు అందెవేసే నగదు పారితోషికం రూపాయలు 15000/- లను యాదిరెడ్డి గారి బావగారు స్వర్గీయ మినుముల యాదవరెడ్డి గారి స్మారకార్థం అందచేయటం జరిగింది. ఈవిధంగా పలు సేవా కార్యక్రమాలను లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ వారు నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కార్యక్రమ చైర్మన్ లయన్ మర్కాల యాదిరెడ్డి, క్లబ్ అధ్యక్షులు శంకర్ రెడ్డి,పూర్వ జోన్ చైర్మన్ గండ్ర శ్రీకాంత్, పూర్వ అధ్యక్షులు ఉపేందర్ గుప్త, లక్ష్మణ్,అనిల్ కుమార్,తాటి రవికుమార్,కృష్ణ కుమార్, రహీమ్, ముదిరాజ్,అశోక్, రాజు, ప్రవీణ్, నవీన్, కడారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన వైస్ ఎంపీపీ

వెంకటాపురం మార్చి 8 (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా వెంకటాపురం మండలానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులనుండి మంజూరైన ఒక కోటి ముప్పై లక్షల రూపాయలు అభివృద్ధి పనుల నుండి పాత్ర పురం పంచాయతీ గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి బొగ్గుల.సత్యం ఇంటి వరకు పదిహేను లక్షల రూపాయల అంచనతో సిసి రోడ్డు పనులకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాలసాని. మధు,మాచర్ల.బిక్షపతి, భాస్కర్,బొగ్గుల.బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శివ నామస్మరణతో మార్మోగిన శివాలయాలు

శాయంపేట మార్చి 8 ప్రజా జ్యోతి : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలలో శివనామస్మరణతో మారు మ్రోగాయి. మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయాలలో, శ్రీ మత్స్యగిరి స్వామి దేవస్థానంలో, పెద్దకోడపాక రాజరాజేశ్వర ఆలయంలో, తహరాపూర్ లోని శ్రీరామ దేవస్థానంలో శివరాత్రి పర్వదినాన్ని పుర స్కరించుకొని శుక్రవారం ఉదయం ఐదు గంటల నుండి రుద్రాభిషేకం, పంచామృత అభిషేకాలు, అర్చనలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మార్త రాజకుమార్, ఆరుట్ల కృష్ణమాచార్యులు, తాటిపాముల అనుదీప్ శర్మ వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి 8 గంటలకు శివపార్వతుల కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లు బాసాని సూర్యప్రకాష్, సామల బిక్షపతి, భక్తులు పాల్గొన్నారు.

ఉచిత మినరల్ వాటర్ పంపిణీ

వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి): ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత తొమ్మిది సంవత్సరాల నుండి రామప్పలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా కీర్తి శేషులు గంగిశెట్టి సరస్వతి జ్ఞాపకార్థం గంగిశెట్టి సత్యనారాయణ ఐరన్ & సిమెంట్ మర్చంట్ వారి సహకారంతో గత తొమ్మిది సంవత్సరాల నుండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా భక్తులకు ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది. రామప్ప దేవాలయంలో ఈరోజు ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు రామప్ప ఆలయ ఈఓ బిల్లా శ్రీనివాస్ ముఖ్య అతిథులు హాజరై ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గంగిశెట్టి సత్యనారాయణ ఐరన్ మర్చంట్ సహకారంతో గత తొమ్మిది సంవత్సరాల నుండి ఈ కార్యక్రమం చేపడుతున్న లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. శివరాత్రి రామప్పకు వచ్చే భక్తులకు ఈ ఉచిత మినరల్ వాటర్ పంపిణీ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ములుగుల యన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ పూజారి రఘు,సెక్రటరీ చుంచు రమేష్,పిజడ్ సీ సానికొమ్ము రవీందర్ రెడ్డి, లయన్ ముక్కు సుబ్బారెడ్డి, మార్క సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

యువతను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి - యువత అన్ని రంగాలలో రాణించాలి

దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి: యువతను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది అని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి

పట్టణంలోని హైదరాబాద్ రోడ్డుకు నూతనంగా ఏర్పాటు చేసిన ఎం.స్. డిజిటల్ ఫోటో స్టూడియోను ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు స్వయం శక్తితో ఎదగాలని తెలిపారు. యువత అన్ని రంగాలలో రాణించాలి అని, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. యువకులకు ప్రభుత్వం త్వరలోనే ఎస్.సి, ఎస్.టి, బి.సి కార్పొరేషన్ ద్వార రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ చైర్మన్ దూదిపాల వేణుధార్ రెడ్డి, టీపీసీసీ నాయకులు సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ.వి. రెడ్డి, నీలం శ్రీను, మాజీ ఎంపీటీసీ లాలూ నాయక్, బొడిగా శంకర్, మాజీ సర్పంచ్ రవి నాయక్, కోట్ల జగదీష్, రాజేందర్ రెడ్డి, సురేష్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి పథకాలకు ప్రభుత్వ సహకారం

- వాటర్ ప్లాంట్ లో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి
- నాణ్యత ప్రమాణాలతో వాటర్ ప్లాంట్ నిర్వహించాలి

కోదాడ టౌన్ మార్చి 8 (ప్రజా జ్యోతి) స్వయం ఉపాధి పథకాలకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని రామిరెడ్డి పాలెం రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన దేవ స్మిత హైడ్ర వాటర్

ప్లాంట్ ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. వాటర్ ప్లాంట్ లో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. స్వచ్ఛమైన నీటిని సరఫరా చేసి వాటర్ ప్లాంట్ కు పేరు తేవాలన్నారు .మరో ముఖ్యఅతిథి డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో వాటర్ ప్లాంట్ నిర్వహించాలన్నారు. వ్యాపార ధోరణితో కాక సేవా దృక్పథంతో ప్రజల ఆరోగ్యాలకు నష్టం కలగకుండా మంచినీటిని అందించాలన్నారు. ఈ సందర్భంగా అతిథులను ప్లాంట్ యజమానులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ , ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, ప్లాంట్ యజమానులు సందేశి శ్రీనివాసరాజు శ్రావణి,సరికొండ కిరణ్ రాజు హిమబిందు, విలాసకవి రామరాజు, సరికొండ శ్రీనివాస్ రాజు, విలాస కవి నరసరాజు, విలాసకవి రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు విభాగం రాష్ట్ర నాయకులు షేక్ రఫీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

కోదాడ టౌన్ మార్చి 8 (ప్రజా జ్యోతి) కోదాడ,కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు షేక్ రఫీ ఆధ్వర్యంలో పట్టణంలోని లక్ష్మీపురం కాలనీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ రఫీ మహిళలకు అరటి పండ్లు పంపిణీ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం అభివృద్ధి జరుగుతుందని,మహిళా ప్రజాప్రతినిధిగా ఉంటూ కోదాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వంలో కోదాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధిని సాధిస్తూ ముందుకు వెళుతుందని అన్నారు. మహిళలు దేనిలోనూ తీసుపోరు అనే విధంగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజానాయకురాలుగా పేరు గడించిన పద్మావతి రెడ్డి నాయకత్వంలో తాను పనిచేస్తున్నందుకు ఎంతో ఆనందదాయకంగా ఉందని రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావు సహకారంతో నిరుపేద మహిళలకు తనవంతు చేయూతనిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాహినా,లలిత,బేబీ,అనసూర్య,రుక్సాన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలి- సిపిఎం

నిడమనూరు,మార్చి08(ప్రజాజ్యోతి): ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరు కోటేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కమిటీ ఆధ్వర్యంలో బృందంగా వెళ్లి మండలంలోని ఆయకట్టు, నాన్ ఆయకట్టు ప్రాంతాల్లో వర్షాలు లేక,బోర్లు బావుల కింద రైతులు సాగు చేస్తున్న వరి పొలాలను సందర్శించారు .అనంతరం మాట్లాడుతు వరి పొలాలు పొట్ట దశలో, కంకి దశలో ఉన్నాయని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల చేయకపోవడం వల్లన వాగులు, వంకలు, బోర్లు బావులు పూర్తిగా అడుగంటిపోయాయి. వేసిన పంటలు కూడా పూర్తి ఎండిపోతున్నాయని తెలిపారు. రైతులు ఇప్పటికే ఎకరాకు రూ.25 వేలు చొప్పున పెట్టుబడులు పెట్టి పూర్తిగా నష్టపోయారన్నారు. కళ్ళముందే నీరు లేక పరిపొలాలు ఎండిపోతుంటే ఆవేదన చెందుతున్నారు. గత్యంతరం లేక పశువులను మేపుతున్నారని తెలిపారు. బోర్లు పూర్తిగా అడుగంటి పోయాయి. మండలంలో తాగునీటి ఎద్దడి ఏర్పడిందని, వాగులలో నీరు లేక మూగజీవాలు అల్లాడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎడమ కాలువ ద్వారా నీటిని

విడుదల చేసి కుంటలు, చెరువులు నింపాలన్నారు. తద్వారా భూగర్భ జలాలు పెరిగి మంచినీటి కొరత నుండి అరికట్టి ప్రజలను కాపాడాలని కోరారు. బోర్లు ఎండిపోయి బత్తాయి ,నిమ్మ, పండ్ల తోటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం కరువు నివారణ చర్యలకు వ్యవసాయ ఉన్నతాధికారులతో పరువు పర్యటనలు, సర్వేలు నిర్వహించి ఎండిపోయిన పంట పొలాలను రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఆకారపు నరేష్, మలికంటి చంద్రశేఖర్,కుంచెం శేఖర్, కోదండ చరణ్ రాజు,తోటపల్లి బాల నారాయణ,వింజమూరు పుల్లయ్య, వింజమూరు శివ,తదితరులు, పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న తుంగతుర్తి

- శివాలయాలకు పోటెత్తిన భక్తులు
- మండల వ్యాప్తంగా శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలు
- తుంగతుర్తి, వెంపటి లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మందుల

తుంగతుర్తి మార్చి 08 (ప్రజా జ్యోతి) మహాశివరాత్రి ని పురస్కరించుకొని తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. శివాలయాలకు భక్తులు పోటెత్తడంతో శివనామస్మరణతో ఆలయాలు పరిసర ప్రాంతాలు మారుమోగుతూ మహాశివరాత్రి ఉత్సవ శోభతో కళకళలాడాయి. తెల్లవారుజాము నుంచి ఆలయాల వద్ద భక్తుల రద్దీ పెరిగింది. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, నియోజకవర్గ కేంద్రంలోని పురాతన శివాలయం తో పాటు వెంపటి లోని శివాలయంలో ఆలయ అర్చకులు ఎర్ర హరికృష్ణ,కాటూరి రామాచార్యులు,శేషు శర్మ, సోమేష్ ఆధ్వర్యంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహాశివరాత్రి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో పాడి పంటలతో

దినదినం అభివృద్ధి చెంది ప్రజలు ఆర్థికంగా ఎదగాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు చెప్పారు. అనంతరం తుంగతుర్తి లో త్వరలో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనుల గురించి మాజీ సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్ రావు ను అడిగి తెలుసుకున్నారు. వ్యాపారస్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఓరుగంటి సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి, అజయ్ కుమార్ పులిపంపుల సైదులు గౌడ్, కొండ రాజు, మాచర్ల అనిల్ ,రాంబాబు యాదవ్, గంగరాజు యాదవ్ ,వీర బోయిన శ్రీశైలం యాదవ్, ఓరుగంటి శ్రీనివాస్, సగ్గం నరసయ్య,దాయం సంజీవరెడ్డి, సూదగాని రాజయ్య దంపతులు, కూరపాటి రవీందర్, సొసైటీ డైరెక్టర్ యాకయ్య,గుండగాని అంజయ్య, వెంకన్న, అబ్బ గాని ఎల్లయ్య,మాదరబోయిన రవి, మూరగుండ్ల వీరయ్య, పులుగుజ్జ నరసయ్య తోపాటు భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

పాల్గొన్న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

పానగల్ పచ్చల సోమేశ్వరాలయం లో ప్రత్యేక పూజలు

నల్లగొండ మార్చి 08(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా మహేశ్వరుడు దీవించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంత్రి నల్గొండ జిల్లా ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం అయన నల్గొండ పట్టణం లోని పానగల్ పచ్చల సోమేశ్వరాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించేందుకు వచ్చిన రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఆలయ చైర్మన్, ప్రధాన అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఆలయంలో అభిషేకం తో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు మంత్రికి వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలోనే ఆధ్యాత్మికపరంగా, ఆర్కియాలజీ పరంగా ప్రత్యేకమైన దేవాలయాలు నల్గొండలోని పచ్చల సోమేశ్వరాలయం చాయా సోమేశ్వరాలయాలు విలసిల్లుతున్నాయన్నారు. ఛాయా సోమేశ్వరాలయాన్ని దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ఆర్కేయాలజీ నిపుణులు వచ్చి పరిశీలించారన్నారు. ఇంతటి మహత్యం కలిగిన ఈ ఆలయాలలో పూజలు జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు. వచ్చే సంవత్సరం శివరాత్రి నాటికి ఈ ఆలయాలన్ని మరింత అభివృద్ధి చేస్తామని, శివరాత్రి పర్వదినం రోజునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సైతం రావడం చాలా సంతోషమని

తెలిపారు. సమాజంలోని మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి అభివృద్ధి చెందాలని,తమది మహిళల సంక్షేమం కోరే ప్రభుత్వమని, ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించామని, మహిళలు ఉచిత బస్సులో ప్రయాణించి ఆలయాలను సందర్శించుకోవడం చాలా సంతోషం కలిగిస్తున్నదని అన్నారు. ఇప్పటికే మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. త్వరలోనే భద్రాద్రి రామయ్య పాదాల దగ్గర మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబోతున్నామని, ప్రతి మహిళకు, మహిళా సంఘాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. మంత్రి తోపాటు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఆలయ చైర్మన్ సూర మహేష్, స్థానిక కౌన్సిలర్ ఆలకుంట్ల రాజేశ్వరి మోహన్ బాబు, పలువురు కౌన్సిలర్లు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

326 కోట్ల తో పట్టణ అభివృద్ధి పనులు

700 కోట్ల రూపాయల వ్యయంతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి వచ్చే నెలలోనే టెండర్లు

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్లగొండ మార్చి 08(ప్రజాజ్యోతి): నల్లగొండ పట్టణంలో 326 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం అయన మహాశివరాత్రి సందర్భంగా నల్గొండ సమీపంలోని ఛాయా సోమేశ్వరాలయం, పచ్చల సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నల్గొండ పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హౌసింగ్ బోర్డు వెనక పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని తెలిపారు. నల్గొండ పట్టణంలో 326 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, నల్గొండ చుట్టూ 700 కోట్ల రూపాయల వ్యయంతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి వచ్చే నెలలోనే టెండర్లు పిలువనున్నట్లు వెల్లడించారు. ముషంపల్లి డబల్ రోడ్డు కు 100 కోట్ల రూపాయలు ఇప్పటికే కేటాయించామని, యువతకు ఉపాధి కల్పనలో భాగంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీలో 6000 మంది విద్యార్థులతో జాబ్ మేళ నిర్వహించామన్నారు. రాబోయే రెండు నెలల్లో మరొక జాబ్ మేళా నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ని ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఎస్ ఎల్ బి సి కాల్వ లైనింగ్ పనులను చేస్తున్నామని, సొరంగ మార్గం పనులు పూర్తి చేయడాని నిధులను మంజూరు. చేయించామని, త్వరలోనే ఆ పనులు చేపట్టబోతున్నట్లు మంత్రి తెలిపారు. నల్గొండ పట్టణంలోని ప్రతిక్ రెడ్డి జూనియర్ కళాశాల వద్ద జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిరుపేదలకు సబ్సిడీ భోజన పథకం అన్నపూర్ణ క్యాంటీన్లను ప్రారంభించారు. హరే కృష్ణ మూమెంట్ ఫౌండేషన్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిరుపేదల కు సబ్సిడీ భోజన పథకాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి: మహా శివరాత్రి సందర్భంగా కొండ మల్లేపల్లి పట్టణంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం శివలింగాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ

సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని, ప్రతిఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ చైర్మన్ దూదిపాల వేణుధార్ రెడ్డి, టీపీసీసీ నాయకులు సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమాన్ రెడ్డి, కొండ మల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, బొడిగా శంకర్, కోట్ల జగదీష్, కందుల వెంకట్ రెడ్డి, బోడ అశోక్, గణేష్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరుని ఆశీస్సులతో ఆనందంగా ఉండాలి

- శివరాత్రి ఉత్సవాల్లో కుందూరు సుమతి

హాలియా,మార్చి8 (ప్రజా జ్యోతి) : నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా మహేశ్వరుడు దీవించాలని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సతీమణి సుమతి అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం

అనుముల మండల పరిధిలోని పేరూరు శ్రీ స్వయంభు సోమేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించేందుకు విచ్చేసిన కుందూరు సుమతికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హాలియా టైం స్కూల్ వారి ఆధ్వర్యంలో దేవాలయానికి విచ్చేసిన భక్తులకు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, దేవస్థానం చైర్మన్ రిక్కల కొండారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ గౌని సుధారాణి,రిక్కల పెద్ద వెంకటరెడ్డి, రిక్కల కరుణాకర్ రెడ్డి,మంద నర్సిరెడ్డి,మంద నరేందర్ రెడ్డి,పసుల రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు రామలింగయ్య,శోభన్ బాబు,శ్రీను,కొండల్,తదితరులు ఉన్నారు.

ఏలేశ్వరం కొండకి పాటెత్తిన భక్తులు...

నిడమానూరు,మార్చి 08(ప్రజాజ్యోతి): ఎటుచూసినా పచ్చని కొండల మధ్యలో పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ ప్రవాహం.. నదీ జలాల మీదుగా తేలివచ్చే చల్లని పిల్లగాలులు%శా% నిశ్శబ్ద ప్రకృతిలో నాగార్జునసాగర్‌లో పర్యాటక శాఖ ప్రత్యేక లాంచీలు ప్రయాణంలో ఎన్నో మధురానుభూతుల సమ్మేళనం, చుట్టూ దట్టమైన నల్లమల అడవులు, పక్షుల కిలకిలరావాలు, నిశ్శబ్ద ప్రకృతిలో ఆకాశాన్ని అందుకోవాలనుకునే ఎత్తైన పచ్చని కొండలన్నీ, నీలి జలాల్లో తన అందాన్ని చూసుకునే నీలాకాశాన్ని, ఆ పచ్చని కొండల్ని తెల్లని మేఘాలని ప్రతిబింబిస్తూ నిశ్చలంగా కదులుతున్న కృష్ణమ్మ సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ ప్రయాణం చేయవచ్చు. మధ్యలో చుట్టూ దట్టమైన వనం.. కనువిందు చేసే పచ్చదనం, చూడముచ్చటైన జలపాతం.. ప్రకృతి అందాల నడుమ నల్లమల అటవీ ప్రాంతంలో శివయ్య దర్శనం భక్తులకు కొత్త అనుభూతిని కలిగిస్తుంది. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని నాగార్జునసాగర్ జలాశయం మధ్యలో ఉన్న ఏలేశ్వరం కొండకు పర్యాటక శాఖ శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేక లాంచీలు శివుడు కొలువైన ద్వీపం ఏలేశ్వరం కొండకు లాంచీలు నడిపారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నాగార్జునసాగర్ పరిధిలో కృష్ణానదీ జలాశయం మధ్యలో ఉన్న ఏలేశ్వరం కొండకు భక్తులు పోటెత్తారు. ప్రతి ఏటా మహాశివరాత్రి ఒక్కరోజు మాత్రమే ఏలేశ్వరం గట్టుకు లాంచీలు నడుపుతారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నాగార్జునసాగర్ పరిధిలో కృష్ణానదీ జలాశయం మధ్యలో ఉన్న ఏలేశ్వరం కొండకు భక్తులు పోటెత్తారు. ప్రతి ఏటా మహాశివరాత్రి ఒక్కరోజు మాత్రమే ఏలేశ్వరం గట్టుకు లాంచీలు నడుపుతారు. దీంతో తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు, పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఏలేశ్వరం గట్టుకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం లాంచీ స్టేషన్ వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాగర్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో లాంచీ స్టేషన్ వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. లాంచీ స్టేషన్ వద్ద సాగర్ పోలీసులు, ఏలేశ్వరం గట్టు వద్ద దేవరకొండ పోలీసుల ఆధ్వర్యంలో భద్రతా చర్యలు చేపట్టారు.

శివనామస్మరణంతో మారుమోగిన శివాలయాలు

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 08 : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాలలోని శివాలయాలలో శివనామస్మరణంతో మారిమోగాయి. శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నుండి భక్తులు శివాలయాలకు భారీ ఎత్తున తరలివెళ్లి అభిషేకాలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పరమేశ్వరుడికి మాఘమాసంలో వచ్చే శివరాత్రి రోజున లింగోద్భవ జరగడంతో శివరాత్రిని ఘనంగా నిర్వహిస్తారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలను చేపడుతూ, జాగరణ చేసేందుకు ఆలయాల వద్ద భక్తుల సౌకర్యార్థం తాగునీటి వసతి పండ్ల పంపిణీ కార్యక్రమాలను కూడా ఏర్పాట్లను చేపట్టారు. ఉపవాస దీక్షను పురస్కరించుకొని తర్వాత మరుసటి రోజు ఆలయాల వద్ద అన్న ప్రసాదన్న కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారు.

ఇందిరమ్మ రాజ్యంతోనే మహిళల అభివృద్ధి సాధ్యం

రుద్రూర్, మార్చ్ 8 (ప్రజా జ్యోతి) : ఇందిరమ్మ రాజ్యంతోనే మహిళల అభివృద్ధి సాధ్యమని గ్రామ మహిళలు అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ గారి సూచన మేరకు గ్రామ అధ్యక్షుడు దత్తు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలను శాలువాతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కొరకు చేపడుతున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంతోనే మహిళల అభివృద్ధి సాధ్యమని అన్నారు. మహిళా లోకమంతా కాంగ్రెస్ ప్రభుత్వం వెంట ఉండి తోడ్పాటు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, నిజామాబాద్ జిల్లా ఓబీసీ సెల్ కార్యదర్శి పట్ల సురేష్, చిక్కడపల్లి గ్రామ అధ్యక్షుడు దువ్వ రవి, భూమన్న, సుదర్శన్ గౌడ్, శ్రావణ్, కృష్ణ , కూర్మాజిసాయిలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మేనిఫెస్టో కోసం ప్రజాభిప్రాయ సేకరణ

బాన్సువాడ: ప్రజా జ్యోతి: మార్చ్ 8 వికసిత్ భారత్‌లో భాగంగా బీర్కూర్ మండలం కేంద్రంలో కామప్పచౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రచార రథం ను ఏర్పాటు చేసి నియోజకవర్గం బిజెపి మేనిఫెస్టో కోసం ప్రజా అభిప్రాయ సేకరణ నిర్వహించడం జరిగింది. ప్రధాని మోడీ దేశంలో ఇప్పటి వరకు చేసిన అనేక సంక్షేమ పథకాలు ఎల్ఈడి ప్రచార రథం ద్వారా వివరించడం కోసం రథం ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఇక్కడి ప్రజల అవసరాలను గుర్తించి వాటిని మేనిఫెస్టో పెట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బీర్కూర్ బిజెపి మండల అధ్యక్షులు నాగేళ్ల. సాయి కిరణ్, బిజెపి నాయకులు పోచుగోండ, రవి, సాయిబాబా కార్యకర్తలు శంకర్, సంపత్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన స్వప్నలోక్ కాలనీ వాసులు

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి, మార్చ్ 08, కామారెడ్డి పట్టణం దేవునిపల్లిలోని స్వప్నలోక్ అసోసియేషన్ కాలనీవాసులు శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వప్నలోక్ కాలనీలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని, కాలనీ అభివృద్ధి కొరకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వప్నలోక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడకల గోవర్ధన్, ఉపాధ్యక్షుడు పసులాది రాజు, కార్యదర్శి మాలావత్ దశరథ్, కోశాధికారి వజీర్ మారుతీ రావు కార్యవర్గ సభ్యులు నీలం రమేష్, సర్దార్ రెడ్డి, మొఖద్దం స్వామి, సత్యనారాయణ, డాక్టర్ పల్స హరీష్ గౌడ్, వెంకటేశ్వర శర్మ, హర్ష తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చ్ 8. మండలంలో గజ్జనాయక్ తాండ చౌరస్తా లో నివసిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదరి భూమయ్యా భార్య మాదరి శాతవ్వ గతకొంత కాలం అనరోగ్యం తో బాధపడుతూ శుక్రవారం స్వర్గస్తులు అయ్యారు విషయం తెలుసు కున్న మహమ్మద్ షబ్బీర్ అలీ కాంగ్రెస్ నాయకులను వారి యొక్క ఇంటికి పంపి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నౌసిలాల్ నాయక్, సీనియర్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్, మండల కోఆర్డినేటర్ రవి నాయక్, గ్రామ అధ్యక్షులు బన్సీలాల్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పూల రాజు, గ్రామ యూత్ ప్రెసిడెంట్ గుడ్ల నరేష్, కాకుల గుట్ట తండా తండా గ్రామ యూత్ ప్రెసిడెంట్ రవీందర్ నాయక్,నరేష్ మాధవ్, లక్ష్మణ్ నాయక్ చేరుకున్నారు..

సీసీరోడ్డు మంజూరు చేసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 8. మండలంలోని కాకులగుట్ట తాండ గ్రామపంచాయతీలో 10 లక్షల సిసి రోడ్డు మంజూరు చేసిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మలోత్ నౌసిలాల్ నాయక్ మాట్లాడుతూ కాకులగుట్ట తండాకు 10 లక్షల సిసి రోడ్ కేటాయించినందుకు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి కాకులగుట్ట గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎంపీ ఎలక్షన్లో కాకుల గుట్ట తండా నుండి భారీ మెజార్టీ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్,కాకుల గుట్ట తండా అధ్యక్షుడు గుగులోత్ తిరుపతి నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ నాయక్, మండల కోఆర్డినేటర్ రవి నాయక్, గజ్యా నాయక్ తండా అధ్యక్షుడు బన్సీలాల్ నాయక్, ప్రవీణ్ మోహన్ రాములు జంలి బాయి ఆదావ్వ భాయ్ భులి బాయి తదితరులు పాల్గొన్నారు,

పీఎం మోడీకి ధన్యవాదాలు తెలిపిన హన్మండ్లు

బాన్సువాడ: ప్రజా జ్యోతి: మార్చ్ 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించినందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు .ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద అందించే సిలిండర్ల యొక్క సబ్సిడీని పొడిగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం ఈ నిర్ణయం వలన దేశంలో 10 కోట్ల 27 లక్షల ఉజ్వల గ్యాస్ కలెక్షన్లకు సంవత్సరానికి 12 సిలిండర్ల చొప్పున ప్రతి సిలిండర్ కి 300 రూపాయల చొప్పున సబ్సిడీని కొనసాగిస్తూ సంవత్సరం పాటు నిర్ణయం తీసుకోవడం జరిగింది .దీని వలన ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ సిలిండర్లు కేవలం 655రూపాయలకే లభిస్తాయి .ఈ పథకానికి 12 వేల కోట్లు కేటాయించడం జరిగింది . అదేవిధంగా జనరల్ కలెక్షన్ సిలిండర్లు కూడా వంద రూపాయల ధరను తగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం పట్ల యావత్ మహిళా లోకం సంతోషం వ్యక్తం చేస్తున్నది . భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మద్దతుగా ఉంటామని మహిళా లోకం తెలియజేస్తుంది. మహిళా సాధికారిత, ఆర్థిక ఆర్థిక స్వలంబన కొరకుఈ నిర్ణయం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్నారు అని అన్నారు.

అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

– శివనామస్మరణంతో మారుమోగిన ఆలయం
– భక్తులతో కిటకిటలాడిన నీలకంఠేశ్వర ఆలయం – భారీగా తరలివచ్చిన భక్తులు

ఎల్లారెడ్డి మార్చి 8 (ప్రజా జ్యోతి) మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డి పట్టణంలోని శ్రీ నీలకంఠేశ్వర ఆలయంలో వైభవంగా శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు నీలకంఠేశ్వర ఆలయానికి తెల్లవారుజముల నుంచి చేరుకొని ప్రత్యేక అభిషేకాల శివుని యొక్క తీర్థ ప్రసాదాలు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేకంగా శివుని యొక్క శివలింగాన్ని దర్శించుకుని తమ కోరిక కోరికలను నెరవేర్చాలని వేడుకున్నారు. అనంతరం స్థానిక మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ దంపతులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. 200 సంవత్సరాల చరిత్ర గల మహాశివరాత్రి పరమ పవిత్ర దినంగా భావించి పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు విలాదిగా తరలివచ్చారు. శివపార్వతుల కళ్యాణము ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. శివరాత్రి వేడుక ప్రత్యేకంగా నిలవడంతో భక్తులు శివుని యొక్క ప్రతిరూపాన్ని శివలింగాన్ని దర్శించుకుని తమ కోరికల్ని నెరవేర్చాలని తమ కుటుంబాలను ఆదుకోవాలని పాడి పంటలతో పిల్లపాపలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భక్తులు వేలాదిగా నీలకంఠేశ్వర ఆలయానికి తరలివచ్చి పార్వతీ పరమేశుని యొక్క ఆశీర్వాదాలు అనుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు పండ్ల పంపిణీ చేశారు. భక్తులకు ఎలాంటి ఆ సౌకర్యాలు దళిత కుండా ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆలయ పూజరులు పెద్ద సంగప్ప, నడిపి సంగప్ప, ఈశ్వరప్ప, నిలకంఠం అప్ప, తదితరులు పాల్గొన్నారు.

మహిళలను అన్నివేళలా గౌరవించుకోవాలి

బిచ్కుంద మార్చి 8 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ పాషా సెట్ మహిళలను సన్మానించారు,వారు మాట్లాడుతూ భూదేవికి ఉన్నంత ఓర్పు మహిళలకు ఉంటుంది అని అలాగే మహిళలకు సముచిత స్థానాన్ని సమకూరుస్తు మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిన పెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. మహిళల సామర్థ్యాలను ఎంత పొగిడిన తక్కువే అని అన్నారు,సృష్టికి మూలం మహిళ అని వారిని అన్ని వేళలా గౌరవించుకోవలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధర్పల్ గంగాధర్, నౌషా నాయక్, గోనెగంగరం, పోతుల లింగురం, సీమ గంగారం తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా గంగాన్న పూర్ణా సమేత విశ్వేశ్వర స్వామి కళ్యాణోత్సవం

కామారెడ్డి జిల్లా దోమకొండ, 8 మార్చి (ప్రజా జ్యోతి). మహాశివరాత్రి పర్వదినం బ్రహ్మోత్సవాలలో భాగంగా దోమకొండ మండల కేంద్రంలోని శివరాం మందిరం ఆవరణలో శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా గంగాన్న పూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేద బ్రాహ్మణులు యాగ్నికులు భావి కృష్ణమూర్తి శర్మ, ప్రధాన అర్చకులు జనమంచ రామకృష్ణ శర్మల బృందం చే వేదమంత్రోత్సవములు , మంగళ వాయిద్యాలు, భక్తుల శివనామస్మరణలు, జయ జయ ధ్వనుల మధ్య అత్యంత వైభవంగా గంగాన్న పూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు. కళ్యాణమూర్తులకు పట్టు వస్త్రాలు సమర్పించి ఎదురుకోలు ,తలంబ్రాల కార్యక్రమం జరిపారు . కళ్యాణం తిలకించడానికి హాజరైన భక్తులు ఇటి కార్యక్రమం చూసి పులకించి పోయారు. కళ్యాణము అనంతరం మహిళలు కళ్యాణమూర్తులకు ఓడి బియ్యం పోసి మంగళహారతులు ఇచ్చి వారి ముక్కులు తీర్చుకున్నారు . భక్తులు ఎవరికి తోచినంత వారు స్వామివారికి కట్న కానుకలు సమర్పించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటమాదిరి బ్రహ్మోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిపేందుకు గాను ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. దీనికి ముందు వేదమంత్రోచరణలతో ఆలయ గర్భగుడిలోని విశ్వేశ్వర స్వామికి భక్తుల సమక్షంలో ప్రాతః కాల పూజ, భక్తులు అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం వేళ అలంకరించిన శేష వాహనంపై ఉత్సవ కళ్యాణమూర్తులైన విగ్రహాలను ఉంచి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా భక్తులు ఊరేగింపు నిర్వహించారు. అడుగడుగునా మహిళలు మంగళ హారతులు ఇచ్చి స్వామివారికి ఘనస్వాగతం పలికారు . ఉదయం నుంచి స్వామివారికి పూజలు జరిపేందుకు స్వామీ వారి కల్యాణం తి లకించడానికి వచ్చిన భక్తులతో ఆలయమంతా కిటకిటలాడింది. శివునికి ప్రీతికరమైన గోగుపులు, పత్రితో చిన్న పెద్ద తేడా లేకుండా స్వామివారికి పూజలు నిర్వహించారు. రాత్రివేళ ఒంటిగంట పది నిమిషాలకు నిశిత పూజ, దిష్టికుంబాలు , స్వామి వారి రథారోహణ గంగాన పూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి, సీతారామచంద్ర స్వామి వారి రథ ములపై స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్దకు బయలు దేరి తదనంతరం ఇంగోలి మహారాష్ట్ర వారిచే లంకా దహనం అనంతరం రథాలు ఆలయానికి చేరుకున్నాయి . మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ సమీపంలో శనివారం జరిగే చక్రతీర్థం కోసం మిఠాయి దుకాణాలు, పిల్లలు ఆడుకునే ఆట వస్తువుల దుకాణాలు వెలిశాయి. ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి తీగల తిరుమల గౌడ్ , మాజీ సర్పంచ్ ఐరెని నరసయ్య , పున్న లక్ష్మణ్ , కదిరే లక్ష్మారెడ్డి , మోహన్ రెడ్డి , ఆలయ చైర్మన్ అబ్రబోయిన రాజు , ధర్మకర్తలు చెన్నం రవీందర్ , ధర్మకర్తలు నాయిని లింగారెడ్డి, ఆలయ ఈవో ప్రభు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు, డ్రైనేజీ పనుల పరిశీలన

రుద్రూర్, మార్చ్ 8 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో ఎన్ ఆర్ జి ఎస్ నిధుల కేటాయింపులో భాగంగా సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను చేపడుతున్నారు. ఈ పనులను శుక్రవారం మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. పనులు నాణ్యతతో శరవేగంగా జరుగుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, దువ్వ రవి, సుదర్శన్ గౌడ్, సురేష్, కృష్ణ , దత్తు కుర్మాజీ సాయిలు, శ్రావణ్, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

శివ పార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ నర్సింగ్ రావు దంపతులు

మాచారెడ్డి ప్రజా జ్యోతి మార్చి 8. మండలంలోని బండ రామేశ్వరం పల్లి గ్రామం శివాలయంలోని శివలింగానికి 75 వేల రూపాయల నగదుతో వెండి కిరీటానికి ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు సొంత డబ్బులు అందజేస్తానని తెలిపారు. అలాగే గ్రామంలో నిర్మించే కళ్యాణ మండపానికి, పనులు ప్రారంభించినప్పుడు తన సొంత ఖర్చులతో, ఐదు లక్షల రూపాయలు విరాళంగా ఇస్తానన్నారు.

బిచ్కుందలో పుష్ప సినిమాను మించిన ఇసుక స్మగ్లింగ్

– ట్రాక్టర్లను పట్టుకోవాలని ఎమ్మార్వో ఆదేశించినప్పటికిని విస్మరించిన రెవెన్యూ సిబ్బంది
– పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్నామంటూ ట్రాక్టర్లతో సహా తప్పించుకున్న డ్రైవర్లు

బిచ్కుంద మార్చ్ 8 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో పుష్ప సినిమాను మించిన ఇసుక స్మగ్లింగ్ జరుగుతుంది. గత పది రోజులుగా నిరంతరాయంగా రాత్రిపూట కొనసాగుతున్న ఇసుక స్మగ్లింగ్ పై బిచ్కుంద ఎమ్మార్వో ను వివరణ కోరగా ఆయన వెంటనే స్పందిస్తూ రాత్రిపూట అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను నిర్మోమాటంగా పోలీస్ స్టేషన్కు తరలించమని రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవీంద్రనాథ్ కు ఆదేశాలు ఇవ్వగా సరే అని ఎమ్మార్వో ముందు చెప్పి గురువారం రాత్రిపట్టుకున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను వీఆర్ఏ ,బాలరాజ్ ఇసుక ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లమని చెప్పడం జరిగింది కానీ మార్గమధ్యలోనే వీఆర్ఏ, బాలరాజ్ తప్పించుకోగా ట్రాక్టర్ డ్రైవర్లు ట్రాక్టర్లతో సహా పరారీ కావడం గమనార్హం. ఇట్టి సంఘటనపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవీంద్రనాథ్ ను పాత్రికేయులు వివరణకై కాల్ చేసినప్పటికిని స్పందించకపోవడం గమనార్హం. అనంతరం రాత్రి మొత్తంగా వందల ట్రాక్టర్లతో తెల్లవారుజాము వరకు అక్రమ ఇసుక రవాణా విజయవంతంగా కొనసాగింది. ఇట్టి సంఘటనపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవీంద్రనాథ్ ను పాత్రికేయులు వివరణకై కాల్ చేసినప్పటికిని స్పందించకపోవడం గమనార్హం. అనంతరం రాత్రి మొత్తంగా వందల ట్రాక్టర్లతో తెల్లవారుజాము వరకు అక్రమ ఇసుక రవాణా విజయవంతంగా కొనసాగింది.

ఏడుపాయల కీర్తి ఎల్లలు దాటేలా అభివృద్ధి చేస్తాం

* ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆధ్యాత్మిక భావన ఉట్టి పడేలా ఏర్పాట్లు.. జిల్లా కలెక్టర్
* అమ్మ వారికీ పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మైనంపల్లి దంపతులు
* వైభవంగా ప్రారంభమైన ఏడుపాయల జాతర

మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి : తెలంగాణ లోనే ప్రసిద్ధ పు పట్టు వస్త్రాలు సమర్పించారు.ణ్యక్షేత్రం మహా శివరాత్రి ని పురస్కరించుకొని శుక్రవారం ఏడుపాయల జాతర వనదుర్గ అమ్మ వారికి ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు.ముందుగా పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన వేద పండితులు పాలకమండలి సభ్యులు అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు వేద మంత్రాలతో పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు కల్పించి తీర్థప్రసాదాలు అందించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఏడుపాయల జాతరను ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశామన్నారు మూడు రోజులపాటు జరిగే ఈ జాతరలో తొలిరోజు మహాశివరాత్రి సందర్భంగా ప్రారంభమైన ఈ జాతర కోసం భక్తి పారవశ్యంతో ఆధ్యాత్మిక చింతనతో భక్తులు తాకిడి క్రమీపి పెరుగుతుందని ఆ నవదుర్గ అమ్మవారిని దర్శించుకుని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావ్ మీడియాతో మాట్లాడుతూ కనివిని ఎరుగని రీతిలో జాతర ఏర్పాట్లు చేశాం.జాతర బ్రహ్మాండంగా జరగాలని అమ్మవారిని మొక్కుకోవడం జరిగిందని అన్నారు అంగరంగ వైభవంగా భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా ఏర్పాట్లు చేశామని వివరించారు. ఏడుపాయల కీర్తీ ని ఎల్లలు దాటేలా అన్ని విధాల అభివృద్ధి చేస్తాం. మూడు రోజుల పాటు అందుబాటులో ఉంటూ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తానని భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా జాతర విజయవంతం చేయాలని అధికారులు ఆదేశించారు.మెదక్ కుటుంబ సభ్యులకు ఏడుపాయల జాతర మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమాదేవి, ఆలయ చైర్మన్ బాలగౌడ్,ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్ రెడ్డి, ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి, డి ఎస్పీ రాజేష్,ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రేణుక మాతా అభిషేకం

కొల్చారం ప్రజాజ్యోతి : అమ్మా రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అం దరు చల్లగా ఉండాలని పాల్వంచ మల్లేశ్వరి యాద గౌడ్ దంపతులు కోరుకున్నారు. అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలని స్తా యని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 10 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ మల్లేశ్వరి యాద గౌడ్ దంప తులు చే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్చహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో , రామకృష్ణ గౌడ్ అశోక్ గౌడ్, కిరణ్ గౌడ్,పాపగౌడ్ , శివ కుమార్ గౌడ్ ,సత్యనారాయణగౌడ్ ,సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

జగదేవపూర్, మార్చి 8(ప్రజాజ్యోతి): ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని తిగుల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు పేర్కొన్నారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా తిగుల్ గ్రామంలో పార్వతి పరమేశ్వర ఆలయంలో గ్రామానికి చెందిన దాత శివ భక్తుడు స్వర్గం వెంకటేష్ తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేసిన భారీ పరమశివుడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని అలవర్చుకోవాలని కోరారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత నెలకొంటుందన్నారు. పురాతన ఆలయం ముందు భారీ శివుడి విగ్రహం ఏర్పాటుతో ఆలయానికి ఆధ్యాత్మిక కళ వచ్చిందన్నారు. దాత వెంకటేశ్ ను ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు మనోజ్, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బాబ్లూ, వెంకటేష్, అంజిరెడ్డి , భాను, స్వామి, నరసింహ రెడ్డి, దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ రాళ్ల బండి వెంకటేశం ఆశయ సాధనకై పోరాడుదాం

చేర్యాల మార్చి 8 ప్రజాజ్యోతి : సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చేర్యాల పట్టణ మాజీ కార్యదర్శి కామ్రేడ్ రాళ్ల బండి వెంకటేశం ఆశయ సాధనకై చేర్యాల ప్రాంత పార్టీ శ్రేణులు అలుపెరుగని పోరాటాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున కామ్రేడ్ రాళ్ల బండి వెంకటేశం తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా చేర్యాల సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ రాళ్ల బండి వెంకటేశం చేర్యాల ప్రాంత పార్టీని కార్మిక సంఘాలను ఐక్యం చేసి సుదీర్ఘ కాలంగా ప్రజా పోరాటాలు నిర్వహించి గ్రామ గ్రామాన కార్మిక సంఘాలను ఏర్పాటు చేయడంలో వెంకటేశం పాత్ర అమోఘమని, పార్టీలో ఎన్ని ఆటుపోట్లు వచ్చిన మనో నిబ్బరంతో పార్టీని ముందుకు నడిపించడంలో ఈ ప్రాంతంలో బలమైన పోరాటాలు నిర్వహించడంలో కృషి చేసిన రాళ్ల బండి వెంకటేశం కి విప్లవ జోహార్లు తెలియజేస్తూ ఇతని ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా పట్టుదలతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, సిపిఎం పట్టణ నాయకులు పోలోజు శ్రీహరి, బండ కింది అరుణ్ కుమార్, ముస్త్యాల ప్రభాకర్, పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, బోయిని మల్లేశం, మెర్గోజు సత్యనారాయణ, ఎండి అస్గర్, రాళ్ల బండి భాస్కర్, తోడేంగల రామచంద్రం, బొంగోని భాస్కర్, ఎర్రబోసు అశోక్, రాళ్ల బండి చందు,ఇప్పకాయల శోభ, రంజిత్ రెడ్డి, మంచాల నారాయణ, మెరుగోజు రామచంద్రం పాల్గొన్నారు.

శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి వారి దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే

ఝరాసంగం, మార్చ్ 08(ప్రజా జ్యోతి న్యూస్) మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పట్టణంలోని సోమేశ్వర శివాలయం శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయాలని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు పరమశివుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని సన్మానించారు. హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్లు మంకల్ సుభాష్, అల్లాడి నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మచనూర్ వెంకటేశం, నర్సింలు మాజీ ఆలయ చైర్మన్ వెంకటేశం, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగన్న, జెడ్పీటీసీ వినీల నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నామ రవికిరణ్, మొతిరాం, సర్పంచ్ లు జగదీశ్వర్, రాజ్ శేకర్, ఎంపీటీసీ లు రజినీ సంతోష్, మలిపటెల్ బక్క రెడ్డి,డాక్టర్ నాగరాజ్, బి అర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జాతరకు 2 కోట్లు మంజూరు కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత

* నియోజక వర్గ ప్రజలకు మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు
* అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ దంపతులు
* పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు
* జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలి
* ఎన్నడూ లేని విధంగా ఏడుపాయల జాతర ఉత్సవాలు
* మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



మెదక్ ప్రజాజ్యోతి : మెదక్ నియోజక వర్గ ప్రజలకు మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ తెలిపారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాని పురస్కరించుకోని ఏడుపాయల వనదుర్గభవాని మాత ఆలయ జాతర ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. అమ్మవారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ – శివాణి రెడ్డిలు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం విలేకరుల సమావేశంలో నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎన్నడూ లేన విధంగా ఏడుపాయల జాతర ఉత్సవాలను ఈ సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం కోటి రూపాయలతో మమ అనిపించిన ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు రెండు కోట్ల రూపాయలతో అంగరంగ వైభవంగా ఏడుపాయల జాతర ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

వనదుర్గమ్మ ను దర్శించుకున్న మైనంపల్లి

మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి : ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు, ఎండోమెంట్ కమిషనర్ అనిల్ కుమార్ దర్శించుకున్నారు.ఆలయ మర్యాదలతో పాలకమండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. అర్చకులు వేదమంత్రాలతో ఆ అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్, ఆలయ కార్య నిర్వహణ అధికారి మోహన్ రెడ్డి, ఆలయ చైర్మన్ బాలగౌడ్, డిఎస్పీ రాజేష్,ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి,డైరెక్టర్ లు యాదగౌడ్,ఉప్పల రాజేష్,మనోహర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న రెవెన్యూ అధికారి నాయబ్

ఝరాసంగం, మార్చ్ 08(ప్రజా జ్యోతి న్యూస్) మండల తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న రెవెన్యూ అధికారి నాయబ్ తాసిల్దార్ మొహమ్మద్ యాసీన్ సాబ్ సబ్ రిజిస్ట్రార్. రెవిన్యూ అధికారుల పనిని సక్రమంగా నిర్వహించడం మరియు సజావుగా పనిచేయడం ప్రభుత్వం అనగానే ముందుగుర్తొచ్చేది రెవెన్యూ శాఖనే ఎందుకంటే ప్రతి ఒక్కరికీ ఏదో ఒక సందర్భంలో రెవెన్యూ సిబ్బందితో పనిపడుతుంది భూమి సమస్యల గురించో పట్టాదారు పాసు పుస్తకం గురించో కుల - ఆదాయ - స్థానికత ధ్రువపత్రాల అవసరమో మరేదైనా అవసరంతోనో రెవెన్యూ కార్యాలయం గుమ్మం తొక్కని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు ఈ పనులన్నీ సక్రమంగా చూసుకోనీ వెళ్తున్న అధికారి నాయబ్ తహసీల్దార్ యాసీన్ సాబ్. ఎందుకంటే ప్రజా సమస్యలను అందుబాటులో ఉంటూ పరిష్కరిస్తున్న అధికారి అన్నారు.

సిద్దిపేట ప్రజల ప్రేమ నాకు బలం,శక్తి

* సిద్దిపేటను అన్నింటిలో ఆదర్శంగా నిలిపాం
* మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : సిద్దిపేట జిల్లా కేంద్రం లోని బాబు జగ్జీవన్ భవన్‌లో సిద్దిపేట అర్బన్, నంగునూర్ మండలం లోని శిక్షణ పొందిన మహిళలకు ఉచిత కుట్టు మిషన్ లు పంపిణీ చేశారు.మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేట ప్రజల ప్రేమ నాకు బలం... శక్తి అన్నారు. సిద్దిపేట ను అన్నింటిలో ఆదర్శంగా నిలిపాం.అని ఒక సమాజ వికాసానికి నిజమైన కొలమానం.ఆ సమాజంలోని మహిళాభివృద్ధి అన్నారు. ఈ మహిళ దినోత్సవం రోజున మహిళలందరికి కుట్టు మిషన్స్ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది.అన్నారు. నంగునూర్ , సిద్దపేట రూరల్, అర్బన్ మండలం, చిన్నకోడూరు మండలం, నారాయణ రావు పేట, మండలం లో వివిధ గ్రామాల్లో గత 6 నెలల క్రితం రెండు బ్యాచ్ లుగా మీ గ్రామాల్లో ఉచితంగా శిక్షణ ఇప్పించాను. ఉచితంగా శిక్షణ ఇచ్చినం... ఉచితంగా కుట్టు మిషన్స్ ఇస్తున్నమన్నారు. ఆర్థికంగా చేయూత అందించాలని నా ఉడుతా భక్తి సహాయం మీకు చేస్తున్న. అన్నారు సిద్దిపేట నియోజకవర్గం లో 2200మందికి ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చామన్నారు.
కుట్టు శిక్షణ ఇచ్చి.. నేడు 10వేల రూపాయలు విలువ చేసే కుట్టు మిషన్ ఇస్తున్నమన్నారు.మహిళల కోసం గత ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు చేసింది.అన్నారు మహిళలకు కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాం అని , కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్, ఆరోగ్య మహిళా, ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా గర్భిణులకు, బాలింతలకు, శిశువులకు ప్రతి రోజు పాలు, గుడ్లతో కూడిన పోషకాహారాన్ని గర్భిణి స్త్రీలు ఆస్పత్రులకు వచ్చిపోడానికి అమ్మఒడి వాహనాల ద్వారా ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించాం. కేసీఆర్ కిట్స్‌తో గర్భిణులకు ఆర్థికంగా సాయం అందించమన్నారు. ప్రభుత్వం చేసేది కాకుండా నా వంతుగా మహిళలకు ఋతు ప్రేమ కార్యక్రమం నిర్వహించాం.ఎన్నికలు ఉన్న లేకున్నా మీ కుటుంబ సభ్యునిగా మీకోసం పనిచేస్తున్న అన్నారు. సిద్దిపేట ఆదర్శంగా ఉండాలని నా ఆలోచన అన్నారు. రాష్ట్రం అంతా నీళ్ళు లేక బోర్లు ఎండిపోతాన్నాయి.అని కాళేశ్వరం తో చెరువులు కుంటలు కళకళలాడుతున్నాయి. అన్నారు మీ ప్రేమ ఆశీర్వాదం ఎప్పటికీ ఇలాగే ఉండాలి అన్నారు. ఎస్టీ, బీసీ విద్యార్థినుల కోసం డిగ్రీ గురుకుల కాలేజీలను ప్రారంభించాం. అన్నారు సిద్దిపేట లో మహిళల కోసం భరోసా సెంటర్ ఏర్పాటు, స్నేహిత, సఖి సెంటర్, రూతు ప్రేమ, 5కోట్ల తో మహిళా భవనము, ఎన్నో కార్యక్రమాలు చేశామన్నారు . సిద్దిపేట జిల్లా గోదావరి జలాలు, సిద్దిపేట లు రైలు కళ నెరవేర్చినం. అన్నారు సిద్దిపేట ను విద్యా హబ్ గా చేశామని మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, పాలిటెక్నీక్ కళాశాల లు ఏర్పాటు చేశామన్నారు.

పాడి పంటలతో.. ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

* ఆపరమ శివుని అనుగ్రహం తో సుభిక్షంగా ఉండాలి
* కోటిలింగాల ఆలయం లో శివునికి అభిషేకం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : పాడి పంటల తో, ప్రజలంత సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి. మాజీ సిఎం కెసిఆర్ భగీరథ ప్రయత్నంతో ప్రాజెక్టు లతో నిర్మించుకున్నామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.సిద్దిపేట కోటిలింగాల ఆలయం లో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివునికి అభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆ పరమ శివుని దయతో కాళేశ్వరం నీళ్లతో ఈ ప్రాంతం పాడి పంటలతో వర్ధిల్లాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించాననన్నారు.ఈ పర్వదినం రాష్ట్ర ప్రజలందరూ ఏంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారని అందరికి శుభం జరగాలని ఆశివుణ్ణి వేడుకున్నారు.

మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

చేర్యాల ప్రజాజ్యోతి : మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) చేర్యాల పట్టణ కార్యదర్శి ఇప్పకాయల శోభ విమర్శించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళల సమానత్వానికి ఐ ద్వా గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. సాంకేతిక పరంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో మహిళల పైన ఏదో ఒక చోట దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఆడపిల్లలు బయటికి వెళ్లాలంటేనే భయపడుతున్నారని తెలిపారు. ఆడపిల్లలు అంటేనే కుటుంబం నుంచి సమాజం వరకు వివక్షత చూపుతున్నారని తెలిపారు. మహిళలంతా పురుషులతో సమానంగా నడిచినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ సమావేశంలో పాక లావణ్య,లక్ష్మీ, సోని,సుధ,పావని,నర్సవ్వ, పోచవ్వ, కనక లక్ష్మీ,సునిత, విజయ,భవాని,లత,భూమిక తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి మల్లన్న సేవలో జనగామ ఎమ్మెల్యే

కొమురవెల్లి ప్రజాజ్యోతి : పాడి పంటలు సమృద్ధిగా పండాలి..ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి..శివుడు ఆశీస్సులతో అందరూ బాగుండాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు ..శుక్రవారం శివరాత్రి పర్వదినం పురస్క రించుకొని ఆలయంలో స్వామివారిని స్థానిక ప్రజాప్రతి నిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే పల్లా దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.. ఆలయంలోని శివలింగానికి అభిషేకాలు చేశారు. ముందుగా పూర్ణకుంభంతో ఎమ్మెల్యే కు ఘనంగా స్వాగతం పలికారు..అనంతరం అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ..శివుడు అనుగ్రహంతో ప్రజలందరూ ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఆనందాలతో సుభిక్షంగా ఉండాలి.. నియోజకవర్గంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండెలా చూడాలన్నారు.నియోజకవర్గం శివుని అనుగ్రహంతో ఎంతో అభివృద్ధి జరగాలని కోరారు. మహాశివరాత్రి రోజు శివుని పూజించటం ఎంతో శుభప్రదమన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో పూజించి అభివృద్ధి చెందాలని కోరారు. అనంతరం ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వం లక్ష్యం

కాంగ్రెస్ నేత వహీద్ ఖాన్

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: అంతర్జాతీయ మహిళ దినోత్సవ సందర్భంగా స్థానిక 28 వార్డులో మాజీ టీపీసీసీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మహ్మద్ వహీద్ ఖాన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లను, ఆశ వర్కర్లను, బీ ఎల్ ఓలను మహిళా సంఘ నాయకురాళ్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నదని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య భీమా ద్వారా 10లక్షలు, 200యూనిట్ల ఉచిత కరెంట్, 500 లకే గ్యాస్ సిలిండర్ పథకాలు అమలు చేస్తున్న దని అన్నారు. ఈ నెల 11 నుండి ఇందిరమ్మ పేరిట ఇంటి నిర్మాణానికి 5 లక్షలు స్థలాలు లేని వారికీ 100గజాల ఖాళీ స్థలం పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ రుక్సార్ ఖనం పాల్గొన్నారు.

జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

బషీరాబాద్ మార్చి08 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం జీవన్గి కాగ్న నది ఒడ్డున వెలసిన శ్రీ మహాదేవ లింగేశ్వర జాతర ఉత్సవాలు మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శుక్రవారం రోజు ప్రత్యేక పూజలు అభిషేకలు అర్చనాలు నిర్వహించి ఈ

కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యేకు ఘనంగా పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.నవాంద్గీ శివాలయం నందు, నీళ్లపల్లి ఏకాంబిరి రామలింగేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, వెంకటేష్ మహారాజ్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహులు గౌడ్, పవన్ ఠాకూర్, మాణిక్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాము నాయక్ ,మాధవరెడ్డి, రాములు, శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఎంపీ డాక్టర్ చంద్రశేఖర్ , రాజా వర్ధన్ రెడ్డి,హంపి రెడ్డి, మల్లప్ప సౌకరి, భీమ్ రెడ్డి, సాయిలు గౌడ్, హనుమంతు, నాగయ్య, ఫైజుల్ల, లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్, అనంతప్ప జీవన్గి గ్రామపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

తాండూరులో కేంద్ర బలగాల పహారా

- సీఐ సంతోష్ కుమార్ నేతృత్వంలో పోలీస్ ల కవాతు
- పార్లమెంటు ఎన్నికలు ముగిసే వరకు అన్ని ఏరియాలలో గట్టి నిఘా
- వెల్లడించిన తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి

తాండూర్ మార్చ్ 8 ప్రజా జ్యోతి :

రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఆదేశాలతో తాండూరు పట్టణంలో కేంద్ర సాయుధ బలగాలతో

పాటు ఐటీబీపీ భద్రత సిబ్బంది నిఘా పెంచామని తాండూరు డిఎస్పి బాలకృష్ణ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం రోజు తాండూరు పట్టణంలోని ప్రధాన ఏరియాలలో నిఘా పెంచేందుకు గాను జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి కోటి రెడ్డి, ఐపీస్ ఉత్తర్వుల మేరకు తాండూరు పట్టణంలోని ప్రధాన రోడ్లపై పట్టిన సీఐ సంతోష్ కుమార్ నేత్రతంలో కేంద్ర సాయుధ బలగాలతో పాటు ఐటీబీపీ భద్రత సిబ్బందితో కవాతు నిర్వహించారు. అనంతరం డిఎస్పి బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఉత్తర్వుల మేరకు తాండూరు పట్టణంలో భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం చేశామన్నారు. ఇప్పటికే ఈనెల చివరి వరకు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ కి ఎన్నికలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రక్షణ వలయంగా భద్రత సిబ్బంది ఉంటారన్నారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ఎస్సై కాశీనాథ్, రాములు కేంద్ర బలగాలు పోలీసు సిబ్బంది ఉన్నారు.

టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సింగపాగ జంగయ్య మాదిగ నియామకం.

నియామక పత్రం అందజేసిన వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ

నందిగామ, మార్చి 08 (ప్రజాజ్యోతి):

టీఎమ్మార్పీఎస్ సంఘం బలోపేతానికి,సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన

సింగపాగ జంగయ్య మాదిగ తెలిపారు. గురువారం టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆధ్వర్యంలో టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా పది ముఖ్యమైన డిమాండ్లను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి వినతి పత్రం ఇవ్వడానికి టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకోవడంతో జరిగిందని మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా సింగపాగ జంగయ్య మాదిగ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగకు, టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిర్గనోళ్ళ బాల్ రాజ్ మాదిగకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నాఎదుగుదలకు కృషిచేసి సహకరించిన షాద్ నగర్ మున్సిపాలిటీ మరియు షాద్ నగర్ నియోజకవర్గం ప్రతి ఒక్క పత్రిక పెద్దలందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. నాపై ఎంతో నమ్మకంతో నాకు పదవి ఇచ్చినందుకు టీఎమ్మార్పీఎస్ సంఘం బలోపితానికి నా వంతుగా కృషి చేస్తానని తెలియజేస్తూ మాదిగ మాదిగ ఉపకులాల దళిత బడుగు బలహీన వర్గాల సమస్యల కోసం నిరంతరం కష్టపడతానని తెలియజేశారు.

భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

-బ్రహ్మ కుమారి సమాజం సేవలు ఆదర్శం

- భూకైలాస్ జ్యోతిర్లింగాలను దర్శించుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

- మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న

తాండూర్ మార్చ్ ఎనిమిది ప్రజా జ్యోతి :

మహా శివరాత్రిని పురస్కరించుకొని పలు దేవాలయాలలో భక్తులతో సందడి నెలకొంది. శుక్రవారం రోజు అంతరం తండాలో వెలసిన భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాలను తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని

మనోహర్ రెడ్డి, పలువురు నేతలతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తాండూరు పట్టణంలోని బ్రహ్మ కుమారి సమాజం నిర్వహించే శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మహిళలకు అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహా శివరాత్రి రోజున ఎంతో మంది భక్తులు ఉపవాసం దీక్షలు చేపట్టడం జరుగుతుందన్నారు. 19వ శతాబ్దంలో బ్రహ్మ కుమారి సమాజంను రాజారాం మోహన్ రాయ్ స్థాపించి సమాజంలో మార్పుకు శ్రీకారం చుట్టారని చెప్పారు. బ్రహ్మ కుమారి సమాజం సభ్యులు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి సమాజంలో మార్పు కోసం ప్రయత్నించడం

హర్షించదగ్గ విషయమని అన్నారు. ముఖ్యంగా విద్య, మతపరమైన సంస్కరణల ద్వారా ఎంతో మందిని చైతన్య పరచడం అభినందనీయమన్నారు. సహజం వారు చేసే సేవలు దీర్ఘకాలికమైన ఫలితాలు ఇస్తాయని అన్నారు. బ్రహ్మ కుమారి సమాజం అభివృద్ధి కి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని చెప్పారు.

ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, భూకైలాస్ వ్యవస్థాపకులు వాసు పవర్ నాయక్, శంకర్ పవర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా స్థానం దక్కించుకున్న సునీతారెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, 08(ప్రజా జ్యోతి):

కాంగ్రెస్ పార్టీ శుక్రవారం ప్రకటించిన లోక్ సభ అభ్యర్థుల మొదటి జాబితాలోనే చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి చోటు దక్కించుకున్నారు. సునీతా రెడ్డి 1974వ సంవత్సరం నవంబర్ 25వ తేదీన ప్రభుగారి రాజమణి, గోపాల్ రెడ్డి లకు జన్మించారు. తల్లిదండ్రుల స్వగ్రామం సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గంలోని డాకూర్ గ్రామం కాగా సునీతా రెడ్డి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. సునీతా రెడ్డికి ఇద్దరు సోదరులు కృష్ణారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఇద్దరు సోదరీమణులు సులోచన రెడ్డి, సురేఖ రెడ్డి లు ఉన్నారు. 1995వ సంవత్సరం జూలై 16వ తేదీన మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు మనీషారెడ్డి, రినీష్ రెడ్డిలు ఉ

న్నారు. వీరి స్వగ్రామం రంగారెడ్డి జిల్లాలోని షాబాద్ మండలంలోని గొల్లూరి గూడ. రాజకీయ అరంగేట్రం 2006లో(టీడీపీ)లో చేరారు. 2006(టీడీపీ), 2014(బిఆర్ఎస్), 2019(బిఆర్ఎస్) పార్టీల తరుపున బంట్వారం, యాలాల, కోట్ పల్లి మండలాల నుంచి జడ్పిటీసీగా విజయం సాధించారు. 2006, 2014, 2019లో వరుసగా హ్యాట్రిక్ జడ్పి చైర్ పర్సన్ గా ఉమ్మడి రాష్ట్రంలో రికార్డు రెండు సార్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు, ప్రస్తుతం వికారాబాద్ జిల్లా జడ్పి చైర్ పర్సన్ గా కొనసాగుతున్నారు. 2013లో బీఆర్ఎస్ లో చేరారు. తాజాగా గత నెల 16వ తేదీన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

కన్నతల్లిని ఎవరూ కష్టపెట్టొద్దు

షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్".. భోగ భాగ్యాల మోజులో కన్నవారిని కాదనొద్దు

మహిళలు లేని ప్రపంచాన్ని ఊహించలేం

కొత్తూరులో నాని మహిళ స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

కొత్తూరు మార్చి 08 (ప్రజా జ్యోతి)

భార్య పిల్లల మోజులో కొందరు, విదేశాలలో సంపాదన మోజుతో మరికొందరు.. కన్నతల్లులను కష్టపెడుతూ వృద్ధాప్యంలో అండగా

ఉండకుండా వారిని ఎన్నో కష్టాలకు వదిలేస్తున్న నేటి సమాజాన్ని ఊహించుకుంటే మనసు బాధగా ఉంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. కొత్తూరులో నాని మహిళ స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా వేదవతి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం మహిళలను శాలువాలతో సన్మానించి వారికి కేక్ తినిపించారు. సృష్టిలో అమ్మను మించిన దైవం లేదని అన్నారు. మహిళలు లేని ప్రపంచాన్ని ఊహించలేమని పేర్కొన్నారు.నేటి యువతను చూస్తే సమాజంలో భయం వేస్తుందని అన్నారు. చెడు అలవాట్లకు, తాగుడుకు బానిసలుగా మారి కన్న తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నారని గుర్తు చేశారు. గడచిన పదేళ్ల కాలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు గ్రామ గ్రామాన వెలసి ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని, కన్న తల్లిదండ్రులను యువత బయటికి గెంటివేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. అదేవిధంగా వృద్ధాశ్రమాలకు తాను ఆయా కార్యక్రమాలపై వెళ్లినప్పుడు వారి గాథ, బాధ విని ఆ రోజంతా తన మనసు బాధతో నిండి ఉంటుందని అన్నారు. వృద్ధాప్యంలో కన్న తల్లిదండ్రులను చూసుకోవడం ఒక కర్తవ్యం అని బోధించారు.ముఖ్యంగా మహిళలను గౌరవించాలని సూచించారు.సమాజంలో యువత చెడిపోవడానికి కారణం ఆయా రాజకీయ పార్టీలని వారీ స్వార్థ రాజకీయాలేనని ఎమ్మెల్యే శంకర్ విచారం వ్యక్తం చేశారు. ఎవరైనా పిల్లలు తప్పు చేస్తే కప్పిపుచ్చుకోవద్దని ఎవరు తప్పు చేసినా నిలదీయాలని అప్పుడే సమాజంలో మంచి విలువలు పెరుగుతాయని శంకర్ అన్నారు. మహిళా స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలకు తన సహకారంతో పాటు ప్రభుత్వ సహకారం పూర్తిగా ఉంటుందని అన్నారు. వేదవతి ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జె. సుదర్శన్ గౌడ్, రాంరెడ్డి, ఎమ్మే సత్తయ్య తదితరులు ఉన్నారు.

మహిళా సాధికారత కోసం గాంధీ సంస్థల కృషి

గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 08 (ప్రజా జ్యోతి) :

మహిళా సాధికారత, అభ్యున్నతి కోసం గాంధీ సంస్థలు కృషి చేస్తున్నాయని గాంధీ సంస్థల తెలంగాణ, ఏపీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం నాంపల్లి గాంధీ భవన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేందర్ రెడ్డి, డాక్యుమెంటేటర్ సాత్రి నిఫా హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ మహిళా సిబ్బందికి చేనేత కండువా కప్పి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ సంస్థల ఆధ్వర్యంలో ఏ కార్యక్రమాన్ని నిర్వహించినా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలు విద్యా, ఉద్యోగం, ఉపాధి, ఆర్థిక, సామాజిక, రక్షణ, రాజకీయ, కుటుంబ రంగాలలో అభివృద్ధి పథంలో మహిళలు విశిష్టంగా రాణిస్తున్నారని అన్నారు. అయినప్పటికీ ఇంకా సంఘటితంగా మహిళలు అనేక అంశాలపై నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ సంస్థల ఉమ్మడి రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, ఎన్జీఓల రాష్ట్ర కన్వీనర్ టి.సురేందర్, ప్రచార కార్యదర్శి కె.సుభాష్ చంద్ర, కో-ఆర్డినేటర్ చైతన్య, శివారెడ్డిలు పాల్గొని కే.స్వరూప, ఎం సంధ్య, విఆర్ సుజాత, హలీమా బేగం, కత్రిజలను ఘనంగా సన్మానించారు.

గ్రామీణ మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగడానికి ఉచిత శిక్షణ

వికారాబాద్ ప్రతినిధి, మార్చి08(ప్రజా జ్యోతి):

యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ మహళలకు దృఢ సంకల్పము కలిగి చిన్న వ్యాపారవెత్తలుగా అభివృద్ధి చెందాలనుకునే వారికి మార్చ్ 11, 2024 నుండి ఉచిత శిక్షణ ఇవ్వబడునని ఆ సంస్థ సంచాలకులు జి ఎస్ ఆర్ కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. శిక్షణలో భాగంగా పచ్చళ్ళు, వివిధ రకముల కారప్పొడులు తృణ ధాన్యాలతో స్నాక్స్ తయారు చేయుట యందు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫుడ్ ప్రొడక్ట్స్ తయారీ రంగము ప్రోత్సాహకం కోసము పీఎం ఎఫ్ఎంఇ పథకము క్రింద 35శాతం దాకా సబ్సిడి లోనూ అర్హత గల ఔత్సాహిక పారిశ్రామిక వ్యక్తులుగా ఎదగాలి అనే అభ్యర్థులు బ్యాంకుల ద్వారా రుణములను పొందవచ్చు అన్నారు.19 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళలు రంగారెడ్డి జిల్లాకు చెందిన వారై ఉండాలని అన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు జిరాక్స్ కాపీలతో యూనియన్ బ్యాంక్ ఆర్ఎస్ఇటిఐ, స్వర్ణ భారత్ ట్రస్ట్ ముచ్చింతల్ రంగారెడ్డి జిల్లాలో ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఇతర వివరాలకు 93914 87797, 91771 41712, 96185 34720, 63018 90681 నెంబర్లలో సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

స్త్రీ లేకపోతే జననం లేదు, గమనం లేదు, జీవం లేదు

కొత్తూరు మార్చి 08 (ప్రజా జ్యోతి)

స్త్రీ లేకపోతే జననం లేదు, గమనం లేదు, జీవం లేదు, ఆఖరికి ఈ సృష్టే లేదని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షుడు డా. సుక్కా దానియల్ అన్నారు. శుక్రవారం నాడు స్థానిక నేషనల్ హ్యూమన్ రేట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రపంచ మహిళా దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన

రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ.. మహిళ మహిలో మహిమాన్విత అని, వనిత భూమిపై నడయాడే దేవత అని, మహిళ ఒక తల్లిగా, ఒక చెల్లిగా, ఒక ఇల్లాలుగా మానవాళికి మూల కారణం మహిళ అని, మహిళా దినోత్సవం నాడు మహిళలను గౌరవించడం మన బాధ్యత అని మహిళలను కొనియాడారు. అలాగే మహిళలపై డాక్టర్ వెంకన్న బాబు పాడిన పాటలు సభికులను అలరించి ఆనందపరిచాయి. కార్యక్రమంలో రాష్ట్రఉపాధ్యక్షుడు కే.నాగరాజ్ మాట్లాడుతూ.. నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ప్రధానమంత్రి నుంచి కార్యకర్త వరకు, అటెండర్ నుండి ఐఏఎస్ వరకు, వార్డు నుండి ఐపీఎస్ ల వరకు మహిళలు తమ సత్తా చాటుతూ..ముందుకు సాగుతున్నారని, మహిళా దినోత్సవ సందర్భంగా మహిళ లోకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు అని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ మహిళా నాయకురాలు, శీలం సరస్వతిముదిరాజ్, ఉమా రాణి, కళ్యాణి, సంగీత, నాగమణి, సభియా సుల్తానా, శారద, మమత తదితరులు పాల్గొన్నారు.

శివనామ స్మరణతో మారు మ్రోగిన కేసరగిరి క్షేత్రం

కీసర, మార్చి 8.(ప్రజా జ్యోతి)

లోకాలన్నింటిని ఏలేవాడు భోళా శంకరుడు. మహాశివుడికి ఎంతో ఇష్టమైన రోజు మహాశివరాత్రి. ఈ పర్వదినాన శివభక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో రాత్రంతా జాగారం చేస్తూ శివనామాన్ని స్మరిస్తుంటారు. భోళా శంకరుడిని ప్రసన్నం చేసుకునేందుకు, అనుకున్న కోరికలు తీరేందుకు భక్తులు ఉపవాస ధీక్షలు చేస్తుంటారు.మహాశివరాత్రి రోజున శైవక్షేత్రాల్లో అంగరంగ వైభవంగా ఉత్సవాలను చేస్తారు. తెలంగాణ

సుప్రసిద్ధ శైవ క్షేత్రమైన కేసర గిరి కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా వచ్చే వేలాది మంది భక్తులతో కితకితలు ఆడింది. శుక్రవారం శివనామ స్మరణతో ఇలకైలాస గిరులు పారవశ్యం అవుతున్నాయి. వేకువ జాము నుంచే అర్ధనారీశ్వరుడిని దర్శనానికి భక్తులు బారులుతీరారు.దీంతో భక్తజనంతో ఆలయ క్యూలైన్లు నిండిపోయాయి.ఉచిత దర్శనానికి కిలోమీటర్ మేర భక్తులు వేచిఉన్నారు.ఇక లడ్డూ కౌంటర్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి.ఉదయం నాలుగు గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశరుద్రాభిషేకం, ఆరు గంటలకు సామూహిక అభిషేకాలు, తొమ్మిది గంటలకు రుద్ర స్వాహకర హోమం నిర్వహించారు.క్షేత్ర పరిసరాల్లో గల శివ లింగాలకు భక్తులు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. శివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కీసరలో అధికారులు ఏర్పాట్లు చేశారు. పద్దెనిమిది వందల మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు.భక్తులందరూ నిబంధనలు పాటించాలని.తమకు సహకరించాలని పోలీసులు కోరారు.

శ్రీ భిక్షేశ్వరాలయంలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు

మంథని, మార్చి 8 (ప్రజా జ్యోతి) మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ బిక్షేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి పర్వదినమును పురస్కరించుకొని గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మహావాది విజయకుమార్, మహవాది శివ, శ్రీరంభట్ల శ్రీనివాస్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రవేశించిన శ్రీధర్ బాబు మొదట విగ్నేశ్వరున్ని దర్శించుకున్న అనంతరం లింగ రూపంగా ఉన్న దక్షిణామూర్తిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ బిక్షేశ్వర స్వామికి వేద పండితులు కాచే లింగన్న, ఆలయ పూజారి పల్లి సంజీవ్ లు స్వామివారికి శ్రీధర్ బాబుతో అభిషేకం చేయించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తొట్ల తిరుపతి యాదవ్, ఐలి ప్రసాద్, శ్రీరంభట్ల శ్రీనివాస్, పెంటరి రాజు, పెంద్రి సురేష్ రెడ్డి, పెరవేణి లింగయ్య యాదవ్, శశి భూషణ్ కాచే, చొప్పకట్ల హనుమంతరావు, లైసెట్టి రాజు, మహిళా నాయకురాళ్ళు పెంద్రి రమాదేవి, శ్రీరంభట్ల సంతోషి, మారుపాక నిహారిక, ఆయేషా బేగం తదితరులు ఉన్నారు.

మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

కోరుట్ల,మార్చి 8 ,ప్రజా జ్యోతి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలో మహిళా పారిశుద్ధ కార్మికులను సన్మానించారు. శుక్రవారంపట్టణ పారిశుద్ధ్యంలోనీ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు చేసే సేవలు మరువరానివ ని సానిటరీ ఇన్స్పెక్టర్ గజానందు అన్నారు. వీరు పారిశుద్ధ విధులు నిర్వహిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడంలో పాత్ర వహిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ వారి సేవలను గుర్తించి వారిని గౌరవించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ మరియు మున్సిపల్ సిబ్బంది, మహిళా పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

బుర్ర కొండయ్య గౌడ్ బహుజన ఉద్యమ స్ఫూర్తి మరువ లేనిది

– మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్ని

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి 08: బుర్ర కొండయ్య గౌడ్ బహుజన ఉద్యమ స్ఫూర్తి మరువలేనిదని మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్ని అన్నారు.ఈ మేరకు శుక్రవారం ఎలిగేడు గ్రామానికి వెళ్లి బుర్ర కొండయ్య కుటుంబాన్ని పరమర్శించి కొండయ్య చిత్ర పటానికి పూలతో నివాళులు అర్పించారు. అనంతరం సురేందర్ సన్ని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని గౌడ కులస్తుల సమస్యల పట్ల ఎన లేని పోరాటాలు చేయడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అన్ని కులాలను కలుపుకొని ఉద్యమించిన గొప్ప బహుజన ఉద్యమ నాయకులు బుర్ర కొండయ్య గౌడ్ అని కొనియాడారు. అలాంటి ఉద్యమ నాయకులు మన మద్యన లేకపోవడం బాధాకరం అని, వారు లేని లోటు వారి కుటుంబానికే కాకుండ బహుజన ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఆయన వెంట మాదిగ శక్తి జిల్లా కన్వీనర్ కళ్ళే పల్లి రవి, దళిత నాయకులు కవ్వంపల్లి కొండయ్య లు ఉన్నారు.

పెద్ద శివాలయంలో పూజలు నిర్వహించిన ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ మార్చ్ 8 (ప్రజా జ్యోతి బ్యూరో) మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి శివరాత్రి సందర్భంగా ప్రసిద్ధి చెందిన పెద్ద శివాలయం లో పూజ అర్చన చేసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్ మరియు నాయకులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యం

చిన్న కోడూర్, మార్చి 8 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సూర్యకళమాట్లాడుతూ. మహిళలందరూఆర్థికఅభివృద్ధిగాఎదగాలి.మహిళల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుంది. గత ప్రభుత్వం చేయనిదిపనులు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనేపనులు సాధ్యమవుతున్నాయి అని అన్నారు. ఏర్పడిన మూడు నెలల లోపే ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.అతి త్వరలోనే మిగిలిన పథకాలు కూడా అమలు అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఆంకర్ మధు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ సామల సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్, బిసి సెల్ మండల అధ్యక్షుడు బంక చిరంజీవి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు అజయ్, యువజన కాంగ్రెస్ సిద్దిపేట అసెంబ్లీ కార్యదర్శి శ్రీనివాస్, మండల నాయకులు శ్రియెందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జనసంద్రమైన మంథని గోదావరి తీరం

– శివనామస్మరణతో ఊగిపోయిన శివసత్తులు

మంథని, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి) మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గోదావరి నదికి భక్తజనం పోటెత్తారు. గోదావరి భక్తజన సంద్రాన్ని తలపించింది. ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, ముత్తారం, రామగిరి, కమాన్ పూర్ మండలాల నుంచి భక్తులు గోదావరి స్నానాలకు తండోపతండాలుగా తరలివచ్చారు. గోదావరిలో అభ్యంగన స్నానాలు ఆచరించి దేవాలయాలు సందర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఒక దశలో భక్తులను అదుపు చేయడం పోలీసులకు కష్ట సాధ్యమైంది. గోదావరికి వచ్చి వెళ్లే రహదారి ట్రాఫిక్ తో కిక్కిరిసిపోవడంతో తోపులాట జరిగి భక్తులు అసహనం వ్యక్తం చేశారు. కార్లు, ఆటోలు, బైక్ లు అనుమతించడంతో కాలిబాటన వెళ్లే భక్తులకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు చాకచక్యంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. గోదావరి స్నాన ఘట్టాల వద్ద భక్తులు స్నానం చేయడానికి కుళాయిలు ఏర్పాటు చేశారు.మహిళలు బట్టలు మార్చుకోవడానికి తాత్కాలిక గదులు ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. మల్లన్న దేవునికి బోనాలు చెల్లించుకునే భక్తులు అసంఖ్యాకంగా రావడంతో మంథని పట్టణంలో వ్యాపార లావాదేవీలు జోరుగా సాగాయి. మంథని అంబేద్కర్ చౌక్ జన సందోహాన్ని తలపించింది. గతంలో కంటే కనీవినీ ఎరగని రీతిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు:
మహాశివరాత్రి సందర్భంగా గోదావరి నదికి పుణ్యస్నానాలు ఆచరించడానికి వస్తున్న భక్తులకు మంథని యూత్ కాంగ్రెస్ బస్ డిపో వద్ద అల్పాహారం ఏర్పాటు చేసింది. ఆర్యవైశ్య సంఘం పాలు పంపిణీ చేసింది. మణికంఠ టెంట్ హౌస్ యజమాని త్రాగు నీటిని సరఫరా చేశారు.

వేసంగికి సాగునీటి కొరత లేకుండా చూస్తాం

– రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు: డిఈఈ రమేష్

మంథని,మార్చి 8 (ప్రజా జ్యోతి) మంథని ప్రాంత రైతులు వేసంగి పంట సాగునీటి కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదని పంటకు సరిపడా నీళ్లు ఇస్తామని ఇరిగేషన్ బోర్డు రమేష్ తెలిపారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నీళ్లు చొప్పదండి మండలం రేవెళ్ల వరకు వచ్చాయని వాటిని ఎస్ఆర్బి ద్వారా ఎస్సారెస్పీ డి 83 కాలువకు మళ్ళి ఇస్తామని అన్నారు. ప్రస్తుతం జగిత్యాల కాకతీయ కాలువ జో – 1ద్వారా నీటి సరఫరా జరుగుతున్నదని అన్నారు. జోన్ – 1 నిలిపివేస్తే రేవెల్లకు నీళ్లు అందుతాయని అన్నారు. జగిత్యాల జోన్ టు ఓపెన్ చేసి రేవెళ్ల నుండి గుండారం చెరువుకు నీటిని తరలిస్తామని అన్నారు. గుండారం నుంచి ముత్తారం మండలం సీతంపేట వరకు మంథని మండలం ఖానాపూర్ వరకు సాగునీటిని సరఫరా చేస్తామని అన్నారు. మంథని ప్రాంత రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మంథని శివారు రెడ్డి చెరువుకు కూడా మైదుపల్లి శివారులో గల డి 83 కెనాల్ ద్వారా సాగు నీటిని సరఫరా చేస్తామని ఐబి డి ఈ రమేష్ తెలియజేశారు.

విద్యను మించిన ఆయుధం లేదు

– కాలాన్ని పెట్టుబడిగా వాడుకోవాలి – జీవితంలో మార్పు కావాలంటే ఓర్పు కావాలి

రాయపోల్ మార్చి8 (ప్రజా జ్యోతి): బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పు రావాలంటే విద్యను ఆయుధంగా నమ్ముకొని ముందుకు సాగాలని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ పేర్కొన్నారు.శుక్రవారం దౌల్తాబాద్ మండలం శౌరిపూర్ గ్రామానికి చెందిన చెన్న రాజు ఇటీవల వెలువడిన గురుకుల ఉపాధ్యాయ నియామకాలలో ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యాడు. ఆయనను ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికం జయించడానికి విద్య ఆయుధంగా వాడుకోవడం ద్వారా ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. డబ్బులు పెట్టుబడిగా పెట్టి వ్యాపారం చేయలేని వారు కాలాన్ని పెట్టుబడిగా పట్టుదలతో విద్యాపైకి మళ్లీస్తే తప్పకుండ మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఒక్క రోజుతో జీవితంలో మార్పు సాధ్యం కాదని ఓపికగా ముందుకు సాగితే జీవితంలో మార్పు అదే వస్తుందని పిలుపునిచ్చారు. మారుమూల గ్రామంలో చదువు కొనసాగించిన పట్టుదలతో ఉద్యోగం సాధించిన చెన్న రాజును యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. విద్యా ద్వారానే అంబేద్కర్ ప్రపంచ మేధావిగా పేరు పొందడని, ఆయన నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని పేర్కొన్నారు. సమసమాజ నిర్మాణం కోసం విద్యా పునాదిగా ఉపయోగ పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, రాయపోల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు,ఎస్ ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో శివరాత్రి శోభ

– కిటకిటలాడిన దేవాలయాలు – మొక్కులు చెల్లించుకున్న భక్తులు

రాయపోల్ మార్చి 8 (ప్రజా జ్యోతి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దౌల్తాబాద్.రాయపోల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శివాలయాలు భక్తులతో శుక్రవారం శివనామస్మరణ మార్మోగిపోయింది. ఉదయం నుంచి భక్తులు శివాలయాలకు చేరుకొని అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దౌల్తాబాద్ శంభుగుట్ట ఆలయంలో శివలింగానికి అభిషేకం చేయడానికి భక్తులు పోటెత్తారు. ఎత్తైన గుట్టపై ఉన్న స్వయంభు శంభు లింగేశ్వరుని దర్శించుకోవడానికి కింది నుంచి పై వరకు భక్తులు కాలినడకన చేరుకొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రాయపోల్ మండల కేంద్రంలోని శ్రీ ఉమా పార్టీశ్వర ఆలయంలో ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. వడ్డేపల్లి లోని వీరభద్ర స్వామి ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులుచెల్లించుకున్నారు. రాయపోల్ మండలంలోని రామారం గ్రామంలో భక్తుల జయ జయ ద్వాదల మధ్య మహాదేవుని కళ్యాణ మహోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆయా గ్రామాల్లో భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి సాయంత్రం మొక్కులు చెల్లించుకున్నారు. రెండు మండలాల్లో ఆలయాల్లో శివరాత్రి శోభను సంతరించుకుంది.

మహాశివరాత్రి పర్వదినాన
శివ పార్వతి కళ్యాణం

గంభీరావుపేట మార్చ్ 8 (ప్రజా జ్యోతి):బ్రహ్మంగారి దేవస్థానం లో మహాశివరాత్రి నీ పురస్కరించుకొని శివ పార్వతి కళ్యాణం ఘనంగా జరిపారు. గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ లోని బ్రహ్మంగారి దేవస్థానం లో మహాశివరాత్రి రోజున శివుడికి అభిషేకలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు రోజంతా జాగార తో భక్తి కీర్తనలు శివుని నామస్మరణలతో ఉంటారు.. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఉదయ్ భాను , ఆలయ చైర్మన్ తటి కొండ తిరుపతి చారి, విశ్వకర్మ సంఘం చైర్మన్ లక్ష్మీనారాయణ అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల వద్ద
మహిళా దినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్ మార్చ్ 8(ప్రజా జ్యోతి) అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సుల్తానాబాద్ లోని పంట పొలాల వద్ద మహిళా రైతులు కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి, నృత్యాలు చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు పాల్గొని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని కోరారు ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ కూకట్ల గోపి దుగ్యాల సంతోష్ రావు రౌతు సూరి, బండ మాధవి, గెల్లు వసంత తోపాటు పలువురు మహిళా రైతులు పాల్గొన్నారు.

పెన్సిల్ మొన పై శివలింగం నాగసర్పం

మల్యాల, మార్చి 8 (ప్రజాజ్యోతి) : మల్యాల మండల కేంద్రం కొత్తపేట కు చెందిన తడుక పవన్ పెన్సిల్ మొన పైన నాగసర్పం తో కూడిన శివలింగం ఆకారాన్ని చెక్కి మాహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతిభను చాటాడు.గతంలో బతుకమ్మ ఎత్తుకున్న మహిళ ఆకారాన్ని చెక్కి ప్రశంసలు అందుకున్న పవన్ భవిష్యత్తులో మరిన్ని కళాకృతులు ఆవిష్కరించాలని ఆకాంక్షిస్తూ పలువురు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

ఎమ్మెల్సీగా బరిలో ఉంటా చెన్నారం బాలస్వామి

మిడ్జిల్ మార్చి 8 (ప్రజా జ్యోతి) మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు బరిలో ఉంటానని బీ ఆర్ ఎస్ పార్టి జడ్పిటిసి శశిరేఖ భర్త చెన్నారం బాలస్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశం లో మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బహుజనలకు కాకుండా అగ్రవర్ణాలకు సీటు కేటాయించడంపై వ్యతిరేకించి ఎమ్మెల్సీగా బరిలో పోటీ చేసేందుకు ఈనెల 12వ తేదీన నామినేషన్ దాఖలు చేస్తానని అన్నారు అత్యధికంగా బీఆర్ఎస్ పార్టీకి జెడ్పిటిసి, ఎంపీటీసీల ఓటు బ్యాంకు వున్న కారణంగా మద్దతు కూడా కట్టుకొని తాను బరిలో నిలబడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జడ్పీటీసీలు ఎంపీటీసీలు తనకు మద్దతుగా ఉన్నారని బరిలో నిలిచి బహుజనుల సత్తా ఏమిటో చాటి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగన్ గౌడ్, వాడ్యాల అంజయ్య, సురేందర్, నర్సింహ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను తొలగించాలి

మిడ్జిల్ మార్చి 8 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని వెలుగొముల గ్రామానికి చెందిన చిర్ర శేఖర్ రెడ్డి శుక్రవారం వెలుగోముల గ్రామంలో ప్రభుత్వ భూములను ఆక్రమణకు గురి చేశారని వాటిని తొలగించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలో 98 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన వ్యక్తి గత ఐదు సంవత్సరాల క్రితం అక్రమంగా తన పేరుపై చేసుకుని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాల లబ్ధి పొందుతున్నారని ఆయన తెలిపారు ఇదేంటని సదరు వ్యక్తిని ప్రశ్నిస్తే నిన్ను చంపేస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పోలీసులకు పిర్యాదు చేసినట్లు అదేవిదంగా ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి పర్యటన పై కలెక్టర్ సమీక్ష

11న భద్రాచలం సీతారామచంద్రస్వామి దర్శించుకోనున్న సీఎం

మిథిలా స్టేడియంలో ఇంద్రమ్మ ఇల్లు పథకం ప్రారంభం

మణుగూరు భారీ బహిరంగ సభకు సన్నాహాలు

ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా ఏర్పాట్లు

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 8, ప్రజాజ్యోతి

ఈ నెల 11న జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఇందిరమ్మ ఇళ్ల పథక ప్రారంభం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, ఎస్పీ రోహిత్ రాజ్ జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుఇతర క్యాబినెట్ మంత్రులతో కలిసి భద్రాచలం పర్యటించనున్నారని తెలిపారు. ముందుగాసీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని, మిథిలా స్టేడియంలో ఏర్పాటుచేసిన జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొంటారని, తదుపరి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో మూడు వేలమంది ప్రజల సమక్షంలో

ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభిస్తారని, తదుపరి భోజన అనంతరం, మణుగూరులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీతో మాట్లాడుతూ హెలిపాడ్ ఏర్పాట్లు, భద్రత ఏర్పాట్లు, క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. హేలిపాడ్ వద్ద అంబులెన్స్, డాక్టర్లు, ఫైర్ ఇంజన్, మొదలగు అత్యవసర ఏర్పాట్లు చేయాలన్నారు. ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తో మాట్లాడుతూ కళ్యాణ మండపం వద్ద ఎలక్ట్రికల్, జనరేటర్, ఏసీల ఏర్పాటు వాహనాల పార్కింగ్ కోసం వసతి ఏర్పాట్లు పర్యవేక్షించలన్నారు.

ముఖ్యమంత్రి దైవదర్శనం, సమీక్షా సమావేశం, ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభోత్సవానికి వచ్చే ప్రజలకు సిట్టింగ్ అరేంజ్మెంట్, మంచి నీటి వసతి, పరిశుద్ధ శాఖాహార భోజన ఏర్పాట్లు చేయవలసిందిగా ఆర్డీవో భద్రాచలం ను ఆదేశించినైనది. సీతమ్మ సాగర్ ప్రాజెక్టుపై జరిగిన, జరగవలసిన పనులు పూర్తి నివేదిక సిద్ధం చేసుకోవాలని ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. బార్కేడింగ్ ఏర్పాట్లు, హెలిపాడ్ ఏర్పాట్లు, కుర్చీలు ఏర్పాట్లు, మణుగూరులో జరిగే బహిరంగ సభ, ఏర్పాట్లన్నీ క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు ను ఆదేశించారు. భద్రాచలం దేవస్థానం అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేసుకోవాలని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమాదేవిని ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం డిఆర్ఓ రవీంద్రనాథ్ ను అన్ని ఏర్పాట్లపై పర్యవేక్షించవలసిందిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ రవీంద్రనాథ్, డిఆర్డిఓ విద్యాచందన, జిల్లా పరిపాలన అధికారి గన్య, డిఎంహెచ్ఓ శిరీష, డీఎస్ఓ రుక్మిణి, భద్రాచలం ఆర్డీవో కే దామోదర్ రావు, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు , ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, ఇరిగేషన్ ఈఈ అర్జున్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మిత్రులే హంతకులు

- కలిసి మద్యం త్రాగారు.. ఆపై ఘర్షణ
- హత్యకు దారితీసిన గొడవ

పాల్వంచ, మార్చి 08, ప్రజాజ్యోతి :

ముగ్గురు మిత్రులు ఫూల్ గా మందు తాగారు. మద్యం సేవించిన అనంతరం వాగ్వివాదం చోటు చేసుకుని ఘర్షణకు దారి తీసింది. కర్రతో తలపై కొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధి ఉల్వనూర్ బంజరలోని కుంజా వెంకయ్య గుంపులో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పాల్వంచ గ్రామీణ పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. ఉల్వనూరు

బంజర కుంజా వెంకయ్య గుంపు కు చెందిన కల్తీ మల్లయ్య (47), జోగా రాము, పూనెం శివలు గురువారం రాత్రి కలిసి మద్యం సేవించారు. వీరి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుని ఘర్షణకు దారితీసింది. జోగా రాము కర్రతో మల్లయ్య తలపై కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృత దేహాన్ని రాము, శివలు ద్విచక్ర వాహనం పై తీసుకెలుతూ మద్యం మత్తులో శుక్రవారం తెల్లవారు జామున ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో మల్లయ్య మృతి చెందినట్లు గ్రామస్థులను నమ్మించారు. అనంతరం రాత్రికి రాత్రి మృతదేహాన్ని పూడ్చి పెట్టారు. మల్లయ్య మృతి అనుమానాస్పదంగా ఉండటంతో స్థానికులు గ్రామీణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై శ్రీనివాస్ పూర్తి స్థాయి కూపీ లాగడంతో హత్యోదంతం వెలుగు చూసింది. నిందితులను అదుపులోకి తీసుకున్న పాల్వంచ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా నాయకులను సన్మానించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, మార్చి 8, ప్రజాజ్యోతి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు శుక్రవారం మహిళా నాయకులకు స్థానిక ప్రజాభవన్ ఎమ్మెల్యే

క్యాంపు ఆఫీస్ నందు ప్రపంచ ఘనంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్చలు అందించి స్వీట్స్ తినిపించినారు. మహిళా దినోత్సవం జరుపుకుంటున్న ఆడపడుచులందరికి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు ఇంటికే పరిమితం కాకుండా ప్రజాసేవలో ముందుండి రాజకీయాల్లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ప్రతి మహిళా కార్యకర్తను పార్టీ గుర్తుంచుకుంటుందని రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజా సమస్యల పరిష్కారానికై ముందుకు సాగే వారికి పార్టీ ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీష్ రావు అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసహరించుకోవాలని. పిఆర్టియు ఉమ్మడి ఖమ్మం జిల్లా శాఖల అధ్వర్యంలో నల్ల బడ్జీలతో నిరసన

ఖమ్మం మార్చి 8 ప్రజా జ్యోతి.

పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి ఆదేశానుసారం పి.ఆర్.టి.యు ఉమ్మడి ఖమ్మం జిల్లా శాఖల అధ్వర్యంలో శు

క్రవారం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నల్ల బడ్జీలతో మాజీ మంత్రి హరీష్ రావు అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు . ఈ సందర్భంగా పి.ఆర్.టి.యు ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షులు మట్టా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను చిన్న చూపు చూసి అభాసుపాలు ఐన సంఘటన మరువొద్దని , ఇలాంటి సంఘటనలు పునరావృతం ఐతే భవిష్యత్తులో మీ పార్టీకి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో పిఆర్టియు ప్రధాన కార్యదర్శి కొమ్మినేని అనిల్ కుమార్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ అధ్యక్షులు బొళ్ళ సుధాకర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి ఎండీ జావేద్ మియా మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి జాతీయ అవార్డు

అభినందనలు తెలిపిన సంస్థ చైర్మన్ ఎన్. బలరాం

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 08, ప్రజాజ్యోతి

మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద గల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం జాతీయస్థాయిలో నీటి వినియోగ సామర్థ్యంలో అత్యుత్తమ యూనిట్

గా అరుదైన అవార్డును అందుకుంది. ప్రతిష్టాత్మక కౌన్సిల్ ఆఫ్ ఎన్విరో ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి న్యూఢిల్లీలో జరిగిన ద్వితీయ జాతీయస్థాయి అత్యుత్తమ థర్మల్ ప్లాంట్ల బహుమతి ప్రదానోత్సవ వేడుకలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బెస్ట్ నేషనల్ వాటర్ ఎఫిషియంట్ యూనిట్ అవార్డును అతిథులు అందజేశారు.

జాతీయ స్థాయిలో 500 మెగావాట్ల పై బడిన సామర్థ్యం గల సుమారు 150 ప్రభుత్వ, ప్రైవేట్ రంగ విద్యుత్ కేంద్రాలలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఈ అవార్డును సాధించడం పట్ల సంస్థ చైర్మన్, ఎండి ఎన్ .బలరామ్ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి. సత్యనారాయణ రావు హర్షం వ్యక్తం చేశారు. సాధారణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఒక గంటలో ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పాదనకు గరిష్టంగా మూడు ఘనపు మీటర్ల నీటిని వినియోగించడాన్ని ఒక ప్రామాణికంగా సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వారు సూచిస్తుంటారు. సాధారణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఈ ప్రమాణాన్ని దాటే నీటి వినియోగం ఉంటూ ఉంటుంది. అయితే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం తాను తీసుకున్న ప్రత్యేక చర్యలు, వినియోగిస్తున్న సాంకేతికత వలన ఒక గంటలో మెగావాట్ విద్యుత్ ఉత్పాదనకు నిర్దేశించిన ప్రమాణాల కన్నా తక్కువగా అనగా 2.8 ఘనపు మీటర్ల నీటిని మాత్రమే వినియోగిస్తోంది. దీనితో ఈ అవార్డును జాతీయస్థాయిలో దక్కించుకుంది. గతంలో కూడా ఈ తరహా అవార్డులను ఇదే ప్లాంటు పలుమార్లు అందుకుంది. ప్రత్యేక శ్రద్ధ– ఆధునిక సాంకేతికత తో గుర్తింపు విద్యుత్ ఉత్పాదనకు అతి తక్కువ నీటిని

వినియోగించుకోవడం కోసం సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ముఖ్యంగా హైడ్రోబిన్ సిస్టం వినియోగించడం వల్ల నీటి వినియోగం తక్కువగా ఉంటుంది. అలాగే జీరో లిక్విడ్ డిస్చార్జి (జెడ్.ఎల్.డి) వ్యవస్థలను కూడా నిర్వహించడం వల్ల ప్లాంట్ లో వివిధ విభాగాల నుంచి బయటకు విడుదలవుతున్న అపరిశుభ్ర నీటిని సైతం పూర్తి స్థాయిలో శుద్ధి చేస్తున్నారు. తిరిగి వినియోగిస్తున్నారు. అలాగే ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే ఫ్లై యాష్ ను ఎప్పటికప్పుడు బయటకు రవాణా చేస్తూ ఉండటం వల్ల ఈ ప్రక్రియకు వాడాల్సిన నీటిని కూడా పొదుపు చేయగలుగుతున్నారు. నిరంతరాయంగా నీటి నాణ్యత, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలోనే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం "బెస్ట్ వాటర్ ఎఫిషియెంట్ ప్లాంట్" గా ఎంపికైంది. ఈ అవార్డును సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం తరఫున అధికారులు కె చంద్రలింగం, ఎల్. జె. వి సుబ్బారావు , ఐ ఆర్ ఈ డి మాజీ డైరెక్టర్ నుంచి అందుకున్నారు. ఇదిలా ఉంటే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నూరు శాతం పర్యావరణహిత ప్లాంట్ గా రూపుదిద్దడం కోసం సుమారు 696 కోట్ల రూపాయల వ్యయంతో ఫ్లూ గ్యాస్ డి సల్ఫురైజేషన్ (ఎఫ్.డి.జి) అనే వ్యవస్థను కూడా సింగరేణి సంస్థ ఏర్పాటు చేస్తోంది. త్వరలో నిర్మాణం పూర్తి కావస్తోంది . ఇటువంటి భారీ నిర్మాణాన్ని చేపట్టిన తొలి ప్రభుత్వ సంస్థగా సింగరేణి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందనుంది.

తీర్థాల సంగమేశ్వరుడు, కూసుమంచి గణపేశ్వరాలయాలను సందర్శించిన దయాకర్ రెడ్డి దంపతులు.

నియోజకవర్గ ప్రజలందరినీ చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు :

ఖమ్మంరూరల్ మార్చి 8 ప్రజాజ్యోతి.

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పాలేరు నియోజకవర్గంలోని పలు శైవక్షేత్రాలను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాలలోని సంగమేశ్వరుని ఆలయం, కూసుమంచిలోని గణపేశ్వరాలయం, జక్కేపల్లిలోని బాల కోటేశ్వరస్వామి ఆలయాలను సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. కూసుమంచిలో శివలింగానికి పాలాభిషేకం చేసి, భక్తుల

కోసం ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత నియోజకవర్గంలోని పలు శివాలయాలను సందర్శించి.. నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ పరమేశ్వరుడిని మొక్కుకున్నారు. మంత్రి పొంగులేటి ప్రత్యేక శ్రద్ధతో అన్ని ఆలయాల వద్ద విస్తృత ఏర్పాట్లు చేయించారని దయాకర్ రెడ్డి తెలిపారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేలా నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టారని అన్నారు. జాతరల్లో లోటుపాట్లు తలెత్తకుండా సంబంధిత అధికారులతో సమీక్షిస్తున్నారని వివరించారు. భక్తులంతా సంతోషంగా స్వామివారిని దర్శించుకుని, సురక్షితంగా ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. దయాకర్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు తదితరులు ఉన్నారు.

ఈశ్వరా...పరమేశ్వరా...!

గణపేశ్వరాలయాలను సందర్శించిన దయాకర్ రెడ్డి దంపతులు నియోజకవర్గ ప్రజలందరినీ చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు

కూసుమంచి మార్చి08 ప్రజా జ్యోతి

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పాలేరు నియోజకవర్గంలోని

పలు శైవక్షేత్రాలను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. కూసుమంచిలోని గణపేశ్వరాలయం, జక్కేపల్లిలోని బాల కోటేశ్వరస్వామి ఆలయాలను సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. కూసుమంచిలో శివలింగానికి పాలాభిషేకం చేసి, భక్తుల కోసం ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత నియోజకవర్గంలోని పలు శివాలయాలను సందర్శించి.. నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ పరమేశ్వరుడిని మొక్కుకున్నారు. మంత్రి పొంగులేటి ప్రత్యేక శ్రద్ధతో అన్ని ఆలయాల వద్ద విస్తృత ఏర్పాట్లు చేయించారని దయాకర్ రెడ్డి తెలిపారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేలా నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టారని అన్నారు. జాతరల్లో లోటుపాట్లు తలెత్తకుండా సంబంధిత అధికారులతో సమీక్షిస్తున్నారని వివరించారు. భక్తులంతా సంతోషంగా స్వామివారిని దర్శించుకుని, సురక్షితంగా ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. దయాకర్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద ముస్లింలకు రంజాన్ కిట్స్ పంపిణీ..

ఖమ్మం మార్చ్ 8 ప్రజా జ్యోతి.

పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షల అనంతరం పండుగ పర్వదినోత్సవాన్ని నిర్వహించు కోవడానికి

పేదలకు రంజాన్ కిట్స్ పంపిణీ కార్యక్రమం ఎంతో పుణ్యకార్యమని, ఇటువంటి మంచి కార్యక్రమంలో తన చేతులమీదుగా వీటిని అందజేసే అవకాశాన్ని కల్పించడం ఎంతో సంతోషకరంగా ఉందని, తనజన్మధన్యమైనట్లు భావిస్తున్నానని ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజశేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్ఎస్పి కాలనీలో గల మక్కా మసీద్ లో మర్కజుల్ దావత్ ఇర్షాద్ ప్లే శ్ గ్రోవ్ డాట్ లండన్ , అవామె వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ సౌజన్యంతో సుమారు నాలుగువేల రూపాయల ఖరీదు చేసి రంజాన్ కిట్స్ ను పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తనజీవితంలో తొలిసారిగా ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.. కార్యక్రమ నిర్వాహకులు హాఫిజ్ జవ్వాద్ అహ్మద్ తనను ఈకార్యక్రమానికి ఆహ్వానించటం తన అదృష్టంగా భావిస్తున్నా నన్నారు. వచ్చే రంజాన్ సమయానికి తాను స్వయంగా తనఖర్చులతో రంజాన్ కిట్స్ ను పంపిణీ చేస్తానని పేర్కొన్నారు. ఓవైపు మహిళా దినోత్సవం ఇంకోవైపు మహాశివరాత్రితో పాటు శుక్రవారం రోజున ఈ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా ఉందన్నారు. అవామే హింద్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ బాధ్యులు హఫీజ్ జవ్వాద్ అహమ్మద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదేవిధంగా పేదలకు, వారు కూడా రంజాన్ ఆచరించేటట్టు అందజేస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షుడు అలీ ఖాన్ , మక్కా మజ్జిద్ ఇమామే ఖతిబ్ హాఫిజ్ సలీం , డాక్టర్.వంశీ , సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ షఫి, టి.యు.డబ్ల్యూ.జే. టీజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా ఖమ్మం జిల్లా అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ జానీపాషా, కృష్ణవాసు, కే.నరసింహారావు, ఎమ్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

గేటు కారేపల్లి శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు.

కారేపల్లి, మార్చి 8 ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి వారిని శుక్రవారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాళోత్ మాలోత్ రాందాస్ నాయక్ దర్శించుకున్నారు. ఎమ్మెల్యే కి ఆలయ ధర్మకర్త, ట్రస్టీ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, ఇ ఓ, కే. వేణుగోపాలాచార్యులు, ఆలయ పూజారి సురేష్ శర్మ ఆధ్వర్యంలో మేళతాళాలతో ఆలయ సాంప్రదాయ ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యేని శాలవాలతో ఘనంగా సన్మానించారు. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ మేకల తండా గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బానోత్ రామమూర్తి, గుగులోత్ భీముడు, గుగులోత్ శ్రీను నాయక్ ,సురేందర్ మనియార్, కడియాల సుధాకర్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి వీర ప్రతాప్ (టోనీ), మేదరి రాజా , ఎంపీటీసీ ఆలోత్ ఈశ్వరి బాయి నందరాజ్, తోటకూరి శోభారాణి, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, బోడ సేట్రాం, పరస సనత్ కుమార్, హైకోర్టు లాయర్ పర్సా అనంత నాగేశ్వరరావు, గుడిపూడి నరసయ్య, సాయిని తిరుపతయ్య , చెరుకూరి వెంకటేశ్వర్లు, జక్కుల కుమార్, గేట్ కారేపల్లి యువకులు, భక్తులు కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటి సభ్యులు, అధికారులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను తొలగించాలి

మిడ్జిల్ మార్చి 8 (ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని వెలుగొముల గ్రామానికి చెందిన చిర్ర శేఖర్ రెడ్డి శుక్రవారం వెలుగోముల గ్రామంలో ప్రభుత్వ భూములను ఆక్రమణకు గురి చేశారని వాటిని తొలగించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలో 98 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన వ్యక్తి గత ఐదు సంవత్సరాల క్రితం అక్రమంగా తన పేరుపై చేసుకుని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాల లబ్ధి పొందుతున్నారని ఆయన తెలిపారు ఇదేంటని సదరు వ్యక్తిని ప్రశ్నిస్తే నిన్ను చంపేస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పోలీసులకు పిర్యాదు చేసినట్లు అదేవిదంగా ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

మహిళా దినోత్సవ ఘనత..

మొదటిపేజీ తరువాయి..

శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ కావడం సంతోషకరమైన విషయమన్నారు. సామాజిక సేవలో సుధామూర్తిది స్ఫూర్తిదాయక ముద్ర అని కొనియాడారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్య సహా విభిన్న రంగాలకు సుధా జీ చేసిన కృషి అపారమైనదని ప్రశంసించారు. సుధామూర్తి లాంటి

వ్యక్తి రాజ్యసభలో ఉండటం నారీ శక్తికి ఒక శక్తివంతమైన నిదర్శనం అని కొనియాడారు. ఎగువ సభకు నామినేట్ అయిన సుధామూర్తికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రపతి కోటాలో ఆమె పెద్ద సభలో అడుగు పెట్టబోతున్నారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్యతో సహా విభిన్న రంగాలకు సుధా మూర్తి చేసిన కృషి అపారమైనదని ప్రధాని మోదీ కొనియాడారు. మన దేశం విధిని రూపొందించడంలో మహిళల శక్తి, సామర్థ్యాన్ని ఉదాహరణగా చూపుతుందన్నారు. ఆమెకు ఫలవంతమైన పార్లమెంటు పదవీకాలం కావాలని ఆకాంక్షించారు ప్రధాని మోదీ. ఒక ఉపాధ్యాయురాలుగా ప్రస్థానం ప్రారంభించిన సుధామూర్తి ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ఆమె భర్త ఎన్ఆర్ నారాయణ మూర్తి ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు. సుధా మూర్తి రచయిత, దాతృత్వాన్ని నమ్ముతారు. 2006లో ఆమె చేసిన సామాజిక సేవకు గానూ ప్రభుత్వం భారతదేశపు నాల్గవ అత్యున్నత పౌర పురస్కారం పద్మశ్రీని అందుకున్నారు. 2023లో ఆమెకు భారతదేశపు మూడవ అత్యున్నత పౌర పురస్కారం పద్మ భూషణ్ కూడా లభించింది.

ఏటా జాబ్ క్యాలెండర్!

నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త
ఇక ఏటా జాబ్‌క్యాలెండర్ విడుదల
యూపిపిస్సీ తరహాలో నియామకాలు

హైదరాబాద్,మార్చి8: తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు రేవంత్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఏళ్లకు ఏళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయనున్నారు. ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సీ తరహాలో నిర్ణీత కాలవ్యవధి తో ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయనుంది. ఇకపై ఏటా జనవరి 1వ తేదీన టీఎస్‌పీఎస్సీ, గురుకుల, పోలీసు, వైద్య నియామక బోర్డుల ఆధ్వర్యంలో జాబ్ క్యాలెండర్లు ప్రకటించాలని ప్రభుత్వం భావిస్తోంది. టీఎస్పీయస్సీ గ్రూప్-1, 2, 3, 4లతో పాటు అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాల ఖాళీల వివరాలను ప్రకటనలు వెలువరించడం వల్ల నిరుద్యోగులు ప్రణాళికాబద్ధంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేం దుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో ప్రామాణిక రాష్ట్రస్థాయి ముసాయిదా జాబ్ క్యాలెండర్‌ను సిద్ధం చేస్తున్నారు. దీన్ని త్వరలోనే ప్రభుత్వ అనుమతి కోసం పంపించనుంది. ప్రభుత్వం అనుమతి వచ్చిన వెంటనే.. ఈ ఏడాది నుంచే జాబ్ క్యాలెండర్ అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. యూపీఎస్సీ, ఎస్ఎస్సీ, కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరహాలో ఏటా తెలంగాణలో కూడా రాష్ట్ర జాబ్ క్యాలెండర్ విధానాన్ని అమల్లోకి తీసుకువస్తామని కొత్త ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించింది. ముందుగా ప్రకటించిన ప్రకారంగా ఆయా విభాగాల్లోని రాష్ట్రస్థాయి ఉద్యోగాలకు ప్రామాణిక జాబ్ క్యాలెండర్ సిద్ధం చేయాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది. జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన తరువాత ఏ నెలలో ఏ నోటిఫికేషన్ ఇస్తారు. ఏయే నెలల్లో పరీక్షలు జరుగుతాయి.నియామక పక్రియ ఎప్పుడు పూర్తవుతుందనే విషయాలను అందులో స్పష్టంగా తెలియజేస్తారు. జాబ్ క్యాలెండర్‌లో ఇచ్చిన తేదీల మేరకు ఆయా గడువు తేదీల్లోగా నియామకాలు పూర్తవుతాయి. దీనిపై ప్రభుత్వ విభాగాధి పతుల సలహాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తీసుకుంటోంది. సర్వీసు నిబంధనలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడంతోపాటు, ఖాళీల గుర్తింపు, ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవడంలో ఎదురయ్యే ఇబ్బందులు వంటి తదితర అంశాలను తెలుసుకుంటోంది. జాబ్ క్యాలెండర్ అమల్లోకి వస్తే.. టీఎస్‌పీఎస్సీ, పోలీసు, గురుకుల, వైద్యఆరోగ్య నియామక బోర్డుల నుంచి యేటా ఉద్యోగ ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది.

మల్లప్పగుట్టపై వైభవంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణం, కమ్యూనియం

కమనీయంగా మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం.
హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు.
ఆలయ ప్రాంగణంలో ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు.
భక్తుల సౌకర్యార్థం విశాల వసతులు.
యజ్ఞం, హెూమాలు, స్వామివారిని దర్శించుకున్న భక్తులు.
భక్తులతో నిండిపోయిన మల్లప్ప గుట్ట.

(ప్రజా జ్యోతి మార్చ్08/ తలకొండపల్లి)

తలకొండపల్లి. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చెన్నారం గ్రామపంచాయతీ సమీపంలోని మల్లప్ప గుట్టపై కొలువైన శ్రీ మల్లికార్జున స్వామిగా పిలువబడే పార్వతీ పరమేశ్వర కళ్యాణం శుక్రవారం కన్నుల పండుగగా వైభవంగా

జరిగింది. ప్రతి ఏటా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ మల్లప్ప గుట్టపై వారం రోజులపాటు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామివారికి ఆలయ ప్రాంగణంలో కళ్యాణోత్సవాన్ని ఏర్పాటు చేశారు. పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను పట్టు వస్త్రాలు ధరించి మంటపానికి తీసుకొచ్చారు. ఈ కళ్యాణంలో మాధవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏమి రెడ్డి ప్రియాంక రంగారెడ్డి, ఏమి రెడ్డి గౌరీ శ్రీనివాసరెడ్డి దంపతులు కూర్చుని పచ్చని పందిరిలో మేళ తాళాలు, వేదమంత్రాలతో అర్చకులు గోపాల శర్మ, నాయన చారి, విశ్వేశ్వర చారి ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. ఈ కళ్యాణోత్సవానికి ముఖ్య అతిథులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్రఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్,మాజీ మార్కెట్ చైర్మన్ నాలపురం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి లు హాజరై కళ్యాణాన్ని తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అతిథులను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ కళ్యాణాన్ని తిలకించడానికి సమీప గ్రామాలతో పాటు, పక్క మండలాలు ఆమనగల్, కర్తాల్, మాడుగుల గ్రామాల నుండి భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తలంబ్రాలతో స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ ప్రాంగణాన్ని చదును చేసి చలువపందిర్లు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద సంఖ్యలో సత్యనారాయణ స్వామివారి వ్రతాలు నిర్వహించుకున్నారు. అదేవిధంగా ఆలయంలో హెూమం, యజ్ఞం కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని పల్లకిలో ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. బ్రహ్మోత్సవాలకు హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, చైర్మన్ కౌశల్య, అధ్యక్షులు పాండయ్య, కార్యదర్శి మల్లారెడ్డి, పెంటారెడ్డి, మాల్యా నాయక్, రాజు నాయక్, రమేష్ నాయక్, శేఖర్ రెడ్డి, చెన్నారం మాజీ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ వందన శ్రీనివాస్ రెడ్డి, చుక్కాపురం మాజీ సర్పంచ్ దాసరి కిష్టమ్మ, ఉప సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి, వరలక్ష్మి రామాంజనేయులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు వెంకట్రామిరెడ్డి, రమేష్ యాదవ్, కడమోని శ్రీశైలం, బండి రఘుపతి, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, ఎంపీటీసీ జోగు రమేష్, సిఐ ప్రమోద్ కుమార్, ఎస్ఐ శ్రీకాంత్, లైన్స్ క్లబ్ చైర్మన్ వెంకటేశ్వర గౌడ్ తదితరులున్నారు.

ఎన్నికలొచ్చినప్పుడే రాజకీయాలు..

మొదటిపేజీ తరువాయి..

ఎంజీబీఎస్, దారుల్ షిఫా జంక్షన్, పురానా హవేలీ, ఇత్తేబాద్ చౌక్, అలీ

జాకోట్ల, మీర్ మోమిన్ దర్గా, హరిబౌలీ, శాలిబండ, షంషీర్ గంజ్, అలియా బాద్ ప్రాంతాల మీదుగా ఫలక్ నుమా వరకు ఈ మెట్రో లైన్ నిర్మాణం జరగనుంది. సాలర్ జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, ఫలక్ నుమా ఏరియాల్లో స్టేషన్లను నిర్మించనున్నారు. మతపరమైన చారిత్రక కట్టడాలకు డ్యామేజీ లేకుండా రోడ్డు విస్తరణను 100 ఫీట్లకే పరిమితం చేశారు. స్టేషన్ల వద్ద రోడ్డును 120 ఫీట్లకు విస్తరించాలని నిర్ణయించారు. ఈ లైన్ అందుబాటులోకి వస్తే చార్మినార్,సాలర్ జంగ్ మ్యూజియం వంటి చారిత్రక కట్టడాలను చూసేందుకు పర్యాటకులకు సౌకర్యంగా ఉటుంది. శంకుస్థాపన కార్యక్రమంలో సిఎం వెంట ఎంపీ అసదుద్దీన్ తదితరులు ఉన్నారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్ నుమా వరకు మెట్రోను పొడగించనున్నారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్ల పొడవునా ఈ రైలుమార్గంలో 5 మెట్రో స్టేషన్లు ఉంటాయి. దీనికి రూ.2 వేల కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. నిర్మాణం పూర్తయితే సికింద్రాబాద్ నుంచి జేబీఎస్, ఎంజీబీఎస్ మీదుగా పాతబస్తీకి ప్రయాణం చేయొచ్చు. సాలార్ జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, షంషీర్ గంజ్, ఫలక్ నుమా మెట్రో స్టేషన్లు ఉంటాయి. మత పరమైన నిర్మాణాలకు ఆటంకాలు సృష్టించకుండా మెట్రో నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. కేటాయించిన నిధుల్లో రూ.వెయ్యి కోట్లు స్థల సేకరణకే వెళ్తాయని అధికారులు చెబుతున్నారు. ఓల్డ్ సిటీ మెట్రో అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ కష్టాలు తీరడంతోపాటు పాతబస్తీ మరింత అభివృద్ధి దిశలో దూసుకుపోతుందని అంటున్నారు.

నగరం శిఖలో డబుల్ డెక్కర్ కారిడార్

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ రెడ్డి కడ్లకోయ జంక్షన్ సమీపంలో శనివారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ పై తర్వాత మెట్రో మార్గం నిర్మించనున్నారు. ఈ రకంగా నగరంలో తొలి డబుల్ డెక్కర్ కారిడార్‌కు నేడు నాంది ప్రస్థానం ప్రారంభం కానుంది. హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు మేడ్చల్-మల్కాజిగిరి, మెదక్, కామారెడ్డి, నిర్మల్-ఆదిలాబాద్ మీదుగా సాగే ఎన్‌హెచ్-44పైన జంట

నగరాల్లో విపరీతమైన వాహన రద్దీతో నగర ప్రజలు, ప్రయాణికులు నిత్యం పలు అవస్థలు పడుతున్నారు. ఈ మార్గంలో సికింద్రాబాద్‌లో రహదారి విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్‌కు కంటోన్మెంట్ ప్రాంతంలోని నిబంధనలు ఆటంకంగా మారాయి. సమస్య పరిష్కారానికి గత పాలకులు చిత్తశుద్ధి చూపకపోగా, వ్యక్తిగత అహం, రాజకీయ ప్రయోజనాలే పరమావధిగా భావించడంతో రక్షణ శాఖ నుంచి అనుమతులు సాధించలేకపోయారు. 2019లో మల్కాజిగిరి ఎంపీగా ఎన్నికైన రేవంత్ రెడ్డి ఆ మరుక్షణం నుంచే ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. సికింద్రాబాద్ ప్రాంతంలో రహదారుల విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో రక్షణ శాఖ స్టాండింగ్ సభ్యునిగా ఉన్న రేవంత్ రెడ్డి ఆ కమిటీ సమావేశాల్లోనూ కంటోన్మెంట్ ప్రాంతంలో రహదారుల విషయంలో ప్రజలు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులపై చర్చను కొనసాగించేవారు. ఇటీవల శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో ఈ అంశంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది జనవరి అయిదో తేదీన స్వయంగా కలిసి రాజధాని నగరంలో కంటోన్మెంట్ ప్రాంతంలో రహదారుల విస్తరణ రక్షణ శాఖ భూములు తమకు అప్పగించాలని, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి స్పందించిన రక్షణ శాఖ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అంగీకరిస్తూ మార్చి ఒకటో తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపింది. వెంటనే రంగంలోకి దిగిన రాష్ట్ర ప్రభుత్వం ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఎన్‌హెచ్-44పై సికింద్రాబాద్‌లోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి మొదలై తాడ్‌బండ్ జంక్షన్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీ ఫాం రోడ్డు వద్ద ముగుస్తుంది. ఈ మొత్తం కారిడార్ పొడవు 5.320 కిలోమీటర్లు. ఇందులో ఎలివేటెడ్ కారిడార్ 4.650 కిలోమీటర్లు ఉంటుంది. అండర్ గ్రౌండ్ టన్నెల్ 0.600 కి.మీ ఉంటుంది. మొత్తం 131 పియర్స్ (స్తంభాలు) ఉంటాయి. మొత్తం ఆరు వరుసల్లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. ఎలివేటెడ్ కారిడార్‌పైకి రాకపోకలు సాగించేందుకు వీలుగా బోయినపల్లి జంక్షన్ సమీపంలో ఇరువైపులా (0.248 కి.మీ. వద్ద), (0.475 కిలోమీటర్ వద్ద) రెండు చోట్ల ర్యాంపులు నిర్మిస్తారు%శా% ఇది పూర్తయిన తర్వాత ఈ ఎలివేటెడ్ కారిడార్‌పై మెట్రో మార్గం నిర్మించనున్నారు. ఫలితంగా ఆ మార్గంలో ప్రయాణం మరింత క్షేమంగా, వేగంగా, సుఖవంతంగా సాగనుంది. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్న ప్రాంతంలో ప్యారడైజ్ జంక్షన్ వద్ద రోజుకు సగటున 1,57,105 వాహనాలు (ప్యాసింజర్ కార్ యూనిట్ ఫర్ డే -పీసీయూ) పయనిస్తుంటే, ఓఆర్ ఆర్ జంక్షన్ సమీపంలో 72,687 వాహనాలు పయనిస్తున్నాయి. ఇరుకైన రహదారి కావడం, ఇంత పెద్ద మొత్తంలో వాహన రాకపోకలతో నిత్యం వాహనదారులు, ఆయా ప్రాంతాల ప్రజలు నిత్యం నానా అవస్థలు పడుతున్నారు. తరచూ రహదారి ప్రమాదాలతో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. అత్యవసర సమయాల్లో గమ్యాన్ని చేరుకోలేక ప్రయాణికులు తీవ్ర ఒత్తిడి, అసహనానికి గురవుతున్నారు. వాహన రద్దీతో గంటలకొద్ది ట్రాఫిక్ నిలిచిపోతుండడంతో ఇంధనానిని భారీగా వ్యయం అవుతోంది. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో సమయం కలిసిరావడంతో పాటు ఇంధనంపై అయ్యే వ్యయం తగ్గుతుంది. ప్రమాదాల సంఖ్య తగ్గిపోనుంది.

హైదరాబాద్ 13 వ ఎడిషన్ క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

ఎన్ జైదీప్ రెడ్డి, ప్రెసిడెంట్ ఎలెక్ట్ బి జగన్నాథరావు, జనరల్ సెక్రట రీ, క్రెడాయ్ హైదరాబాద్ కొత్తప ల్లి రాంబాబు ప్రాపర్టీ షో కన్వీన ర్, వైస్ ప్రెసిడెంట్ క్రెడాయ్ హైదరాబాద్. క్రెడాయ్ హైదరాబా ద్ ప్రాపర్టీ షో 2024 డెవలప ర్లు, మెటీరియల్ విక్రేతలు, ని పుణులు, ఆర్థిక సంస్థలతో సహా నిర్మాణ పరిశ్రమలోని వా టాదారులకు సమగ్ర వేదికగా పనిచేస్తుంది. హాజరైన వారు వారి ప్రాధాన్యతలు, అవసరాల కు అనుగుణంగా అపార్ట్ మెంట్‌లు, విల్లాలు, ప్లాట్లు,వాణిజ్య స్థలాలతో సహా విభిన్నమైన రె రా రిజిస్టర్డ్ ప్రాపర్టీలను అన్వేషించవచ్చు. క్రెడాయ్ హైదరా బాద్ ప్రాపర్టీ షో 2024 డెవల పర్లు, మెటీరియల్ విక్రేతలు, నిపుణులు, ఆర్థిక సంస్థలతో సహా నిర్మాణ పరిశ్రమలోని వా టాదారులకు సమగ్ర వేదికగా పనిచేస్తుంది. హాజరైన వారు వారి ప్రాధాన్యతలు, అవసరా లకు అనుగుణంగా అపార్ట్‌మెంట్‌లు, విల్లాలు, ప్లాట్లు, వాణి జ్య స్థలాలతో సహా విభిన్నమైన రేరా రిజిస్టర్డ్ ప్రాపర్టీలను అన్వేషించవచ్చు.ఈ మూడు-రోజుల ఈవెంట్ పరిశ్రమ ఆటగాళ్లకు వారి తాజా ప్రాజెక్ట్‌లు, ఆవిష్క రణలు, ఆఫర్‌లను ప్రదర్శించ డానికి అవకాశాన్ని అందిస్తుం ది. కాబోయే గృహ కొనుగోలు దారుల కోసం సమాచారంతో నిర్ణయం తీసుకోవడాన్ని సుల భతరం చేస్తుంది. అదనంగా, ఇది హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో నెట్‌వర్కింగ్, నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్, సహకారాన్ని ప్రోత్స హిస్తుంది. వృద్ధి ఆవిష్కరణ ల ను ప్రోత్సహిస్తుంది. ప్రాపర్టీ షో రెండవ రోజు తెలంగాణా ప్రభు త్వంలోని ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు %ఉ% వాణిజ్యం, శాసనసభ వ్యవహా రాల మంత్రి డి శ్రీధర్ బాబు, రాబోయే కాలంలో రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధి, ఉపాధి అవ కాశాలను హైలైట్ చేస్తారు. ఐదు సంవత్సరాలు.మూడవ రోజు, తెలంగాణ ప్రభుత్వ ఆర్థి క %ఉ% ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి బి విక్రమార్క మల్లు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరవుతారు.

ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు అన్యాయం

మొదటిపేజీ తరువాయి..

మహిళలకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. జీవో 3 వల్ల మహిళలకు కేవలం 12 శాతం మాత్రమే ఉద్యోగాలు వస్తాయని, మహిళలకు అన్యాయం జరిగే ఈ జీవోపై అవసరం అయితే సుప్రీం కోర్టుకైన వెళ్ళాలని కవిత పిలుపుపిచ్చారు. మహిళా వ్యతిరేక ప్రభుత్వంగా రేవంత్ రెడ్డి సర్కార్ మారుతోందన్నారు. పీజీటీ, జెఎల్ పోస్టుల్లో కూడా అన్యాయం జరుగుతోందన్నారు. ప్రజలను కలవటం లేదని కేసీఆర్‌ను విమర్శించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు ప్రజలకు కనడపడం లేదని ప్రశ్నించారు. ఆయన ఢిల్లీ నేతలనే కలుస్తారని.. ఇక్కడ ప్రజలను కలవరని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సం రోజు ధర్నా చేయాల్సి రావడం సిగ్గుచేటని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సంతోషంగా సంబురాలు చేసుకునే ఉమెన్స్ డే రోజున ఆడబిడ్డల ఉద్యోగాలకై ధర్నాలు చేసే దౌర్భాగ్యపు స్థితిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ మహిళలకు అనేక హక్కులు కల్పించారని చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత 33 శాతం రిజర్వేన్‌ను పెంచుకున్నా మన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లక్షకుపైగా ఉద్యోగాలు కల్పించుకున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల విషయంలో మాట తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గతంలో వ్యక్తిగతంగా చనిపోయిన ఆడబిడ్డలను అడ్డుపెట్టుకుని రేవంత్ రెడ్డి రాజకీయం చేశాడని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో దొరికిన వ్యక్తి మహిళల ఉద్యోగాల విషయంలో కోత విధించారన్నారు. వికలాంగులు, మహిళలకు తోడు ఉండకుండా ఎవరికి తోడు ఉంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. మహిళలను కాస్త ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని చెప్పారు. ఆడబిడ్డలకు అన్యాయం జరిగే ఏ ఒక్క కార్యక్రమం బీఆర్ఎస్ చేయలేదని వెల్లడించారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లలకు వ్యతిరేకంగా జీవో 3 తెచ్చిందని విమర్శించారు. ఈ జీవో వల్ల ఉద్యోగాల్లో అమ్మాయిలకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే ఈ జీవోను రద్దుచేసి, హైకోర్టులు పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా వ్యతిరేక విధానాలతో ముందుకువెళ్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలకు వ్యతిరేకంగా ఏ నిర్ణయం తీసుకున్నా నిలదీస్తామని స్పష్టం చేశారు. జీవో 3 వల్ల గురుకులాల్లో మహిళలకు 12 శాతం ఉద్యోగాలే వచ్చాయన్నారు. తనకే అన్ని చట్టాలు తెలుసున్నట్టు సీఎం రేవంత్ వ్యవహరిస్తారని చెప్పారు. మహిళలకు 33 శాతం ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి రేసు గుర్రం కాదని.. గుడ్డి గుర్రమని ఎమ్మెల్సీ కవిత విమర్శలు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి మూన్నెళ్ళ ముఖ్యమంత్రి అంటూ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు జరుగుతున్న అన్యాయం, జీ ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళల వాటా మహిళకు రావాలని.. గత ప్రభుత్వం అమలు చేసిన రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు ఇచ్చిన మాట తప్పారన్నారు. ఒక అమ్మాయి చనిపోతే రాజకీయానికి వాడుకున్నారని మండిపడ్డారు. కోర్టు తీర్పు పేరు చెప్పి రేవంత్ రెడ్డి తప్పించుకున్నా రన్నారు. జీవో 3 నిజమైతే 30వేల ఉద్యోగాల్లో ఎంత రిజర్వేషన్లు అమలు చేశారని ప్రశ్నించారు. నిరుద్యోగులు కన్ఫ్యూజ్‌లో ఉన్నారన్నారు. నిరుద్యోగులకు కాంగ్రెస ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చరిత్రలో మహిళలతో పెట్టుకున్న వారు ఎవరు బాగుపడరని.. తమ పోరాటం మహిళలకే కానీ పురుషులకు అన్యాయం చేయాలని కాదన్నారు. హారిజాంటల్ పద్ధతిలో రిజర్వేషన్ పద్ధతి అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

సమ్మక్క-సారక్క తాత్కాలిక ట్రైబల్ యూనివర్సిటీ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్నారు. సమ్మక్క %--% సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్‌కి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సీతక్క, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత